ఆంధ్రవిజ్ఞానసమితి. నెం ౫ రు.

రుక్మవతీపరిణయము.

రేకపల్లి సోమనాథకవి.

3647

9328

CHECKED - 1963

ప్రకాశకులు:
ఆంధ్రవిజ్ఞానసమితి,
విజయనగరము.

సర్వస్వామ్యసంకలితము.

వెల ౧-౦-౦

శ్రీ వేపకొమ్మ గురువేంకటసుబ్బయ్యగారు,
బి. ఇ., సి. ఇ., యం. ఐ. ఇ.,
అధ్యక్షులు.

ప్రథమముద్రణము:
నవంబరు 1940.

కాకినాడముద్రాక్షరశా
కాకినాడ.

3-54

విజ్ఞప్తి.

అప్పా రేకపల్లీ సో
మప్పా విబుధాళిపాళి యమృతపులప్పా
ఒప్పులు నీకవితలు వె
న్నప్పాలకు సాటివచ్చునా! భళిరుచులన్.

అను పొగడ్తనుగనిన రేకపల్లి సోమప్పకవిచే రచింపఁబడిన యీ సుక్మవతీపరిణయ గ్రంథరాజము, మా ఆంధ్రవిజ్ఞానసమితి యైదవ గ్రంథముగ ముద్రించి ప్రకటించినారము.

ఈ గ్రంథరాజమును, శ్రీ యేలూరిపాటి రామభద్రచయనులుగారు గోదావరీమండలమున వ్యయప్రయాసలకోర్చి సంచారముచేసి, సంపాదించి చక్కని ప్రతినిదయారుచేసి ముద్రింపఁ దలఁచిరి. కాని కొన్నియవాంతరకారణముల వారాపనికి పూనుకొనలేకపోయిరి. ఈ ప్రబంధరాజమునుగూర్చియు, యీ కవిశేఖరునిగూర్చియు, కీ. శే. బ్రహ్మశ్రీ బులుసు పాపయ్యశాస్త్రులుగారు 1916 సంవత్సరమున నాంధ్రపత్రికలోఁ గొంత వివరించిరి. తద్విషయమును బీఠికలో పాఠకులు గ్రహింపఁగలరు.

తర్కవ్యాకరణపండితుఁడును, సాంగవేదాధ్యేతయుఁ శాల, ఆంధ్రగీర్వాణభాషామహోదధియు అడిదము సూరకవీంద్రునకు ప్రతిపదమునను బ్రతిస్పర్థియు నగు నీ రేకపల్లి సోమనాథకవి,

యాంధ్రభాషాపాండిత్యము, సంస్కృతపదజటిలత్వము, భావగాంభీర్యము, రసప్రసారము, కథావిధానము మున్నగు వానిని దెలుపుటకు మా లేఖినికన్న, గ్రంథమే ముందంజవేయుచున్నది.

ఇంతదనుక ముద్రణభాగ్యమునుబొందని యీ ప్రబంధరాజము నచ్చుకు సిద్ధపఱిచి, మా సమితికి నొసంగిన శ్రీ రామభద్రచయనులుగారికి నాంధ్రభాషాభిమానులతోపాటు మేమును వారికిఁ గృతజ్ఞతను జూపుచు, అముద్రితమగు నిట్టి ప్రౌఢప్రబంధము నాంధ్రలోకమునకు సమర్పించు భాగ్యము మాకుఁ జేకూఱినందులకు సంతసించుచున్నారము.

పాండితీవయోవృద్ధులును, ఆంధ్రగీర్వాణములయం దసమానకవితాధోరణిగలిగి, యసంఖ్యాకములగు పొత్తములను రచించి యాంధ్రభారతికి సమర్పించిన విద్వత్కవులును, మహోపాధ్యాయ బిరుదాంకితులును నగు శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు మా ప్రార్థన నంగీకరించి దీనికిఁ బీఠికను వ్రాసి యిచ్చినందుకు వారికి మేమెంతయు కృతజ్ఞులము.

ఇట్లు,

విక్రమ కార్తికము, 28-11-40. | వేపకొమ్మ గురువేంకటసుబ్బయ్య, అధ్యక్షుఁడు.

పీఠిక.

ఈ కవిశిఖామణి వ్యవహారనామము సోమప్పశాస్త్రి. ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు. ఇతని తండ్రిపేరు సూర్యనారాయణసోమయాజి. ఇతని జన్మభూమి గోదావరీమండలములోని తాళ్ళపూడి. ఇతఁడు ముప్పదిసంవత్సరములవాఁడై యుండఁగా, నీయనతండ్రిగారు స్వగ్రామమగు తాళ్ళపూడిలోదారిద్ర్యపీడచేఁ గుటుంబభరణము చేయనోపక, స్వగ్రామమును వదలి సత్యవరమను గ్రామమును జేరుకొనిరి. సత్యవరము విశాఖపట్టణమండలములో తాండవనదీతీరమందున్న తునికి సమీపములోనున్నది. సోమప్పశాస్త్రికాలమున నా సత్యవరగ్రామము శ్రీ కాకర్లపూడివారికి రాజధానియై యుండెను. ఆదినములలో కాకర్లపూడివారిలో నొకకుటుంబము సత్యవరములోను మఱియొకకుటుంబము అనకాపల్లికి దగ్గఱగానున్న మెళుపాకలోను వేఱొకకుటుంబము అనకాపల్లిలోను రాజ్యము చేయుచున్నట్లు లేఖనప్రమాణములవలన స్పష్టమగుచున్నది. సోమప్పకవికాలము సులభముగా నిర్ణయింపవచ్చును, ఎట్లనఁగా, ఇతఁడా కాలమందు శ్రీ విజయనగర సంస్థానమందు ఆస్థానకవియగు అడిదము సూరకవికి సమకాలికుఁడై యుండెను. అనఁగా (క్రీ. శ. 1720—1790) ఈయుభయులకు కవితాగర్వ ప్రయుక్తమైన స్పర్ధ మెండుగానుండెను. ఆనాఁడు సత్యవరములో రాజ్యముచేయుచున్న శ్రీ కాకర్లపూడి గోపాలరాయపాయకరావు (పాయకరావు అనఁగా, యుద్ధమందున్నవాఁడని అర్థము.) గారు సోమప్పకవిని అత్యాదరముతోఁ దనయాస్థానకవిగాఁజేసి సకలవిధములఁ బోషించుచు మాన్యములనొసంగి సత్యవరమందే నిల్పెను.

ఈ సోమప్పశాస్త్రి తర్కవ్యాకరణాదిశాస్త్రము యందు మిక్కిలినిష్ణాతుఁడు. సాంగసశిరస్కవేదాధ్యేత. కనుక ఇతఁడు కృత్యాదిలో "ఉ॥ ఆదరమొప్ప పాణినికి నానతిచే తదీయశాస్త్ర మిమ్మెదిని భాతిజెంద నెలమిన్ బ్రకటా సహస్రవక్త్రసంవాదము చేసి,వాణి కనవద్యవిలాసము గల్గఁజే వ్యాత్పాదితశబ్దమంజరిఁ బతంజలి నంజలిసేసి మ్రొక్కెద[illegible] పాణిని పతంజలులను బేర్కొనెను. ఇట్లితఁడు మహాపాండితీ విరాజమానుఁడై వావదూకశిఖామణియై యున్ననూ, ఆకాల మందు ముఖ్యముగా రాజులకు హృదయాకర్షకమగు కవ నముఁజెప్పు శక్తిలేనివాఁడై యుండెను. కవితాలక్షణముకూడ నెఱుంగఁడు. అందుచే నతఁడు తన కిది గొప్పలోపముగదాయ తలంచి వెలివెల గౌతమరాజను నొక యాంధ్రపండితకవి నాశ్ర యించి యతనియొద్ద నాంధ్రఛందశ్శాస్త్రముఁజదివి కొలఁదికా ములో కవనశక్తి నలవడఁజేసికొనెను. శాస్త్రప్రతిభావంతుఁడ గావున నల్పకాలములోనే నిరర్గళనిరవద్యకవితాధోరణీసం ర్పితసర్వపండితకవిలోకహృదయాంతరంగుఁ డయ్యెను. శాస్త్ర జ్ఞాన పరిష్కృతకవిత, శ్లాఘ్యతమము కాదె! ఇతఁడాస్థానపండిత డుగానున్న కాలమున శానంపూడి తిమ్మకవియను నాతఁడాస్థా కవిగానుండెను. గోపాలరాయణింగా రితనికి దోసలపాడను న హారమునిచ్చి గౌరవించుచు వచ్చిరి. సోమప్పకవి పండితుఁడుగా ప్రవేశించిన కొలదికాలమునకే తిమ్మకవి దేవభూయము నొ దెను. అంత నాకవికుటుంబములో నెవ్వఁ డాపదవి నధిష్టింపఁగ

యర్హతగలవాఁడు లేనందున, రాజుగారు సోమప్పకవిని దమ యాస్థానకవిగాఁజేసి యొక యగ్రహారమును దయచేసిరి.

ఈ కాకర్లపూడివారి వంశమందు జనించినవారు కవుల నాదరించి, వారివలనఁ గృతుల రచింపఁజేసి ఘనతనొందుటయే గాక స్వయముగాఁ గవులై కృతులను రచించినట్లు ఈ ప్రబంధ కృత్యాదియందున్న యీ క్రిందిపద్యమువలన తెలియవచ్చు చున్నది.

సీ. పద్మినీపరిణయ ప్రథితసత్కృతిఁ జేసె
ప్రతిభాను భావసమ్మతముగాఁగ
రతినీలగిరినాథ శతకంబు గావించె
సుప్రసాదమహత్త్వదీప్రముగను
నవలేఖనీలేఖ్య కవితానవద్యత
వెలయించె ననురూపవృత్తి దనర
సతత చాటునిబంధసరసోక్తు లలరించె
సహృదయ హృదయైక సరణిమీఱ
నమచుఁ గవులు నుతింతు రెవ్వాని నతండు
సంగరాభీలకరజాలశమితవిమత
దవహుతాశుఁడు రామభద్రక్షితీశ
ఘనుఁడు భువనధురంధరఖ్యాతిఁ దనరె. (ప్ర. ఆ. ప. 62)

ఈ రాజవంశములోనివారు విజయనగరసంస్థానములోఁ జేరిన భోగాపురగ్రామములో నిప్పటికిని నివసించుచున్నారు.

పద్మినీపరిణయాదికృతులు తద్వంశజులగు శ్రీ కాకర్లపూడి సత్యనారాయణరాయకరావుగారి సాహాయ్యమున వానిని వెలువరింప సమితివారు ప్రయత్నింతురుగాక.

ప్రబంధప్రతిపాద్యవిషయము.

కవి శ్రీమద్భాగవతదశమస్కంధమునుండి ఈకథను సంగ్రహించి ప్రబంధరూపముగ నొనర్చెను. కథానాయకుఁడు ప్రద్యుమ్నుఁడు. ఇతఁడు శ్రీ నందనందన నందనుండు. ఇతఁడు తొలి బాముని రుద్రనేత్రాగ్ని శిఖాకలాప భస్మీకృతాంగుఁడగు మన్మథుఁడే, మరల రుక్మిణీగర్భమునం దుదయించెను. ఇతఁడు తల్లికడుపునఁబుట్టినపుడే శంబరాసురుఁడను నొకఘోరదానవుఁడు, శిశువు నపహరించి సముద్రమందుఁబడవైచెను. ఆశిశువు నొక మహామత్స్యము మ్రింగెను. ధీవరులొకనాఁ డాచేపను వలతోఁ బట్టుకొని తమ యెకిమీఁడైన శంబరునికి నుపాయనముగా నొసంగిరి. ఇంతకుముందే పూర్వజన్మమందు మన్మథుని కళత్రమగు రతీదేవి తనభర్తకు భావికాలమున వాటిల్లు విపత్తును నారద మహర్షి వలనఁ దెలిసికొని, శంబరాసురుని మహానసమందు నివసించియుండెను. అచ్చటనుండు పాచికులా చేపను ఖండింపఁగా, దాని గర్భమందు జగన్మోహనమూర్తియగు నొకశిశువు కాన్పించెను. ఆరతి యాసూదకులను మంచిమాటలతో ననునయించి, ఆపిల్లవానిని తనసంరక్షణలో నిడికొని పూర్వజన్మవృత్తాంత మంతయు నతనికెఱింగించి మహామాయావంతుఁడగు నాశంబరుని

బరిమార్పఁగల సకలమాయల నతనికి గఱపి వానిని నిహతుని జేయించెను.

ఈ ప్రద్యుమ్నుఁడు తన మేనమామయగు రుక్మియను వాని కుమార్తెను స్వయంవరమునందు రాజుల నందఱిని తన బాహు పరాక్రమముచే నోడించి స్వయంవర వధువైన రుక్మవతియను కన్యారత్నమును దమరాజధానియగు ద్వారకాపట్టణమునకుఁ గొనిపోయి విధ్యుక్తముగాఁ బెండ్లియాడెను. ఈ ప్రబంధమం దితరకథాంశములున్నను రుక్మవతీపరిణయమే ప్రధానప్రతి పాద్యవిషయము.

ప్రబంధమున కుండవలసిన పురచాతుర్వర్ణ్యోద్యాన, సలిలక్రీడా ఋతుపానగోష్ఠీ, సూర్యోదయ చంద్రోదయాత్మ జోత్పత్త్యాది వర్ణనములలో నీప్రబంధమందుఁ గొన్ని గానవచ్చు చున్నవి. ఈ ప్రబంధము అయిదు ఆశ్వాసములతోఁ గూడినదియై ప్రాచీనప్రబంధలక్షణోపేతమై యున్నది.

ఇందలి ప్రథమాశ్వాసమం దిష్టదేవతానుతి, ప్రాచీనాం ధ్రసంస్కృతకవిస్తుతి, కుకవి నిరాకరణము, కృతినాయకుని వంశ వర్ణనము, ద్వారకాపురవర్ణనము, పురపాలకుఁడగు శ్రీకృష్ణుని వర్ణనము మొదలగు విషయములున్నవి.

ద్వితీయాశ్వాసమందు, రుక్మిణీగర్భమందు ప్రద్యుమ్నుఁడు జనించుట, శంబరాసురుఁడాశిశువును సముద్రములోఁబడవైచుట, ఆశిశువును మ్రింగినచేపను జాలర్లుపట్టి తెచ్చి శంబరాసురుని కుప

ధగా సమర్పించుట, పాచికులార్ఘుషోదరమును ద్రచ్చిచూడఁగా, బాలార్కసమ తేజుఁడగు నొకశిశువును గాంచుట, ఇంతకును మున్న ప్రద్యుమ్నుని పూర్వ భార్యయైన రతీదేవి నారదునివలనఁ దానెరింగిన వృత్తాంతమును ప్రద్యుమ్ననకుఁ జెప్పి మాయలఁ గలిపి శంబరుని జంపించెను.

తృతీయాశ్వాసమందు, రుక్మిరాజపురమైన కుండినపట్టణమును వర్ణించుట, రుక్మవతీప్రద్యుమ్నుల యవ్వనప్రాదుర్భావ వర్ణనము, అన్యోన్యసౌందర్యలావణ్యగుణగణాకృష్టహృదయులైన రుక్మవతీప్రద్యుమ్నులకుఁ బరస్పరానురాగోదయ వర్ణనము ప్రతిపాదింపఁబడినది:—

చతుర్థాశ్వాసమందు, ప్రద్యుమ్నుని కామయమానావస్థావర్ణనము. రైవతకాద్రి హాలాపాన జలక్రీడాదివర్ణనము, మొదలగు విషయములు వర్ణింపఁబడినవి.

పంచమాశ్వాసమునందు రుక్మవతీ స్వయంవరార్థమై నానాదేశాగతులైన రాజులవర్ణనము, సపరివారుఁడైన ప్రద్యుమ్నుఁడుకూడ కుండినపురమున కేఁగుట, స్వయంవరమందు రుక్మవతి ప్రద్యుమ్నుని వరింపఁగాఁ బ్రకుపితులైన రాజులందఱు ప్రద్యుమ్నునిపై యుద్ధసన్నద్ధులగుట, ప్రద్యుమ్నుఁడు వారినందరిని దన కోదండపాండిత్యముచేఁ బరాజితులఁ జేసి స్వయంవరవధువగు రుక్మవతిని దన రాజధానియగు ద్వారావతీనగరమునకుఁ గొని తెచ్చి యచట మహావైభవముతో నా కన్నియను బెండ్లియాడుట, మొదలగు విషయములు ప్రతిపాదింపఁబడెను.

కవినిగుఱించి.

ఈ కవిశేఖరుఁడు, ఇటీవలఁ బ్రబంధములను రచించిన మధ్యకాలపుఁ గవులవలె, నుభయభాషాపాండిత్యవిశారదుఁడై యుండుటయేకాక, శాస్త్రజ్ఞానభాసురుఁడై యుండుటచే, నీతని కవనము సంస్కృతపదభూయిష్ఠమై ప్రకాశించుచున్నది. ఈకవి శైలి ఉత్తరరామాయణమును రచించిన కంకంటిపాపరాజు, సమీరకుమారవిజయప్రణేతయగు పుష్పగిరి తిమ్మన్న, రాజవాహనవిజయప్రబంధకర్తయగు కాకమాని రాయఁడు మొదలగు వారి శైలిని బోలియున్నది. ప్రబంధమం దెచ్చటఁజూచినను ఓజస్సు, ప్రసాదము, మొదలగు కావ్యగుణములే కానవచ్చుచున్నవి. ప్రబంధమందు నానావిధవృత్తములను గవి రచించియుంచెను. వర్ణనలయం దుత్ప్రేక్ష, అతిశయోక్తి, ఉదాత్తము మొదలగు నలంకారములు మెండు. కవనము వెదికినను గ్లిష్టముతోఁగూడియుండలేదు. వైదర్భీవృత్తియే గానవచ్చుచున్నది.

ఈకవికి, సమకాలికుఁడగు అడిదము సూరకవికి, బహుళముగాఁ బ్రవర్తిల్లిన స్పర్థనుగుఱించి మా ప్రియమిత్రులు, మహారాజావారి ఆంగ్లేయకళాశాలయందుఁ జిరకాల మాంధ్రపండితులుగానున్న అడిదము రామారావుపంతులుగారు వ్రాసిన "విస్మృతకళింగాంధ్రకవులు" అను గ్రంథములో సవిస్తరముగా వ్రాసియున్నారుగాన, మరల నేనిచ్చట వ్రాయుట చర్వితచర్వణమనియు, గ్రంథవిస్తరహేతువనియు, దలంచి విడిచితిని.

స్వీయముగాఁ బండితులు, గ్రంథవిమర్శనకళాధురీణులు, ఆంధ్రభాషాభిమానులు, కవిజనాశ్రయులు, నగు మహారాజశ్రీ రావుసాహెబు, వేపకొమ్మ గురువేంకటసుబ్బయ్య, బి. ఇ., సి. ఇ., యం. ఐ. ఇ., గారివంటి శ్లాఘ్యచరిత్రు లీకాలమందు ప్రాత స్తన తారకలవలె మృగ్యులు. వీరు నిర్వహించుచున్న యుద్యోగపు కార్యధూర్వహనమును సులభముగా నెఱవేర్చుచు, ఆంధ్రవిజ్ఞాన సమితి యను నొకసంఘము నేర్పఱిచి, అముద్రితప్రాచీనాంధ్ర గ్రంథములను నానాదేశములనుండి యెంతో శ్రమతో సంపాదించి, వాని నచ్చొత్తించి, దేశమందు వ్యాపింపఁజేయువారు మఱెవ్వరున్నారు. ఆహా! వీరి చరిత్ర ముదాహరణపాత్రము, అనుకరణీయమును.

మందీభూతదృక్ఛక్తిగల నాకు గ్రంథపఠనలేఖనాదిక యందు సహాయమొనరించిన శ్రీమాన్ బృందావనం శేషాచార్యులుగారికి, నాపౌత్రియైన మేడేపల్లి ఆండాళ్ళమ్మకును నేను మిక్కిలి కృతజ్ఞుఁడనై యున్నాను.

ఇట్లు విన్నవించు విబుధవిధేయుఁడు,

మహోపాధ్యాయ: మేడేపల్లి వేంకటరమణాచార్యుఁడు,

Retired Senior Sanskrit Pandit,

Maharaja's College, Vijayanagaram.

శ్రీరస్తు.

రుక్మవతీపరిణయము.

ప్రథమాశ్వాసము.

శ్రీవైదేహిశుభావహాలకభర
  శ్రీకృష్ణవేణిన్ ఘన
ప్రావీణ్యాత్మకరారవిందకలనన్
  బద్ధాఢ్యగాఁ జేసి సం
భావోల్లాసము పూను పుష్పగిరి రా
  మబ్రహ్మ ముద్వేల శ్రో
భావిద్యావిభవంబు లీవుతను గో
  పాలక్షమాజానికిన్.

సీ. వసుమతీగర్భ భాస్వత్క్షీరవారాశి
  సంతానవల్లి యేసాధ్వమూర్తి
జనకావనీనాథ ఘనతపఃపుంజ ఫలం
  జిమ మే లసన్నీల చికురమహిమ
దశరథాధీశ్వర ధన్యవంశాంబుజా
  కరలక్ష్మి యే తన్వి సరసకీర్తి
రావణగర్వాంధ భావసంతమస ప్ర
  దీప మే లలితాంగి దివ్యచరిత

గీ. మట్టిలోకైకజనని నిత్యాభియుక్త
పాలనోద్వేల కారుణ్య భవకటాక్ష
లీల శ్రీరాముఠాణి గోపాలరాయ
మణికి నొసఁగూర్చు శుభపరంపరల నెలమి. 2

శా. నీలామంగళ మంగళాస్పదములన్ శృంగారభావోదయో
ద్వేలాపాంగ సమావలోక సరణిన్ వీక్షింపుచుం దక్షిణుం
డై లీలందగు వేంకటేశుఁ డుపమాశాహార్యనాథుండు వ
క్షోలక్ష్మీందిరుఁ డాదరించు సిరులంగోపాలరాయాగ్రణిన్.

శా. శ్రీవత్సద్యుతి, హారకౌస్తుభమణిశ్రీయుం బ్రియోరస్థలిన్
భావింపంగఁ బరస్పరావరణ మందం జందనాలేప లీ
లావష్టంభము చేతఁ దమ్మిని కభిఖ్యంగూర్చు నాపద్మధీ
ప్రావీణ్యంబున నిచ్చు వైభవము గోపాలక్షమాభర్తకున్.

శా. లీలం బల్కు వెలంది నవ్వదనపాళింజేర్చి రాజప్రసా
ద్వేలాశేషకళాకలాపకలనన్ విఖ్యాతఁ గాఁ జేయుచున్
మే లొందింపుచు లోకమేలు నలవాణీజాని చేకూర్చు గో
పాలక్ష్మాతలభర్త కాదృతిని శుంభత్సౌఖ్య దీర్ఘాయువుల్.

ఉ. సారతరాక్షరధ్వనితశబ్దజగత్పరిణామకారణా
కారికయై విలాసపరికల్పితదివ్యమనోజ్ఞమూర్తియై
సారసభూముఖాంబురుహషట్పదియైముఖరాయమానయా
భారతి మత్కృతీశుఁ బ్రతిభావిభవోజ్జ్వలుఁ జేయుఁ గావుతన్.

మ ప్రమదంబొప్పనగాధిరాజతనయాపాణిగ్రహోత్సాహమిం
పమరన్ దత్కరపల్లవారుణకరుండై తత్సమగ్రానురా
గము హస్తాగ్రగతంబుగాఁ దలఁచు శ్రీకంఠుండు గోపాలరా
యమహీవల్లభుఁబ్రోచుఁ గావుతసమస్తైశ్వర్యసంధాయియై.

సీ. బాలయై విలసనోద్వేలయై కరుణాల
వాలయై పావనశీల యగుచుఁ
ద్రిపురయై భక్తావనపరయై సకల స
జ్జపరయై మూర్తి త్రయపర యగుచు
లలితయై లావణ్య కలితయై శివతపః
ఫలితయై ప్రజ్ఞాన మిళిత యగుచు
విద్యయై యోగీశ హృద్యయై సుగుణ వై
శద్యయై బ్రహ్మాది వేద్య యగుచు

గీ. నలరు నేధన్య, సకలలోకైకమాన్య,
యీప్సితవదాన్య, యా నగాధీశుకన్య
పూజ్య సామ్రాజ్యవైభవస్ఫురణగలుఁగఁ
జేయు నెలమిని గోపాల రాయమణికి. 8

చ. అనఘ మదీయకావ్యరచనావసరప్రసరద్ఘనాంతరా
యనిచయ మస్తమోపహృతికై తగుభక్తి జగత్ప్రభాస్వరం
బు, నిఖిలసేవ్యమానము వపుర్నరమానన కుంజరంబునై
యనుపమమహానొకానొకమహత్తరతేజముఁ బ్రస్తుతించెదన్.

చ. తలఁతు, సుశిక్షితాక్షముఖ దైత్యనికాయుని, జానకీమనో
వలితక్ర పారసక్షపిత వాలగతజ్వలనాంతరాయు, ను
జ్జ్వలతరవజ్రకాయు, మునిసంతతిగేయు, నిరస్తసంస్మర
త్కలుషఘనాంధకారసముదాయు, నజేయుని, నాంజనేయునిన్.

మ. అనిశంబున్ వితతంబులై యలరుబ్రహ్మాండంబులంగుక్షియం
దునయుం బారవహిం చునట్టిపరమాత్మున్ భూరిసత్త్వాఢ్యునిన్.
దనపక్షంబుల లీలఁదాల్చి వినతానందానుసంధాయియౌ
వినతానందనుఁ బ్రస్తుతించెద శుభావిర్భావముల్ గోరుచున్.

మ. మహిమాంచద్విబుధావళీష్టఫలశుంభత్కీర్తి రిపుఘ్నాఘముల్
మహనీయప్రతివాది భీకర కులాలంకార సద్వేద రా
శిహిత శ్రీవరదార్య వార్ధి వరజాశీర్వాద మందారముల్
రహిఁగోపాల నృపాలచంద్రునిసమర్థచ్ఛాయలన్ బ్రోవుతన్.

చ. సిరిదనరార న్యాయమువిశేషము సత్క్రియబ్రహ్మతత్త్వమున్
సరస తరోక్తులందెలుపు శాస్త్రిచతుష్కపు హారవల్లికిన్
సరసతసూత్రకర్తలయి సన్నుతికెక్కిన వారినెంతు దృ
క్చరణమునిం,గణాదమునిజైమిని, వ్యాసమహామునీశ్వరున్.

ఉ. ఆదరమొప్ప పాణినికి నానతిచేసి తదీయ శాస్త్ర మి
మ్మేదిని భాతిఁజెంద నెలమిన్ బ్రకటాత్మ సహస్రవక్త్రసం
వాదము చేసి, వాణి కన వద్యవిలాసముఁగల్గఁజేయ వ్యా
ఖ్యాదిత శబ్దమంజరిఁ బతంజలి నంజలిసేసి మ్రొక్కెదన్.

చ. ధరణిఁ జతుష్పదీపరిమితంబగు వాక్సురభిప్రచార మిం
పరయఁగఁ దెల్వఁగాంచి భువిఖ్యాతిఘటింపఁగ రామసత్కథా
భరితముగాఁ జతుష్పద నిబంధము చేసి కృతార్థుఁడౌ మునీ
శ్వరవరు వామలూరుభవు సన్నుతి సేతు నభీష్టసిద్ధికిన్. 15

చ. ఘనతఁ గవీంద్రకోటికి శిఖామణులై తగువారిఁ గాళిదా
సుని భవభూతి దండికవిఁ జోరుని బాణు మయూరు భారవిన్
వినుత శుభాఘు మాఘు జన విశ్రుతు మల్హణుబిల్హణుం బ్రశ
స్తిని సముపాస్తి చేసెద మదీయకృతిప్రతిభావిభాతికిన్. 16

గీ. ఆంధ్రసువచః ప్రపంచ వాగధిపు నన్న
యార్యు నెఱ్ఱప్రగ్గడ నుభయకవి మిత్ర
కవివరేణ్యు హుళిక్కి భాస్కరుని వేడ్క
సహజపాండిత్యకవివర్యు సంస్మరింతు 17

క. ఎలమి నిదానీంతనులగు
విలసిత వాణీవిహార విద్వత్కవులన్
దలఁచెద మామక కవితా
కల నలఁ బరిశీలనంబు గైకొను కోర్కెన్. 18

చ. సరసమహాకవీశ్వరుల చాయలఁ జెప్పుట యుత్తమంబు, త
ద్విరచిత యుక్తి కన్యపదవిందగఁ గూర్చుట మధ్యరీతి, యా
సరణులు మాని సాహసిత సత్కృతి చౌర్యకృతిప్రయుక్తిచేఁ
బరగెడు నిస్త్రపాత్మకులఁ బాడియె నెమ్మది సంస్మరింపఁగన్.

మ. ఘనవృత్తుల్ గుణముల్ గణింపఁక నలంకారంబులుఁ రీతులున్
ఘనవాక్యార్థపదార్థసంగతు లెఱుంగన్నేరకే యూరకిం
పునఁ బ్రాబంధికులై రికొందఱుకవుల్ "పుణ్యైర్యశోలభ్యతే"
యనువాక్యంబు ప్రయోగమయ్యెనిపుడాహా! చిత్రమిద్ధారుణిన్

చ. వరకవులంచుఁ గొందరఁట! వారలు సాహితి లేకయే కవీ
శ్వరులఁట! వాగ్ఝరీకలన చాలఁగఁగల్దఁట! చిత్రమయ్యెడిన్
వరములొసంగుదైవములు వాగ్ఝరినిచ్చుచుశాస్త్రసంగతిన్
వరమిడలేవె, సిగ్గెడలు వాదులుగాక కవిత్వరీతులే ? 21

వ. అనియిట్లు మచ్చికీర్షితప్రబంధనిరంతరాయ పరిసమాప్తి సంప్రదాయావిచ్ఛేద లక్షణ ఫలకారణ శిష్టాచారానుమిత శ్రుతి బోధిత కర్తవ్యతా కవిశిష్టేష్ట దేవతాప్రార్థనారూప మంగళాచరణంబును, శాస్త్రప్రవర్తకమహర్షి స్మరణంబును, ప్రాచీనాద్యతనమహాకవిజన నమస్కరణంబునుం, గుకవి తిరస్కరణంబునుం గావించి, సకల విద్వత్కవిజనానుగ్రహంబున నొక్క మహాకావ్యంబు నిర్మింపందలంచియున్న సమయంబున. 22

సీ. తన సుదర్శనలీల ఘనపుణ్యజనులకుఁ
బ్రతిదిన జీవనప్రదముగాఁగఁ
దన మహాదర రీతి దాక్షిణ్యకలితమై
విజయమంగళఘోష వృత్తి నెఱయఁ

దనవంశ భరణంబు దార తరానురా
గమున సాధుహృదయంగమతఁ దనరఁ
దన సత్యభామాహిత ప్రఖ్యవిబుధాగ
మానంద కలనచే నతిశయిల్లఁ

గీ. ధరణి విశ్వంభరాభరోద్ధరణ విస్ఫు
రద్భుజామండలాగ్ర విరాజమాన
భూరి సామ్రాజ్యలక్ష్మీ విహారుఁడగుచు
రమణఁజెలువొందు గోపాలరాయవిభుఁడు. 23

వ. మఱియు నుదారతరాత్మీయ యశోవిశద పట్టాంబర సంభా
విత ధరణీ తరుణీసోత్కంఠ కంఠాశ్లేషోపలక్షకచ్ఛాయామం
డల లక్ష్యమాణ గ్రైవేయక తరళ హీర పరిశోభిత సహజ
వత్సలాంఛన సమాసాదిత శ్రీవత్సాంక సారూప్య దేదీప్య
మానుండును, మానవతీ జనాభినవసుమనః కోదండుండును,
దండవ దానమన్నిఖిలభూపాలక మకుట తటఘటిత వివిధ
రత్న ప్రభానికర విరహాసహన సహకృతి సువర్ణచిత్ర కుధా
స్తరణ విచిత్ర మహాస్థానభవన ప్రదేశుండును, దేశాంతర
మహీరాయెంఎఁరమణ ప్రేషిత ప్రధాన జన సవినయ విజ్ఞా
పిత తచ్చరణ వర్ణ నాకర్ణ నాదరణుండును, రణరంగ భైర
వోదగ్ర బిరుదవర్ణ ఘటితోర్జిత విజయధ్వజాగ్ర సమగ్ర
పరిస్ఫుర త్సురు మాయి వినీలపట సముద్ధూత వాతూల
సముత్తూలిత నానాయవనసైనికాధీశయవనుండును, వస

బిరుదర గండాంకుండును, శ్రీ సాత్తోడా బేహారామహాపాత్ర విఖ్యాత జైత్రబిరుద వినుత చరిత్రుండును, శ్రీ వసిష్ఠగోత్ర పవిత్ర కాకర్లపూడి వంశాంబుధి కైరవమిత్రుండును, శ్రీ కృష్ణలీలా సుధారస సరసకృతిప్రముఖ సప్తసంతాన నిరంత రీకృత సంతోషస్వాంతుండును, ఆశ్రిత జనవన వసంతుం డును, శ్రీ జగన్నాథరాజ సంచిత సమంచిత పుంజీకృతానేక పుణ్యఫలుండును, చంద్రమాంబా గర్భశుక్తి ముక్తాఫలుం డును, నగు శ్రీగోపాలరాయ మహీమండలాఖండలుం డొక్క నాఁడు తనసుందర వదనారవిందం బిందుబింబంబగుట నిట లస్థలకలిత కస్తూరీతిలకంబు నియతకళంక రేఖావిలాస సం పద సొంపు సంపాదింప, నింపలరు దరహాసప్రసారంబు తద నుగత చంద్రికాసారప్రచారంబులం బచరింప, గండస్థలం బుల రుచులం దనరు హురుమంజి ముత్తియంబుల కుండ లంబు లిరుగడల నెఱతెగని ప్రేమ నర్మక్రీడలంగేరు తారకల తీరు సైరింప నాత్మగళంబు కంధరాంకంబుగావున ధగద్ధగిత కనక కంఠాభరణంబులు విలసిత విద్యుద్వలయంబుల లీలఁ దెలుప, నిజభుజాయుగళంబు భూరి ధరాధురంధరంబుగావున మణిమయ కటకాంచిత శ్రీలవెలయింప, రాజపరమేశ్వరుండు గావున సర్వమంగళాలంకార విగ్రహుండై స్వకీయ దైనంది నావిచ్ఛిన్న దానధారాప్రవాహంబులఁ దనుపంబడి, కడలి కడఁగనని వేడుకఁగానుకగా నొసంగిన పగడఁపు తరులఁదరి

చిన పలకల కలప నలరి యనల్ప శిల్పిక చాతుర్య విరచితంబు
లగు ముకుళిత వికసిత జలజకైరవాది వివిధ సుమనోవితా
నంబుల వాటంబులగు వజ్రకీలిత కవాటంబులును, హంస
కాది విరాజిత చిత్రబంధంబులగు జలజోపలద్వారబంధం
బులును, భ్రమర విభ్రమ భ్రమకర బలభిన్నీలజాలక పరం
పరాభిరామ కరి మకరికాకార రేఖావిభాగంబులగు మరకత
కుడ్యభాగంబులునుం జెలంగ, నంతటం గలువల చెలి రాక
ట్టునం బట్టగు నడుగు మట్టి మెరుంగుల రంగు తరంగిత విమ
లవారి తీరు నెఱప, నకలంకంబగు కెందమ్మి కొలఁకునఁగం
జాలు జలజ సదనానివాసంబున ననర్ఘ్య హేమ మయమణి
ప్రభావిభాసితసింహాసనాసీనుండై, సకల విద్వత్కవిబృం
దంబులతో నమంద చాతురి ననవద్య హృద్యప్రబంధ కథా
ప్రసంగ సంగతి నంగీకరింపుచు, 24

మ. తన కత్యంతము నవ్యసారకృతి నందగ వాంఛ డెందంబునం
దనరన్ మామకసాహితీరససముద్యత్ప్రౌఢ వాగ్గుంభనం
బు, నిరాఘాటముగా నెఱింగినను సామ్ముఖ్యంబునం జేరరా
ననుమోదింపు చుసోమనాథసుకవీంద్రా రమ్మటంచుం దయన్.

చ. ప్రతిభ దలిర్ప నీహృదయ భాసురసీమ జనించినట్టి స
మ్మత కవితాలతావళు లనూన విభావిత సాహితీ రస
ప్రతతులఁ బోషితంబులయి బాగుగ నేర్పువహించె దానికిన్
జతురత నీవొనర్పు కృతి సత్ఫలమై రుచి సంఘటింపదే ?

వ. అని రసోదితాలంకారచమత్కారబంధురప్రబంధనిర్మాణ ని
యోగ నిబంధంబుగా సంసతిచ్చి, కారుణ్యకటాక్షవీక్షణా
మృత ధారావర్షంబుల నభిషేకంబొనరించి, సముచిత కాం
చన దివ్యాంబరాభరణంబుల నలంకరించి, సుప్రసాదంబునం
బరితృప్తుంజేసిన, నేనును నిరతిశయానందరసనిష్యందక్లిన్న
శిత హృదయారవిందుండనై, ప్రభుమతంబును మదభిమతం
బును, బింబప్రతిబింబభావంబునం దాదాత్మ్యంబునం జెందెం
గావున మత్కావ్య శ్రీనాయకుండు మహాకులీనుండగుటం
దదీయవంశాభ్యుదయం బభివర్ణించెద. 27

చ. సిరిమెఱయంగ లోకములఁ జేయఁగఁ బ్రోవ హరింపఁ గోరి తా
మరసదళాక్షుఁ డప్రకృతి మానిత సత్త్వరజస్తమంబులన్
బరిణతిఁ జెందఁబూని నిజ నాభిసరోరుహ మధ్యసీమఁదా
నె, రజమునంజనించె నలనీరజసూతియన న్విధాతయై. 28

గీ. మహిమఁ జెన్నొందునట్టి తామరసభవుని
పొలుపుగాంచిన మానసపుత్త్రుఁడగుచు
గశ్యపబ్రహ్మ లోక విఖ్యాతిగాంచె
నతని కుదయించె మిత్రుఁ డాహ్లాదమెసఁగ. 29

శా. ఆత్రేయానలముఖ్య తైజసకళాఢ్యస్ఫాకృతిందాల్చి శ
శ్వత్త్రియ్యాత్మక మైత్రిమూర్తితనువై చెతన్యనిర్వాహమై
సత్త్రాణార్థ నిజోదయాస్తమయ భాస్వల్లీలమై పొల్చు న
మ్మిత్త్రిబ్రహ్మము కర్మసాక్షి జగదున్మేషావహస్ఫూర్తియై.

క. ఆమిత్రి బ్రహ్మమునకు
ధీమహితుఁడు గలిగె మనువు తెలివిని విశ్వ
క్షేమంకరసుగుణస్థితి
నామను విక్ష్వాకుఁగాంచె నధిక ప్రథితున్. 31

సీ. తగిమె నిక్ష్వాకు వంశగరిష్ఠుఁడై నట్టి
సత్యసంధుఁడు హరిశ్చంద్రనృపతి
యా హరిశ్చంద్రుని యన్వయంబునను మాం
ధాత తేజమునొందెఁ దత్కులమున
సగరుండు జనియించె నగణిత సత్త్వాఢ్యుఁ
డతని గోత్రమున నున్నతివహించె
ఘనుఁడు భగీరథక్ష్మాపతి యతని సం
తతినిఁ దిలీపుఁ డుద్భవమునొందె

గీ. నతనికి సుదక్షిణాదేవి యందుఁగలిగె
నకలుషుండగు రఘువు విఖ్యాతచరితుఁ
డతని కాత్మజుఁడై యొప్పె నజుఁ డతనికి
దశరథక్షోణిపాలుండు తనయుఁడయ్యె. 32

గీ. ఆ దశరథావనీ భర్త కఖిల భువన
రక్షణార్థైక లీలాభిరాముఁడగుచు
రాముఁ డుదయించె నిజచరితామృతంబు
కమలహిత వంశవర్ధన కరముగాఁగ. 33

సీ. ఏ మనోహరు తను కోమలసౌందర్య
మఖిలసన్మునుల మోహాబ్ధిముంచె
నే వీరవరునేత్ర జావంధ్యరోష శో
ణిమ సముద్రుని శరాగ్రమున నిల్పె
నే కృపాళు కటాక్షవీక్షణం బరిస హా
దరుని సామ్రాజ్య విస్ఫురితుఁజేసె
నే పుణ్యపాదాబ్జ హిత ధూళి కఠిన పా
షాణ మేణీవిలోచనగఁజేసె

గీ. నతఁడు జగదసాధారణఖ్యాతమహిత
రూపవైభవ శౌర్యకారుణ్యపావ
నతల నుతిఁగాంచె; దశరథానందవార్ధి
చంద్రుఁడై నట్టి శ్రీరామ చంద్రవిభుఁడు. 34

క. ఆరాముని కభిరామ య
శోరమ్యుఁడు కుశుఁడు గలిగె శుభకరమగు త
ద్ధారుణిపతి వంశమునన్
మీఱె బృహద్బలుఁడు ధామనిధి తేజుండై. 35

క. ఆవంశంబునఁ గలియుగ
భూవరమణిమకుటఘటిత భువనజరత్న
శ్రీవర ణారుణకమల వి
భావిత చరణుండు కసవపార్థివుఁ డలరెన్. 36

మ. వసుమద్వంశమలంకరించె మనునిక్ష్వాకుంగకుత్స్థునన్ రఘున్
వెసరామున్ మఱిపూర్వరాజుల మహావిఖ్యాతచారిత్రులన్
స్వ సముద్యద్ఘనకీర్తిసంతతుల నంతర్భావమొందింపుచున్
గసవక్ష్మావరచక్రవర్తి జగదేకప్రాభవస్ఫూర్తియై. 37

క. దేవన విభు కసవేంద్రుఁడు
భావింప బలాఢ్యుఁడై యప విపక్షతగా
త్రావన లీలా లాలితుఁ
డై వెలయ నపూర్వ మహిమ నద్భుతమొదవన్. 38

ఉ. ఇంద్రునికన్న నెన్నఁగసవేంద్రుఁడు శ్లాఘ్యుఁ డదెట్టనంగ, న
య్యింద్రుఁడు పక్షపాత మొనయించిననాగతినిర్గతుల్ చెడున్
34 సాంద్రత నట్లు సేయఁగనె సద్గతిగల్గుటఁ దారతమ్య ని
స్తంద్రవిచారముల్ సలుపసాక్షులుతద్రిపుభూభృదావళుల్.

క. ఆ కసవక్ష్మాతలపతి
యేకచ్ఛత్రంబుగాఁగ నేలుచు జగతిన్
35 గాకరలపూడి యనుపురిఁ
జేకొని నిజరాజధానిఁ జేయఁగఁదానన్. 40

క. కాకరలపూడి కులము ది
వాకరవరవంశ సంభవంబై ధరణిన్
శ్రీకరముగ సద్వంశం
36 బై కరమొప్పు నృపమణుల కాశ్రయ మగుచున్. 41

శా. తద్రాజాన్వయకర్త్రయా కసవగోత్రాభర్తమాదాంబ, ను
దృద్రాజాననబింబ, కైశిక భరవ్యాధూత రోలంబ, స
ద్భద్రశ్రీపరిణాహ మొప్పఁగ నమంద ప్రేమ నుద్వాహమై
సద్రూపాఢ్య కుమారసప్తకము నంచల్లీలఁగాంచెన్ రహిన్.

సీ. లసదనంతాకల్ప లాలిత శ్రీకళా
రాజితుం డప్పలరాజమౌళి
నిజదర్శనైక సన్నిహిత భాస్వద్రాజ
తేజుండు దేవనరాజ శౌరి
తుంగ భూభృచ్ఛృంగ భంగదస్వరుచిర
హేతి సాంద్రుఁడు జగ్గభూతలేంద్రుఁ
డత్యంత సౌమ్య గుణైకప్రకాశన
ప్రవణుండు వేంకటరాజచంద్రుఁ

గీ. డతి సరసమూర్తి నరస భూపతి ఘనుండు
నవ్యగుణహారి కోన భూనాయకుండు
భూరిధాముండు మల్లపభూభృ దినుఁడు
నలరుచుండురు గాంభీర్యజలధులగుచు. 43

ఉ. వారలలోన నగ్రజుఁ, డవారిత సత్కరుణావిశాలుఁ, డు
ర్వీరమణీయశోవిశద విశ్రుతహార సరోజరత్న వి
స్ఫార మహామహుం, డఖిల పార్థివకోటికిరీట లాంఛ నో
దారపదారవిందయుగుఁ డప్పలరాజు నుతింప శక్యమే! 44

శా. ఆదిత్యోజ్జ్వలతేజుఁ డప్పలధరాధ్యక్షానుజన్ముండు దా
శ్రీదేవప్రభుఁడౌటఁ దెల్పె విబుధక్షేమంకరోద్యోగియై
మోదాపాది గజేంద్ర భూప్రథిత సంపూజ్యాధిరాజోన్నత
శ్రీదప్రాభవుఁడై సమాశ్రిత మహాశేషస్ఫురద్భోగుఁడై.

క. ఆయన యనుజాతుం డన
పాయ నమద్భూమినాయకార్పిత వివిధో
పాయన విధి యసమ చతు రు
పాయనయుఁడు జగ్గ ధరణిపాలకుఁ డలరెన్. 46

ఉ. ఆయతకీర్తి వేంకటనృపాగ్రణి దాన పయస్సుధాంబుధిన్
బాయకతోఁచుకీర్తి హిమభానుల నాత్మశిరోవతంసులన్
జేయుచుఁ దత్కృపాణమయ చిత్రవిషానలకీలనంటి స్వ
శ్రేయము పొందఁజాలుదురుసిద్ధము శాత్రవరాజభూషణుల్.

చ. అనినఖరాయుధస్ఫురణ నర్భకుఁ బ్రోచిన యర్థపౌరుషం
బనువగునే సమస్త శరణాగతపాలన శాలినైన నా
కనుచును విగ్రహాంతరయుతైకసమాఖ్యనృసింహుఁ డాతఁడ
య్యె నిశిత సాయకస్ఫుర దహీన పరాక్రమలీలఁ దెల్పుచున్.

క. సాహసగతిఁ గోనప్రభు
బాహాతిబలంబు వైరి పార్థివఘన సం
దోహములను దెరలిచి త
ద్వాహినులం గలఁచె భంగ వశ్యతఁ జెందన్. 49

క. మల్లపరాజితఁ డర్జున
మల్ల పరాజితుఁడు దన సమానుఁడె బాహా
ద్వేలిత శౌర్యముచే నని
యుల్లమునన్ మీఱునెపుడు నుగ్రునినైనన్. 50

మ. వినయానూన యశోభిమాన ధన వద్వీరాధిపత్సప్తకం
బునఁ దేజఃకళ నద్వితీయుఁడగుచుం భూపాలనప్రక్రియం
జనమాన్యుండగు దేవనేంద్రుఁడు గనెన్ సత్పుత్రులన్ ముప్పురన్
గనదగ్ని త్రితయంబుఁ గాంచిన శమీగర్భంబు చందంబునన్.

ఉ. ఆహవనీయ తేజమున నగ్రజుఁడై కసవేంద్రుఁ డొప్పె, నా
నాహవనీయమాన సుమహః కనదాయత వీతిహోత్రకీ
లాహవనీయవైరి సమిధావళియై వరకీర్తివైభవే
హాహవనీయమాన విబుధాగమ సంస్తవనీయమానుఁడై.

చ. అతని సహోదరుండు కలితాత్మ భుజాధివసద్వసుంధరుం
డతులిత ధర్మసార చరితాది యుగంధరుఁ డిద్ధశౌర్యసం
తత జితనీలకంధరుఁ డుదార ధరాసుర పోషణక్రియా
యతన ధురంధరుం డలరె నప్పల పాయకరాయఁ డిద్ధరన్.

శా. ఆరాజప్రతిబింబలీల ననమవ్యాపారుఁడై శాశ్వత
శ్రీరాజత్కళుఁడై యనేకవిలసత్పృథ్వీశ చూడాంతరో
దారాలంకరణాయమాన నిజపాద ద్యోతమానాంశుఁడై
సారోద్ధారతరాజిలెన్ మహిజనాశ్చర్యంబుఁ గావింపున్.

సీ. ఘనతరాభీరవాహినులకు జీవన
ప్రదమయ్యె నెవ్వాని భవ్య శరధి
హీర వజీరు తేజోరాజికి సహాయ
మై యొప్పె నెవ్వాని యాశుగంబు
తతనిజామాభీల చతురంగబలసము
ద్ధారకం బెవ్వాని ధాటిశక్తి
ఖానసంగత రణక్రమ సాహసస్థితిఁ
దనరిన దెవ్వాని ధర్మకలన

తే. మామహమ్మను కుతుబు శాహాశ్వపతికిఁ
బ్రాణధారణ మనని కృపాణధార
యతని నుతియింపఁదరమె మాధ్యమికలోక
రక్షు నప్పలపాయక రాయఘనుని. 55

ఉ. కుంతిపురాంతికప్రథితఘోరమహారణరంగ సీమఁగో
నంతకవైరి తేజుఁడగు నప్పలపాయకరాయశౌరి చే
నంతము నొందియున్ రిపులనంతతమీఱుచు స్వస్థులైమదిన్
సంతసమంది తత్ప్రబల శౌర్యము నెన్నుదురద్భుతంబుగన్.

సీ. ధైర్యమందరమెత్తి తగఁ హీరగుణక్రి
యాజృంభణంబు నొయ్యన ఘటించి
నిఖిలభూపాలక నిర్జరస్తోమంబు
లురువిక్రమస్ఫూర్తి నుత్సహింపఁ

బటుభేరికావీర భటకాహళధ్వనుల్
మథనజనిర్ఘోష మహిమఁదెలుప
ద్వీపనాయక ముకుందదేవ దుగ్ధపయోధి
మథియించి విజయరమను గ్రహించి

గీ. యవని నవసుధనశ్వరాజాఖ్యుఁ డగుచుఁ
దనరు కుదుపుశాహాసుర త్రాణునకు నొ
సంగె నేమేటి యతఁడు శశ్వత్ప్రతాప
గేయుఁ డప్పలపాయకరాయమాళి. 57

చ. అనుపమకీర్తిశాలియగు నప్పలపాయకరావు సోదరుం
డన విలసిల్లు వేంకట ధరాధిపుఁ డుద్ధతయుద్ధసింహాసం
హాననుఁడు గాఁడె యొచఁగటకాంచితగంధ గజాధిరాడ్విమ
ర్దనపరిలబ్ధమౌక్తికకలాపవిభిన్న ఖరాసిధారతన్. 58

గీ. లీల నాధైర్య జలధి గోపాలరాయ
రామభద్రాఖ్య పాయక రాయరాజ
మణులఁగాంచెను భువిసుకుమార సుతుల
జనకులెంతయుఁ గని వేడుకను వహింప. 59

సీ. ఆరాజతో సాటి యేరాజుకలఁ డెంచ
సతతంబు కువలయోన్నతి యొనర్ప
నామహాఘనుపోల్కి నేమహాఘనుఁ డుర్వి
దిరమగు సుఖవృత్తి గరిమ నెఱప

నాథరాధిపునితో నేధరాధిపుఁడైన
సుగమహైమాలయ స్ఫురణఁ జెంద
నాయినుప్రతిమాన మేయినుండగుఁ గమ
లామోదకలన నిత్యత ఘటింప

గీ. ననుచు రాజాధిరాజులు వినుతిసేయఁ
దనరె రణరంగభైరవోదగ్రబిరుద
వర్ణఘటితోర్జితవిజయధ్వజ సముద్ధ
రణుఁడు గోపాలనాయకరాయఘనుఁడు. 60

చ. అతని యనుంగుఁ దమ్ముఁడు మహాద్భుతవిక్రమదంసకేళి న
ప్రతినిధి రామభద్రఘనపాయకరాయనృపావతంసుఁ డు
న్నతిఁదగెఁ దారహారసురనాగహిమాగపటీరహీర స
త్పతిగిరిజేశకాశహరిపారదనారదకీర్తి సాంద్రుఁడై. 61

సీ. పద్మినీపరిణయ ప్రథితసత్కృతిఁ జేసెఁ
బ్రతిభానుభావ సమ్మతముగాఁగ
రతిసీలగిరినాథ శతకంబుఁగావించె
సుప్రసాద మహత్త్వదీప్రముగను
నవలేఖినీలేఖ్య కవితానవద్యత
వెలయించె ననురూపవృత్తి దనర
సతత చాటునిబంధసరసోక్తు లలరించె
సహృదయహృదయైక సరణి మీఱ

గీ. ననుచుఁ గవులు నుతింతు రెవ్వని నతండు
సంగరాభీలకరజాలశమితవిమత
దవహుతాశుఁడు రామభద్రక్షితీశ
ఘనుఁడు భువన ధురంధరఖ్యాతిఁ దనరె. 62

క. కోనమహీతలనాథుఁ డ
నూన మహాస్తపనతేజు నుగ్రాహవ భీ
మాను కరణుఁ జతురానన
ధీనిధి రామావనీశ ధీరునిఁ గాంచెన్. 63

శా. శ్రీనవ్య స్పృహణీయ దివ్యధరణీ భృద్ధర్మ సంగ్రాహితా
కోనాధీశ్వరు రామభూవిభుని యక్షుద్రాసి శేషాహియే
నూనంబెట్లన వైరిభూరమణ సందోహాంతరాళస్ఫుర
త్ప్రాణానీకముఁగ్రోలుజాతిహితధర్మంబాటఁబాటించుచున్.

మ. జ్వలనోదగ్రమహుండురామధరణీసామ్రాజ్యధౌరేయుఁడు
ల్లలితాకారమనోజ్ఞఁ జిట్టెమసతిన్ లక్ష్మీవధూటిన్ ముదం
బలరన్ గైకొనె శౌరి వారినిధి రాజాత్మోద్భవన్ భూమినిం
బలెఁదద్దివ్య చరిత్ర మాత్మ కనురూపప్రేమ దీపింపఁగన్.

గీ. పెద జగన్నాథరాజును బేర్మితోడఁ
జిన జగన్నాథ నృపతిని జిట్టెమాంబ
యందు లక్ష్మి వధూటియం దనుపమాన
ధాముఁ గోనేంద్రుఁ గాంచె నా రామవిభుఁడు. 66

గీ. అలరె నారాజమూర్తి త్రయంబునందు
నగ్రగణ్యుండు విబుధ హృద్య ప్రశస్త
సర్వకలితుండు భువనరక్షాకరుండు
నవ్య గుణహారి పెదజగన్నాథశౌరి. 67

క. కనఁగఁ బిన జగన్నాథా
వనిప ఘనుండనితరార్థి వరకవు లెలమిన్
మునుకొని తను నెపు డర్థిం
చినఁ గంకణవితరణంబు చే నలరించున్. 68

క. శ్రీరామ విభుని కోన
క్ష్మారమణుఁడు తాను లక్ష్మి సంతతి యగుటన్
సారంగ మహితగుణసుమ
నోరాజిత ధర్ముఁడగుచు నుతిఁగాంచె మహిన్. 69

గీ. పిన జగన్నాథనృపతికిఁ దనయు లగుచు
రమణ రామన రాయ రాము
భద్రపాయకరాయ భూపాలు రలరి
రాత్మతేజో యశోంతర్హితార్క విధులు. 70

శా. రామన్నాఖ్యనృపాలచంద్రుసుగుణారామాంతరాసీమదా
నామందక్షితి కల్పకంబు దిశల న్వ్యాపించి భాస్వద్యశ
స్తోమానేకలతాంత ప్రసవలచే శోభిల్లి భూమీసుర
గ్రామాభీష్ట ఫలప్రదంబగుచు శ్లాఘం గాంచుఁ జిత్రంబుగన్.

శా. ఆరామక్షితిపాలమౌళి కనుజుం డా రామభద్రప్రభున్
రారాజ ద్విషతేంద్ర జిద్విహరణ ప్రాంచద్భుజావిక్రమో
దారుం జాగర వీక్షణార్చిత సముద్యత్పార్థివ శ్రీసు వి
స్ఫారప్రాభవు లక్ష్మణాంకితు నుతింపన్ శక్యమే యేరికిన్.

గీ. రమణ రామనపాయకరాయఘనుఁడు
గాంచెఁ బెద జగన్నాథ భూకాంతు నెలమి
రామ భద్రాఖ్య పాయకరాయమౌళి
పిన జగన్నాథ రాజును బ్రేమఁగనియె. 73

శా. ఆరాజద్వితయంబులోనఁ బెదజగ్గాధీశ రాజన్యుఁడో
దారాంభోనిధి రాజునందుఁ దగ దివ్యత్కీర్తిచంద్రుండుతా
నారూఢిం జననంబుఁ బొందివిబుధవ్యాహార యోగ్యుండగున్
సారోదంచిత నిత్యపూర్ణ రుచి నాశ్చర్యంబుఁ గావింపుచున్.

గీ. పినజగన్నాథరాజుతో నినుఁడు సాటి
గాఁగ నెట్లోపుఁ దత్కర ఖర కృపాణ
ధారచే భిన్నతనులైన వారిచేత
భిన్నతనుఁడౌట నెద సిగ్గు పెంపుపూన. 75

క. కోనాధిపసుత రామధ
రానాయక పెద్ద జగ్గరాజేంద్రుఁడు దా
సూనుల నార్వురఁ గనియెన్
భానుప్రతిమాన భావ భాసుర మహిమలన్. 76

సీ. లోలశాత్రవ వధూ లోచనాంజన తమ
స్తపనుండు వేంకటస్వామివిభుండు
దశ దిగ్వధూటికా ధౌతలసత్కీర్తి
రాజితుం డుద్దండ రామనృపతి
వాణీ విహార భాస్వచ్చతురాస్యవి
భ్రమశాలి రఘునాధరాజమౌళి
ధరణీ రమాస్థానశరణ హేమస్తంభ
బాహులుండు లక్ష్మణ పార్థివుండు

గీ. రమ్యగుణహారి గోపాలరాయశౌరి
నవ్యవైభవ నిధి జగన్నాథ ఘనుఁడు
నమరుచుందురు షడ్దర్శనముల కరణి
ధీమదావళి వాచావిధేయులగుచు. 77

క. వేంకటపతిరాజు నిరా
తంకస్ఫురణంబుచేతఁ దనరెను తేజః
కుంకుమచర్చాంకిత ది
క్పంకజవదనోపకంఠ భాగుం డగుచున్. 78

గీ. ధామనిధి యౌట నుద్దండ రామశౌరి
యధిక పరవాహినీజీవనాళి సంగ్ర
హించి, తత్పద్మలసదాస్థ నంచితముగ
నాత్మకరలీల నలరించె నసమ మహిమ. 79

మ. మహిమా సంగమహర్షితన్మహి చరన్మత్తారులం ద్రుంచి దా
సహజానూన బలానుషక్తిని జనాశ్చర్యంబుఁ గావింపుచున్
విహరించున్ రఘునాథభూమివిభుఁ డుర్వీజన్యలక్ష్మీకర
గ్రహణంబందియయోధ్యసారమున వేడ్కన్ భూమి బాలింపుచున్.

క. అరయఁగ లక్ష్మణభూపతి
ధరణిం బద్మాధివాసతను విలసిల్లెన్
(శిరియొదగల హరివలె వి)
స్ఫురదురు పీక్షాభిరామ శోభావహుఁడై. 81

క. గోపాలరాయశేఖరుఁ
ఊఁపాల్కడలిని హసించు నాత్మభవయశో
దీపిత చంద్రమహాభ్యుద
యుంపాదిత నిత్యకువలయ నందకుఁడై. 82

సీ. తన మిత్రభావంబు తగనాత్మ సహవాస
రాజవర్యుల కెల్లఁ దేజ మొసఁగఁ
దన రాజభావంబు తతసత్కళోన్మేష
గరిమఁ జక్రానందకరము గాఁగఁ
దన ఘనభావంబు తగ మరుత్కలనచే
నిశ్చల శ్రీఁబూని నివ్వటిల్లఁ
దనభోగవద్భావ మొసరఁగా నతి హరి
పదవాసమై లీలఁ బరగుచుండ

సీ. నలరె ననురూప సరసవిహరణ శరణ
ధరణి తరుణీ మనోహరోదారతార
హార దుజ్జ్వలకీర్తివిహారుఁ డగుచు
నవ్యగుణహారి శ్రీజగన్నాథశౌరి. 83

క. అనుపమ సుగుణోన్నతి స
ద్వినుతమతిన్ మాంబికయగు తిమ్మాంబిక ను
ద్వినయ సుభద్రయగు సుభ
ద్రను గైకొనె వేంకటపతిరాజు ముదమునన్. 84

క. ఆ తిమ్మాంబికయం ద
బ్జాతశరోపములఁ ద్రితను జాతులను సుభ
ద్రాతరుణియందు నొకసుతు
ఖ్యాతి దనర వేంకటాధిపాగ్రణి గనియెన్. 85

గీ. ధరణిఁ బెదరాజు పెద జగన్నాథరాజు
పినజగన్నాథరాజేంద్రు లనఁగ సరస
తనయుఁడౌ రామచంద్రభూవిభుఁ డనంగ
నలరి రారాజతనయు లాఖ్యాతనయులు. 86

క. భూవర వినుతులసుతులం
భావసుతుల నోగ్రమహుల భాసురతరశో
భావహులఁ గాంచె నిరుపుర
శ్రీవెలయఁగఁ బెద్దరాజశేఖరుఁడెలమిన్. 87

క. ఆతనుజులు లావణ్యక
ళాతనుజులు దనరి రధికలక్ష్మియుతులై
సీతారామనృసింహ
క్ష్మాతల పతులనఁగ ధరణి ఖ్యాతి దలిర్పన్. 88

గీ. పెదజగన్నాధరాజున కుదితు లగుచు
గోపభూపతి వేంకటక్ష్మాపమౌళి
రహి జగన్నాధరాజు నారాయణ క్ష
మాధిపుఁ డనంగఁ దనుజాతు లలరి రవని. 89

గీ. పిన జగన్నాధవిభుఁడును గనియెఁ దనయ
పంచకంబును వారాశి పతి సురద్రు
పంచకమునట్లు విబుధ సంభరణ నిపుణ
మగుచు నానందనవ్యాప్తి నతిశయిల్ల. 90

ఉ. వేంకటరామరాజు పర వీరహరుండగు గోపశౌరియున్
బంకజబాంధవోపమ విభానిధి రంగవిభుండు రామభూ
పంకజలోచనాహితుఁడు భవ్యుఁడురాయనృపాలమౌళియున్
శంకర వక్త్రపంచకము సాటి యనంగఁ దలిర్తు రున్నతిన్.

మ. తరణిౕ జన్యహతారి వీరవసుధాధ్యక్షాళి నిర్భిన్నుఁడై
సరవిౕ వ్యాప్తమహాబిలుండని తిరస్కారంబుగావింపుచున్
ధరణి న్వేంకటరామభూవిభుసముద్యద్విక్రమార్కుండు దా
భరియించుం జగమంతయుౕ బరదురాపస్ఫూర్తినీరంధ్రతన్.

క. ఆ వేంకటరామనృపతి
భావజలీలాకలాపపరిభావక శో
భావహుఁడగు వేంకటపతి
భూవరుఁగనె నఖిలభువనపూరితకీర్తిన్. 93

ఉ. వేంకటకృష్ణ భూవిభుని వేంకటపత్యధిపార్య రామభ
ద్రాంకితరాజవర్య సముదగ్రియశస్కుని భాస్కరేంద్రునిన్
బంకజసూతి వేదముల బాగుగఁగాంచిన పోల్కఁగాంచె ని
శ్శంకుఁడు రామచంద్రనృపచంద్రుఁడు పుత్రులఁగీర్తిసాంద్రులన్.

ఉ. పంకజబాంధవుండు హిమభానుఁడు భూధరపక్షభేదియున్
శంకరుఁడున్నిజాంశములఁ జక్కఁగనొక్కటమేళవించి యీ
వేంకటకృష్ణభూవరుని వేడ్కనలర్పఁగఁ గల్గెనా నిరా
తంకపుఁదేజ మాకళల ధన్యతలా సిరులా విభూతియున్.

క. ఆ రాజమణిసహోదరుఁ
డారూఢిఁ ధరణిఁ జంద్రుఁడౌ నితఁ డనగా
శ్రీరాజిల వేంకటవిభుఁ
డారయ సర్వజ్ఞమౌళియై విలసిల్లెన్. 96

క. ఆ వేంకటపతిభూవిభు
భావంబగు నమృతఘుటిక భావింపఁగఁ ద
త్సేవాపర భూదేవత
లే వేళం దృప్తిగాంతు రెలమి దలిర్పన్. 97

క. వేంకటపతి విభుసోదరుఁ
డంకాగత పార్థివేందిరాంచితమతి ని
శ్శంక ఖరాహితభిద్బల
సంకీర్ణుఁడు రామభద్ర జనపతి యలరున్. 98

క. ధర రామభద్రనృపశే
ఖరచంద్రునికీర్తి చంద్రికాఝరి కుముదా
దరణంబు మాని పద్మో
త్కరములఁ బోషించు నద్భుతంబుగ నెపుడున్. 99

గీ. రామభద్రావనీనాథ రమణు సహజుఁ
డైన భాస్కరవిభుసద్గుణాళులెల్ల
పొగడి నిశ్శేషముగ నెన్న చోఁ దలంప
శేషునకునైన జిహ్వాలు చెదరకున్నె. 100

క. విపరీత వర్తనునితో
నెపుడును నొక మార్గమునఁ జరించెడు నా క
శ్యపసుతుఁడగు భాస్కరుఁ డీ
నృపమణియగు భాస్కర ధరణీపతి కెనయే. 101

గీ. అలరె నుద్దండ రామక్షమాధినాథ
తనయుఁడౌ రామభద్రాఖ్య ధారుణీంద్రుఁ
డఖిలరాజన్యమకుటరత్నాంశు దీప
రాజినీరాజితాంఘ్రి పీఠాజిరుండు. 102

ఉ. ఉరుశౌర్యప్రథమాన బాహుబలుఁడౌ నుద్దండరామావనీ
శ్వరు సూనుం డగు రామభద్రవిభు తేజఃకేలి, తా నౌర్వమై
ధరవీరాహిత వాహినీశ్వర సముద్యజ్జీవనానీకవి
స్ఫురణల్ గ్రోలుచు దావమై యలమెఁ దద్భూభృద్వర శ్రేణులన్.

సీ. ఆరామభద్ర నాయక రాయభూపాల
మౌళి లక్ష్మీదేవి మహితశీల
నంభోధినాథుఁ డభ్రాపగఁ గైకొన్న
కరణి పాణిగ్రహస్ఫురణఁ జెంది
ఘనరామకృష్ణ వేంకటరామ నాయక
రాయరాజమణుల రమ్యలీలఁ
గాంచెఁ దత్ప్రథితవిక్రమకీర్తు లరుణాబ్జ
పరిభావకస్ఫూర్తిఁ బరిఢవిల్ల

గీ. నఖిలలోకాంతరాళ తమోపహరణ
శాశ్వత శ్రీకళాపూర్తి సత్కవీంద్ర
తత నుతులఁ గాంచె దిగ్వధూదశనవసన
రాగముఖహాసశోభాకరంబు లగుచు. 104

మ. రఘునాథక్షితినాథపుంగవుఁడు సాంద్రశ్రీకళారాజితా
నఘచారిత్రులఁ గాంచె నప్పలమహీనాథాగ్రణిన్ వేంకటా
ద్రిఘనున్ రామనృపాలచంద్రుని ధరిత్రీనాథకోటీరర
త్నఘృణిభ్రాజితపాదపద్ము బలభద్రక్ష్మాసతీవల్లభున్.

ఉ. అందు ఘనుండు రామజనపాగ్రణి సీతమయందు వేడ్క
వందగధీరులన్ గుశలవద్వితనూజులఁగాంచె నుద్యశం
బందుచు మున్నురామ జనపాగ్రణి సీతమయందు వేడ్క
వం దగధీరులఁ గుశలవద్వితనూజులఁగన్న చాడ్పునన్.

క. ఆయిరువురలోపల నరి
రాయవధూజన భుజంగురణకలనాకాం
తేయ తృతీయుని వితరణ
ధీయుత రఘునాథవిభు నుతింపఁగఁ దరమే. 1

క. ఆతని యనుజుఁడు సుగుణ వి
భాతిందగె రామభద్రపాయకరాయం
డాతత నిజకరదీపిత
శాతాసి వినిర్జితారి సముదయుఁ డగుచున్. 1

సీ. ఏరాజమార్తాండు భూరిప్రకాశంబు
సకలచక్రాభి రక్షణకరంబు
ఏరాజచంద్రు సమీహితాభ్యుదయంబు
ద్విజపోషణక్రియా విలసితంబు
ఏరాజదేవేంద్రు సారవైభవలీల
విబుధాళి కామధుగ్విశ్రుతంబు
ఏరాజకందర్పు హారిసౌందర్యంబు
జనమానసైక మోహనకరంబు

గీ. నగుచు విలసిల్లు నతఁడు దివ్యప్రతాప
కీలికీలాను కీలితాభీల సకల
వీరభూపాళి యల రామధారుణీంద్రు
రామభద్రాఖ్య పాయకరాయమౌళి. 109

క. బలభద్ర నృపతిగని యెను
విలసిత బలభద్ర దానవిశ్రుతవిభవో
జ్జ్వలుఁడగు వేంకటధరణీ
తలనాథుని సరసగుణవితాన సనాథున్. 110

మ. నరనాథస్తుతకీర్తిసాంద్రుఁడు జగన్నాథక్షితీశేంద్రుఁ డా
దరమొప్ప న్వరియించె నర్సమవధూత్తంసంబు నుద్యద్గుణో
త్కరసంశోభితఁ జంద్రమాంబను శుభోదగ్రస్థితిన్ మీఱఁ ద
ద్వరచారిత్రములాత్మమోదరస సంధానంబువాటింపఁగన్.

గీ ఆజగన్నాథభూపాలు నగ్రమహిషి
యుభయకులపావనాచార విభవకీర్తి
నోజమెఱయంగ నుతిఁగాంచె నుర్వియందు
నవ్యసద్గుణనికురుంబ నరసమాంబ. 112

సీ. మోహించినంతనె ముదముతోఁ దనఱొమ్ముఁ
ద్రొక్కి నిల్చు టదెంత దొడ్డతనము
చేపట్టునాడె రా రాపున వరునర్థ
మంగీకరించు టే సంగతంబు

దయచేసినంతనె తనపాటివారిఁ గా
న నటంచుఁ బతిశిరం బెనయుటెంత
ప్రేమఁగైకొనినంతఁ బ్రియుని సమ్ముఖమునఁ
జాలఁబల్కుటదెంత సరసకలన

గీ. మంచు సిరి గౌరి గంగ వాక్పంచలాక్షి
నపహసింపుచుఁ బతికి సౌఖ్యానురాగ
వినయమితభాషణములచే వేడ్కఁగూర్చు
భవ్యగుణధామ చంద్రమాంబాలలామ. ॥

క. అనఘుఁడు జగ్గమహీధవుఁ
డనుపమ సౌభాగ్యగరిమ నానందితుఁడై
తన యగ్రమహిషియందును
దనుభవు నుద్దండరాము ధరణిపుఁగాంచెన్. ॥

సీ. రెండవసతియందు చండాంశుతేజుఁడౌ
గోపాలరాయక్షమాపమణిని
బట్టాభిరామ భూపాలునిఁ గోదండ
రామావనీనాథ రమణురాజ
గోపాల భూవిభు గుణనిధి బాలము
కుందావనీంద్రు సమంద యశుని
బలరామ నరనాథు భవ్యచరిత్రుని
దశరథరామచంద్రక్షితీశ

గీ. ఘనుని సత్కీర్తి కలనచేఁ గాంచె వార
లష్టదిగ్గజలీలావిహారులగుచు
నమితసౌజన్యమాన్యవిఖ్యాతిఁగొనుచు
నఖిలరాజన్యమూర్ధన్యు లయిరి ధరణి. 115

క. ఈరాజసుతుల కగ్రజుఁ
డై రాజితకీర్తికలన నభినుతిఁగాంచెన్
సారసబాంధవసుతదో
స్సారుం డుద్దండ రామ జనపతిప్రతిభన్. 116

సీ. ఆరాజమౌళికి నారాజమౌళియే
సాటియౌ విస్తారశౌర్యగరిమ
నావాహినీభర్త కావాహినీభర్త
యే యెన గాంభీర్యహితగుణాప్తి
నాధరాధిపతికి నాధరాధిపతియే
తరమెన్న సమధికస్థైర్యకలన
నామహాఘనునకు నామహాఘనుఁడె సా
ధర్మ్యంబుఁగాంచు నౌదార్యమహిమ

గీ. ననుచు నిఖిలావనీనాథు లభినుతింప
మహిత నిజభుజ మందర మథిత విమత
కుల కలశవార్ధి లక్ష్మిఁ జేకొనియె నతఁడు
రమణ నుద్దండపాయక రాయశౌరి. 117

క. ఆరాజమణికి ననుజుం
డై రాజిలె దశదిశాచ్ఛహారాయిత శో
భారమణీయయశోవి
స్తారుఁడు గోపాలరాయ ధరణిపుఁ డవనిన్.

సీ. లోకబాంధవకులశ్రీకర కాకర్ల
పూడి వంశాబ్ధి సంపూర్ణశశిధుఁడు
శ్రీ జగన్నాథ ధాత్రీపాల మూర్ధన్య
పుంజీకృతానేక పుణ్యఫలము
చంద్రమాంబాగర్భ సద్రత్నఖని భవ
ప్రాంచ దిష్టార్థ దానర్ఘ్యరత్న
మవలి ప్తనిఖిల శాత్రవరాజ కాహార్య
మండ విఖండ నాఖండలుండు

గీ. మిత్రబాంధవ కవిజనామేయభాగ
ధేయమై యొప్పె భువన దీపాయమాన
దివ్యతేజుండు నృపగేయ ధీయుతుండు
రమ్యగుణహారి గోపాలరాయశౌరి.

గీ. తెలివి గోపాలరాయ పృథ్వీకళత్ర
సహజుఁడై యొప్పె దాన దీక్షావిధాన
లోకపూజ్యుండు సుగుణరత్నాకరుండు
ప్రభుపతంసుండు పట్టాభిరామశిభుఁడు.

క. అతని సహోదరుఁడు గుణో
న్నతుఁడగు కోదండరామనరపతి తేజః
ప్రతిబింబాయిత జలరుహ
పతిమండలదీప్తియగుచుఁ బ్రతిభఁ దలిర్చెన్. 121

క. కోదండరామనరపతి
సోదరు నుతియింపఁ దరమె సురకరి దరకా
కోదరవిభునిభకీర్తి వి
భాదీప్తుని రాజగోపపార్థివచంద్రున్. 122

క. ఆవిభుమణికి సహో వి
ర్భావుం డభినుతులుగాంచె బాలముకుంద
క్ష్మావరుఁ డతులభుజాసం
భావితనిరవద్యభూమిభామామణియై. 123

మ. ప్రతిపక్షక్షితిపాహి సంహతి సుపర్ణద్దివ్యతేజోమహో
ద్ధతుఁడౌ బాలముకుందభూవరుఁ డనంతశ్రీకలాపోర్జితుం
డతులాహీనగుణస్ఫురద్విబుధవాసానూనధర్మప్రథో
న్నతుఁ డౌటంధరరాజశేఖరుఁడగున్ భవ్యప్రభావంబునన్.

సీ. ఆంధ్రపురంధ్రీకుచాగ్రముక్తాహార
తళతళచ్ఛాయతో దళముఁ గాంచి
చోళాంగనాలసచ్చూళావిచకిలాళి
చకచక ద్యుతులతో చౌకళించి

లాటవధూటీలలాటహీరకలాప
ధగధగప్రభలతోఁ బ్రస్తరించి
పాంచాలభామినీభాసురదరహాస
నిగనిగచ్ఛవితోడ నివ్వటించి

గీ. ఖ్యాతిఁ గనుపట్టె దశదిశాభ్యంతరముల
నే విభునికీర్తి యతఁ డసద్యావనబల
గహనదహనాయమానవిఖ్యాతమహుఁడు
గుణమహోన్నతి బాలముకుంద నృపతి.

గీ. గుణగరిష్ఠుండు బాలముకుందశౌరి
కనుజుఁడై యొప్పె బలరామజనవిభుండు
సారతరసైజకీర్తి కర్పూరరజము
సకలదిగ్భామినుల మీఁదఁ జల్లుకొనుచు.

సీ. ప్రతిఘాత హతవైరి భటులతోడనె దివిఁ
దనరె నెవ్వని బలోద్ధతరజంబు
లతిభీత రిపురాజతతితో నగిరి గుహల్
దూరె నెవ్వని జయభేరి రవము
వీరారితనురక్తధారలతోడనె
స్ఫురియించు నెవ్వాని కరకృపాణి
దుస్తరాహితరాజమస్తకంబులతోనె
ధరఁ జెందె నెవ్వాని శరచయంబు

గీ. అతఁడు నుతియింపఁదగు సమరతల సవ్య
సాచి పరవీరభూపాల చటులసైన్య
యామునాశయ భేదనోద్దామకోప
రాజితాటోపుఁ డగు బలరామవిభుఁడు. 127

గీ. ప్రబలతరశౌర్యకీర్తి శుంభద్వివేక
విలసనుండగు బలరామవిభుని యనుజుఁ
డలరె దశరథరామచంద్రావనీంద్రుఁ
డఖిల వసుధాధివాస బాహార్గళుండు. 128

చ. దశరథరామచంద్ర వసుధావరు నాజి నెదుర్చుశాత్రవుల్
విశకలితంబులౌ తనులు వెల్వడి యుల్లసదప్సరోతతిఁ
వశత భజించు టెంత యని వారితభీతిని జీవితాత్ములై
వశత భజింతు రెప్పుడును వారక యుల్లసదప్సరోరతిన్.

క. ఆ సహజులు ఘనశౌర్యక
ళాసహజులు వేడ్కఁ గొల్వ లక్ష్మీరమణ
శ్రీ సరసకటాక్షంబుల
భాసిలు గోపాలరాయపార్థివుఁ డెలమిన్. 130

పదమాశూన్యముచూపు వేఁడిగుణముల్ భాషింపమాయావశం
వదముల్ రూపమయోగ్యదృశ్యమని భూపార్థీంద్రకన్యల్ హరిఁ
మదిలో రోసివరించి రున్నతపదున్ సౌమ్యేక్షణున్ సత్వర
క్షు దళత్కాంజదళేక్షణామదను నా గోపాలరాయప్రభున్.

ఉ. కాకరపూడి జగ్గమహికాంతుని గోపనృపాలుఁ డుగ్రతఁ
జేకొని రుస్తుమాత్మజ వజీరబలంబులఁ ద్రుంప శోణితో
ద్రేక నదీ రయాగత తదీయ విభూషణరత్నరాజి ర
త్నాకరనామ మింపలరె నాహవరంగ సమీపవార్ధికిన్. 132

ఉ. వైరస్ఫూర్తి మనంబునం గెరల దుర్వారోగ్ర రుస్తుంబహ
ద్దూరాత్మోద్భవుఁడైన కాలయవనుం దోర్విక్రమస్ఫూర్తిచే
బోర న్వేండియు సంహరించి నలసద్భూరిప్రభావాఢ్యు న
క్రూరక్ష్మేచుకరున్ నుతింపఁ దరమే గోపాలభూనాయకున్.

సీ. యువనాశ్వు నొకని మాయాస్ఫూర్తిఁ బోకార్చె
యవనాశ్వవరసమూహములఁ దునిమె
నవిభిన్న నరకసంహరణంబుఁ గావించె
వివిధారినరకసంవితతి ద్రుంచె
నరవి నేకోద్భవాశ్రయుఁడై విరాజిల్లె
సతత నైకోద్భవాశ్రయత మెఱసెఁ
బ్రజలెన్నఁగా నేకబలయోగమున హెచ్చె
బహుబలావాప్తిచేఁ బరిఢవిల్లె

గీ. నౌర యంటంటి కవతారతారతమ్య
మనుచు నిఖిలావనీనాథు లభినుతింప
నభినవస్ఫూర్తి నాది దేవాంశభవుఁడు
రమణఁ దళుకొత్తె గోపాలరాయవిభుఁడు. 134

సీ. మారుతాశనవృత్తి మసలక జీవించు
భోగిపుంగవుఁ డిచ్చు భోగమెంత
మోహముఁ జూపక వనంబున నీఁగియుండెడు
క్షాత్రసంఘుఁ డేర్చు క్షాత్రమెంత
సతత దారకవృత్తి సాగించి బ్రతుకు సూ
కరపతి సేయు సౌకర్యమెంత
అనిశంబు మలినత నాశలఁ జరియించు
దాని సంఘ మొసంగు దానమెంత

గీ. యనుచు వారల మదిరోసి యవనికాంత
చెందె సరసోపభోగరాజితముఖప్ర
సారసామ్రాజ్యలక్ష్మి విహారకారి
రాజదేవేంద్రు గోపాలరాయచంద్రు. 135

గీ. వెలయు నారాజవిభుదేవి వేంకమాంబ
పావనాత్మీయచరితప్రభావగరిమ
వర్ణనము సత్కవీంద్ర సువర్ణరాశి
కలితరామోదకలనల నావహింప. 136

సీ. ఏ సాధ్విచారిత్ర మాసేతు శీతాద్రి
భాసుర భూసురోల్లాసకరము
ఏరామసత్కీర్తి తారకాహారమం
దార కైరవహితోదారకాంతి

ఏ పుణ్యసతిబుద్ధి గోపాల భూపాను
రూపాంతరంగ ప్రదీపశోభ
ఏ రాజముఖిమూర్తి భారతీ మారతీ
చారుతాసర్వస్వసముదయంబు

గీ. లీలఁ దగునట్టి భాగ్యవతీలలామ
సరస భూపతిరాజు వంశ ప్రసిద్ధ
గోపరాట్కన్య సుచరిత్ర కులపవిత్ర
భవ్యగుణపేటి వేంకమాంబావధూటి.

గీ. పరమపావన వరహితాచరణయైన
వేంకమాంబికయందు సద్విమలచరిత
భరితులైనట్టి సుతుల గోపాలరాయ
విభుఁడు గాంచెను వంశాభివృద్ధి వెలయ.

క. ఆ రాజసుతులలో నరి
వీరాంతకతేజులగుచు వేంకటకృష్ణో
దారతరరామభద్ర
శ్రీరమణోద్దండరాయ మహితఖ్యాతిన్.

గీ. వెలయు గోపాలరాయపృథ్వీకళత్ర
తనయుఁడైనట్టి రామభద్రక్షమాధి
నాథచంద్రుఁడు నిఖిల భూనాయకావ
తంసితాత్మీయచరణ పద్మద్వయుండు.

మ. అతఁడింపొందును రామభద్రవిభుఁడా శాంతావధిక్ష్మాతల
ప్రతిరాజన్యకిరీటకోటివిలసద్రత్నాంశుదీపావళీ
కృతనీరాజనపాదపద్ముఁడయి లక్ష్మీనాథకారుణ్య వ
ర్ధితసాంతత్యశుభావహద్విభవసద్రీచీచుఁడై ధారుణిన్.

క. ఏతాదృశ సుతకలిత
శ్రీతత నిజవంశవృద్ధి సీతారమణ
ఖ్యాతికి జోడగు కీర్తి వి
భాతిన్ గోపాలరాయపార్థివుఁ డలరున్. 142

క. ఏవంవిధ సుగుణమణి
శ్రీవిలసితభావునకు వశీకృత సుమనో
గ్రావాధిదేవునకును ధ
రావరమకుటస్పృగంఘ్రి రాజీవునకున్. 143

క. వ్యాహృత వాగ్విసరునకు స
మాహృతపరవాహినీశ్వరాపోశన విం
ధ్యాహార్య గురున కప్ర
త్యాహార్య క్ష్మాభృదఖిలధరణివరునకున్. 144

క. స్వ ర్ధరణీ మధ్యాసం
త ర్ధరణోద్ధతబలోద్ధధావద్ధూళీ
దుర్ధర లోకచ్యుతిభయ
నిర్ధైర్యామర వరాను నీతాదృతికిన్. 145

క. అనవరతోపాయనదా
వనిపకులానీత గంధవారణ దానా
ఘనిరంతరసంగత వా
సన నైజాస్థాన భవన చత్వరమహికిన్. 146

క. ఆశుకవి పాళికాశ్యఫ
లాశయ సహకార బాంధవాయతమతికిన్
ధీశతధృతికిన్ దపనహ
తాశన విస్ఫురమహామహస్సంహతికిన్. 147

క. వసబిరుదర గండాంకున
కసదృశరణరంగభైరవాయత బిరుద
ప్రసరోద్దండునకును దా
మస రిపు తిమిరాపహరణ మార్తాండునకున్. 148

క. ధామనిధి వంశరాజ
గ్రామణికిన్ సకలసుజన రక్షామణికిన్
బ్రేమ నిరూఢావని రా
మామణికిని రూపవిజితసుత్రామణికిన్. 149

క. స్ఫురదురుకరవాలవిజ
ర్ఝరితాహితమండలునకు జయగోపాలాం
కరణమహాభేరీ భాం
కరణవినిర్భిన్నజలజగర్భాండునకున్. 150

క. సురుచిర వసిష్ఠగోత్రా
భరణిత కాకర్లపూడి భవ్యాన్వయ సా
గర వరహిమ ఘృణికిన్ సువి
తరణికి గోపాలరాయ ధరణిప మణికిన్. 151

వ. అభ్యుదయపరంపరాభివృద్ధికరంబుగ నఖిలవిద్వత్కవిజనా
కల్పంబుగాఁ గల్పనీయంబగు మదీయ రుక్మవతీపరిణయాభి
ధాన మహాప్రబంధంబునకుం గథానుసంధానం బెట్టిదనిన.

చ. శుభతరనైమిశాఖ్య వనశోభిత శౌనకముఖ్య సన్ముని
ప్రభులకు సూతుఁ డింపలరఁ బ్రాజ్ఞతఁ దెల్పినరీతి మాధవా
త్మభవకథాసుధారసపు మాధురి శ్రీశుకమౌని మౌళియుఁ
విభుమణియైన పరీక్షిదవనీతలనేతకుఁ దెల్పినట్లుగన్. 153

సీ. కనకగోపురఘనాకారకల్పితపయో
జాత బాంధవకాంతి హేతువునను
బలవైరిమణిహర్మ్యబంధురచ్ఛవితర్కి
తాంధకార స్ఫురద్వ్యాప్యమునను
పద్మరాగగ్రావ బద్ధసౌధప్రభా
కలితసంధ్యారాగకరణమునను
సకలగృహారామ సంతతభాసుర
సుమపల్లవఫలాళి గమకమునను

గీ. శశ్వదనుమేయ యుగపత్ప్రసక్తి యలర
దినతమీసంధ్య లఖిలర్తులును జెలంగి
మెలఁమి గొలువంగ నిత్యసమేత నవ ని
ధానమైపొల్చు ద్వారకాఖ్యాననగరి. 154

మ. అలదైత్యేంద్రుఁడు వేఁడఁ దద్ధితము సేయంగోరి వృత్రారితోఁ
గలహింపంజని మిన్నుముట్టిన భుజంగస్వామి యుద్యత్ఫణా
వళి గోసాలశిఖాళినెంచి బలిమి న్వారాశిమధ్యస్థుఁడై
యలరం గౌఁగిట నానియుండెనన ఖేయంబొప్పు నవ్వీటికిన్.

చ. జలదము తత్పురీకనకసౌధసతీ తను విచ్చఁజూచి చం
చలలని యేఁగ వారలు కచంబులతోఁ గలహించునంచు మే
డలఁ బడవైవఁ గేకులకటా యని ఱెక్కలగాలి గూర్పఁగాఁ
దొలఁగెనొ నాఁగనయ్యగురుధూపము వెల్వడుజాలకంబులన్.

సీ. తులలేని నీలంపుఁ బలక తొల్పరువులు
జలధరమండలచ్ఛాయలీన
నామీఁది కెంపురాయందంపు టంతరం
బులు భానుమండలకలనఁ దోఁపఁ
దదనంతరేందు కాంతగ్రావకూటముల్
చంద్రమండలదీప్తి సంఘటింప
వజ్రకోరకజాలవలితాంతభూమికల్
నక్షత్రమండలి నలువుఁ జెంద

గీ. సరవి లోకావృత్త్యోన్నత స్ఫురణఁ దనరి
యఖిలసుమనోధివాసంబు లగుచు మెఱయు
చొక్కటొక్కటి హేమాద్రి ధిక్కరింపఁ
జాలి యలరారు మేడ లాప్రోలియందు. 157

గీ. చెప్ప నేటికి నప్పురిచేడియలను
రెప్ప వేయక వారల యొప్పు రేయుఁ
బగలు వీక్షించి కాదె యిప్పటికి నైన
ననిమిషత్వంబు విడువ రయ్యమరవరులు. 158

ఉ. అప్పురిలీలసౌధములయందు నృపాత్మజు లొక్కరొక్కరిం
దప్పుమటంచు నొడ్డుమను దాఁటఁగ నొక్కనిచే కటారి యుం
యుప్పరవీధినున్న శశి నుక్కునఁ దాఁకెనొ కాకయున్నఁ జె
న్నొప్పెడి మేన మచ్చయొకటూనఁగ నేటికిఁ గల్గ నేనికిన్ ?

మ. ప్రతిగాఁ దత్పురిమేదినీసురులతోఁ బాటింపఁగా సత్కళా
న్వితు లీరేడుజగంబులం గలరె ! భావింప న్నిజాకర్షక
శ్రుతులం బద్మజవాసవాది దివిజస్తోమంబు వేవచ్చి స
మ్మతిగాఁ దత్సవనావనిం బ్రకటసామస్ఫూర్తులం జొక్కఁగన్.

సీ. ఇతఁ డిరుం డనరాదు సతతంబుఁ దన తేజ
మరిసమూహంబుల నణఁప లేదు
అనరాదు రాజిరెం డనుచును పిలసిన
క్షత్రప్రకాశంబు సలుపఁ డెపుడు

ఘనుఁ డీతఁ డనదగం డనిశంబు నప్పులు
గాక జీవనములు గడపలేఁడు
సర్వజ్ఞుఁడితఁడు గా మఱి నెల్లప్పుడు
సమదృష్టి నార్యరూపములు గానఁ
గీ. డనుచుఁ బుష్పవద్విషధరులను హసించి
యినులగుచు రాజులగుచును ఘనులునగుచు
విమల సర్వజ్ఞులగుచు సారమతిధరులు
నగుదు రవ్వీట నున్న యాధరణివరులు. 161

చ. రసవిషముల్ గొనంగ నెధరక్ ఘనుఁడీశ్వరుఁడంచు నెంతు కే
వెసనొకఁ డప్పులిచ్చి యపవృద్ధి లఘుండగుమాఱు బేరముల్
బసచెడఁజేసి భిక్షుకతఁ బొల్పడు నొక్కఁ డటంచు నవ్వి త
ద్వసదురువైశ్యరత్నములు తద్దయు నైరిఘనుల్ మహేశులున్.

మ. హరిపాదాబ్జఫలాత్ములై ధరణిగర్భావిర్భవద్ద్విధా
న్వరమానాయకులై కృతిప్రముఖసంతానాఢ్యులై నిర్జర
స్ఫురదుద్యద్బలశాలి దేహకనకక్షోణీధ ం ం ం రులై
పురిఁ జాతుర్థికజాతులుందురు మహాభోగాను భావోన్నతిన్.

మ. కరులవ్వీట విహారశైలములపై గర్జావితర్జచ్ఛరో
త్కరరాజద్బలవైరివాహ విలసత్సందోహ మీక్షించి, ఘీం
కరణోద్యద్రణబుద్ధి దారుణనిరాఘాటార్భటిం దాఁక, దద
ద్వీరతాఘాతలకోటి నీరదములై వెల్వెల్లనౌ మేఘముల్.

చ. పురి తురగాతివేగగతిఁ బూనెదనంచుఁ బ్రభంజనుండు, రా
నుగువడి నేగి యడ్డుపడి నొంది ప్రకంపనుఁడై (తొలంగి) య
త్కరివరబృందసాంద్రమదధారలతో సమవృష్టి పూనుచున్
సరియగు నమ్మహోఘుచుని సంతతముం గలహించు నోర్వకన్.

శా. స్వర్ణజ్యాధరకార్ముకాశ్రయములై వాహిన్యధీశాహితో
దీర్ణానంతశరానుషంగశరధి స్థిత్యంతరాళంబులై
వర్ణానేక పదక్రమాగమలసద్వాహంబులై తత్పురి
స్వర్ణింపన్ రథము ల్పురారిరథభావంబొప్పఁగా భాసిలున్.

చ. అదయతనందు వీరభటులంతకునైనను, నల్లబుత్తురా
మదనవిరోధినైన, నరుమాఱుగఁ జూతురు కీలినైన మి
న్నొదవిన రాజునైన,మఱియున్ గ్రహరాజునునైన,నబ్ధిముం
పుకురు తదీయధామచయముం గనలేక తిరస్కరింపుచున్.

సీ. రంగనృత్యద్వార రమణీ తనుద్యుతుల్
తోలాడు మెఱుఁగుల తులను మీఱ
మురజాదివాద్య సముద్ధితధ్వానంబు
లబ్ధి నిస్స్వనముల నావహింప
మణిజాల మహిత భూషణకాంతి సురరాజ
కోదండఖండమై కొమరుమిగుల
గాయకోద్గళిత వాగ్జాలవిశేషంబు
వర్షధ్వనులరీతి వరలుచుండ

గీ. లలిత శృంగార రసవృష్టిఫలితరసిక
విటమనోరథ సస్యాభివృద్ధి యగుచు
ఘనగుణస్ఫూర్తి వెలయింపఁగలిగె మెఱయు
విధి చమత్కృతి నవ్వీటి వేశ్యవాటి. 168

సీ. అరవిందలోచన కనురాగమొకటి యా
యనురాగకలన నీయందెకలదు
కలికిముద్దులగుమ్మ కళ్యాణిఁ బాడుమా
కళ్యాణి నీ విలోకంబె కాదె
నాతిరో సొగసు కన్నడఁ బాడినను నీవె
కన్నడసేతువన్ గాక సతుల
బాలప్రాణ సమేతతాళవల్లకి మీటు
మరయ నాప్రాణంబవగుదు వీవె

గీ. యనుచు విటులాడ నిటులు మాటాడుకొనుచు
సరససంగీతములఁ బాడి సకలబంధ
రతులఁగూడి నగరిఁ బొల్తురతుల మతులఁ
జారు సౌందర్యవసతులు వారసతులు. 169

సీ. అలరు మల్లికలదండలుగూర్చు మామెద
నటులైన మాపు రమ్మందుఁ గలవు
ఒనరనప్పుడు పుష్పయోగమందునా కొమ్మ
విటప కాలోచిత వృత్తిలేదె

సుమకదంబవిలాసమమరంగఁ గూర్తు నె
యరయ జాతులపేరు లెఱిఁగి జాణ
సకియపల్లవ సంతతికి మఱుఁగేటికె
యిది కందుఁ బగలింటి యినుఁడుచూడ

గీ. ననుచు ననురాగయుక్తులు మొరయుచుండ
నతితరామోదసుమనంబు లమ్ముకొనుచు
ననుపు కాంత్రఁ గలంతు రత్యనుపమాన
చాతురిని బుష్పలావికాజాతు లచట. 170

సీ. చెలియ లనుచనుల విలువెంతయని పల్కు
నవి నీవుఁ గొనగోటి కలవిగావు
యాలపంకిది కాయ జాలంబమందమా
నీడెపం డనువుగా దిచ్చగింపు
నకి తెల్పుమాను సహకారమది యేకఁ
బలుమఱుఁ బేరంపు ఁ బలువపెద్ద
అతివనో నీవాతె రంటినంటి కొలంది
నొక్కమా తెలిఁగింపు మెక్కుడనగు

గీ. ననుచు రసగర్భయుక్తుల నెనసి తనిపి
మనసిజాయత్తచిత్తులై మత్తులైన
విటుల కిటుల హాస్యోక్తుల్లు పలికెఁ దెలఁగు
సరస ఫలదాంగనల కూర్మి జరగు నీట. 171

మ. అలినీ నాదము తానమై వనవిహంగాళీచలత్పక్షసం
కులరావంబు మృదంగఘోషగతినై, కూజన్మరాళీరుతం
బులు తాళక్రియలై చెలంగఁ,బుని లేబూఁదోటలన్ శాలిగ
పులగానంబలరన్ రసార్ద్రసుమనంబుల్ దాల్చుభూజావళుల్.

సీ. వరరూప పున్నాగ వారకాంతాళులు
వితత పల్లవరాగ విలసనములు
సత్పుష్పవత్ప్రాంత సాలోన్నతాగ్రంబు
లఖిల ద్విజౌఘ విహారకలన
రాజిత కనక విభ్రాజిత వీథులు
లత కూనల కళావిలాసపటిమ
మధురసపర్యాప్త మానవ కులములు
సరసుల సుమహిత సారసరణి

గీ. వీరతరుల ప్రకాశంబు మీఱుచుండ
తత్పురస్థల సద్రీతిఁ దనరి యచట
నందనమురీతి సుమనోభినందనంబు
బాలపల్లవమంజులోపవన మలరు. 173

క. ఏతాదృశ సుగుణగణ
స్ఫీతా నితరానుభోగ్య చిరసౌభాగ్య
శ్రీతత్తాదృశమహిమా
న్వితంబగు పురవరమున కీశ్వరుఁ డగుచున్. 174

సీ. తనచిత్రమణిహార తతకాంతివిసరంబు
శక్రచాపస్ఫూర్తి సంభ్రమింపఁ
దన యురస్పద్మ పద్మాసతిమైదీఁగ
సొబగు లై రావతీ స్ఫురణగాఁగఁ
దన సుధామధుర సాదరవచోగంభీర
సరసగుంభనము గర్జనముగాఁగఁ
దన యనుగ్రహ వశోత్కటకటాక్షావృష్ట
వరకృపారసము జీవనము గాఁగ

గీ. నలరు సుజనాంతరంగ సదాలవాల
సార రూఢంబులై నట్టి కోరికలను
లతల నీడేర్చి ఫలసమున్నతులుగూర్చి
రమణఁ జెన్నొందె హరిఘన ప్రాభవమున. 175

మ. శ్రుతిసీమంతవతంసితాద్భుత చరిత్రుండై జగద్వ్యాప్తుఁడై
సతతానందచిదాత్ముఁడై వెలయు నేసన్మాత్రుఁడే ధన్యుఁడ
త్యతులానంతవిలాసమూర్తిధృతిచేతన్ భూమికాధారమౌ
నతఁ డొప్పెం దశరూపకాద్భుతసముద్యద్భూమికాధారతన్.

క. ఆపుణ్యు నగమహిషి ప
రా పరవిజ్ఞానముద్రయున భాసిల్లెన్
దీపకళాంతరదీపిత
దీపముక్రియఁ బతి నిజాత్మఁ దేజరిలంగన్. 177

సీ. ఏ నిరంజను దా నధీనుఁ జేసుకొ సత్వ
ముఖగుణవృత్తుల మోహపెట్టె
నే శాంతువరియించి నాత్మాగ్రజా
హంకార సహితుఁడౌ నట్లు చేసె
నే వీతరాగుతోఁ దా వినోదింపుచు
యోగీశ సుమనోనురాగుఁ జేసె
నే యాత్మ నాత్మోపహితుఁ జేసి ముగ్ధతఁ
దనజీవుఁ డతఁడై యై తనరఁ జేసె

గీ. నతని ననపాయవృత్తిచే ననుసరించి
వివిధరూపానుగుణరూప భవనశక్తి
నమిత కాంతానురక్తిచే నతిశయించెఁ
జారుకళ్యాణి రుక్మిణీ కీరవాణి. 178

ఉ. ఆరమణీయదారమణి యంచ దుదారమణిప్రఘాణ వ
ద్ధ్వార శిరోగృహాంతరభవంతుల నెంతయుఁ జక్రపాణి క్రీ
డారసలోల మానసతడావలి జాతిలతోపగూహ మం
దార లతాంతసారముల తావుల తేవలు నించు తావులన్.

చ. ఎలమి విదర్భరాజ సుతనీడల నీడల మల్లికాలతా
వలితమనోజ్ఞఁ డింతుల నవారితవారి కనత్సరోంతరా
విలసి మరుత్కిశోరము లు వీవన వీవ నవోత్సవంబులన్
గలసిమెలంగ శౌరి రతికందళకందళితాంతరంగుఁడై. 180

మత్తేభము.

నిరోష్ఠ్యము ఘనసాహిత్యనిదానదానజితలేఖజ్యాజకంజేననం
దనధారాధర రాజరాజదహిరాట్త్రాకేశ నీహార హా
రనికాయాయతకీర్తికీర్తిత జగత్త్రాణాఖిలాంచద్రసా
యనచారిత్ర రసజ్ఞ సత్ జ్ఞ జన నిత్యశ్రీహితాస్థానకా. 181

క. సురుమాయి బిరుద రాహు
స్ఫురణ మలీమసిత విమత భూవర తేజః
ఖరకరమండల ప్రతిభా
పరిశోభిత నిత్యసహజపాండిత్యనిధీ. 182

క. రుస్తుముఖానతనూభవ
మస్తకబలిపూర్వకాత్త మహితఘన శ్రీ
నిస్తుల సువిదితనిధిసు ని
రస్తైకాంతనిధి రాజరాజైశ్వర్యా! 183

మాలిని.

విభవజితసురేంద్రా విశ్రుతౌదార్యసాంద్రా
కభవ భవసుమేధా కావ్యతత్త్వప్రబోధా
ప్రభుమణి పరివంద్యా పండితౌఘాభినంద్యా
శుభచరితకలాపా సూర్యవంశప్రదీపా. 184

గద్య.

ఇది శ్రీలకవరసుమనోగిరిధామ రామచంద్రచరణార
విందమరందాస్వాదన సమాసాదిత నిరవద్య
సాహితీరసవిభావిత కవితాతిరేక రేకపల్లి
సూర్యనారాయణ తనూభవ సకలవిద్వ
త్కవిజనానుగ్రహ సనాథ సోమ
నాథ ప్రణీతంబయిన రుక్మవతీ
పరిణయాభిధాన మహా
ప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

రుక్మవతీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

శ్రీ భావుక బాహా పరి
శోభిత వసుధోపభోగ సుఖలాలన లీ
లాభినవభావభవ ! సు
ప్రాభవ గోపాలరాయ పార్థివగేయా. 1

వ. అవధరింపుము ప్రద్యుమ్నాభ్యుదయకథాసుధారసప్రసూత మాధుర్యానుస్యూతచేతుండగు సూతుండు శౌనకాద్యఖిల మునివరుల కెఱింగించిన తెఱంగున నప్పాండవకుల మండనుండగు పరీక్షిన్మహీమండలాఖండలునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 2

గీ. అంత నయ్యాదిపురుషు నిజాంశమైన
యాత్మభవతేజ మిల నభివ్యక్తమగుచు
భువన మోహైక లీలావిభూతి మెఱయ
రుక్మిణీకాంత గర్భసంరూఢి నలరె. 3

గీ. తమ్మి మోమువాఁడె తళుకగు నెలరాతి
పలక చెక్కులంత పలచఁబారె
రుచుల తీవె కోర్కె రూఢులు కొనసాగె
శ్యామ కొక్కనెల మసలఁగ నపుడు. 4

క. కనుఁగవ విప్పులలారెచు
జనుఁగవ కొంక వింతతీవి సంధిలె మోమున్
నును తేట మీఱెఁ జెక్కులు
మనసిజముకురాభిరమ్య మహిమ వహించెన్.

క. ఆచనుఁ గవకుఁ బయోధర శ్లేష
వాచకతాయోగ మలర వ్యాప్తంబగు త
త్సూచక చూచుకమేచక
మాచకిత కురంగనయన కందము మీఱెన్.

క. కనకప్రభ గలిగిన సతి
తను వంతటఁ దెల్లమీఱఁ దన్మధ్యమునన్
దనకునికి పొసఁగదని వెడ
లెననన్ రుక్మిణి నడుమున లేమి జనించెన్.

శా. స్వర్యాభనాగనివాసలోకసకల ద్వంద్వాంతరంగస్థలా
విర్భావప్రథితుండు నిండుకొని యవ్వేళ న్విజృంభింప నై
దర్భిగర్భము దోఁచె దివ్యమణి సందర్భాంతరాళస్ఫుర
న్నిర్భావ్యద్యుతి కాంచనాంచిత కరండీ సామ్యసంశోభియై.

ఉ. ప్రొద్దులు నిండినంత పరిపూర్ణ శుభావహభావ భాగ్యభా
స్వద్దిననాథ పూర్వక నవగ్రహమాలిక తేజ మండగా
నద్దివిజాళికల్పక లతాంత నిరంతర వృష్టి నింప న
మ్ముద్దియ బాలుఁగాంచె, నవమోహనరూపకళావిశాలునిన్.

చ. అలజడిసొంది వాడె కుముదాళులు సద్విజరాజసూక్తి వి
చ్చలవిడి నల్లసిల్లె దిగజారెఁదమంబు జగంబునందు శ్రీ
గలిగెను నీరజస్థితికిఁ గాంతి పరంపర మీఱె, రుక్మిణీ
బలరిపు దిక్ప్రసూతనవపంచశరార్క మహోదయంబునన్.

వ. తత్సమయంబున నాస్థాన సత్వరాగచ్ఛన్నానారాజన్య గణ
మణిమయమకుట కటక కేయూరాది భూషణ పరస్పర
సంఘటనోత్కటాత్కార సముద్భట కరటి ఘంటాఘంటికా
క్రేంకారంబులు, నఖిలదిక్తట నిర్ఘోషణ పటుపటహ మర్దళ
ప్రముఖ వాద్యధ్వని సమ్మిళ ద్భేరీభాంకారంబులును, దత్ప్రే
తిశబ్దమిళిత నారాయణ హితఃహిత దేవదుందుభిధ్వానం
బు లనూనంబుగా భూనభోంతరాళంబునన్ భోరుకలిగి
మ్రోయుచుండ, నంభోజదళాక్షుండు పుత్రోత్సవానందరం
బంతరంగంబునం దరంగితంబై యుండఁ గ,వందిమాగధ
విద్వద్బృందంబులతో నమంద చాతురిసందడించెందియుండ
సంకులం బొంద అవసర స్ఫురిత దైవజ్ఞ తానుగుణభాషణం
బుల శ్రుతి తోషణంబులు గావింపందలంచి, 11

సీ. ధర్మభావముచూడఁ దగియుండె నప్పుడు స
ర్వోన్నతి సుమనః ప్రసన్నమగుచు
తనుభావ మజరాగ దతను జగన్మోహ
నాకారమహిమ విఖ్యాతిఁదనరె

స్మరభావమీక్షింప మహిత సత్త్వముమీఱఁ
ప్రతిభా విరతి మనోరంజనంబు
విక్రమ భావంబు విపుల లీలార్జితా
నేకలోకాళి జయాకరంబు

గీ. యిట్లు భావంబులన్నియు నెంచిచూడ
భాతిఁగనుపట్టు లలిత శుభగ్రహంబు
లగుచుఁ గాకున్న నాదినారాయణాంశ
భవత దీపించు ఘనతరభాగ్యమెట్లు ? 12

క. అనవిని సంతోషంబున
గన దంబరదివ్యరత్నకాంచనముఖవ
స్తునికరములు గురియింపుచుఁ
దనిపెను హరి నిఖిల విప్రధన్యుల నెలమిన్. 13

మత్తకోకిల.

అంత నంతిపురంబునందున నంతవాక్పటు చాతురిన్
సంతసించిరి పొంతఁజేరి నిశాంతమధ్యగ రుక్మిణిన్
గాంత కంటివె ? యింతచక్కని కంతువంటి కుమారుని
న్నెంతయెంతుమటంచుఁబల్కుచునింతులందఱు వేడుకన్.

క. జలకము లార్చి బాలున
కలిచికురలు చిక్కులెడల నయ్యెరుగడలన్
బలుకాపిడి బాలింతకు
మెలఁకువలం దెలిపి నిర్గమించినమీఁదన్. 15

శా. ఉద్యద్బాల దివాకరప్రతిముఁబ్రద్యుమ్నాఖ్యునిబ్బాలునిన్
సద్యోజాత శివేక్షణానల శిఖాసంత్యక్త పూర్వాంగుఁడే
తద్యోగాత్తనవీన విగ్రహుఁడు కం దర్పుండె వీఁడంచు దు
ష్టోద్యోగంబునశంబరాఖ్యదనుజుండూహించిమాయాగతిన్.

గీ. పురిటిమంచంబుమీఁద నప్పాప్పఁబోఁడి
యొత్తిగిలి చన్నుఁగుడుపుచునుండి నిదుర
సంధిలఁగఁ గన్నుమోడ్చిన సందుఁజూచి
శిశువుఁ గొనిపోయి జలరాశిఁ జిమ్మివైచి. 17

క. వననిధి బాలునిఁ బడవై
చి నిజమనంబలరఁ బుఱికి సిరి మెఱయఁగ, నే
పునఁ జనియెను దమ యనుచరు
లను మతిత్రోఁగొలువ శంబరాసురుఁడంతన్. 18

క. మనుమని యపుడంభోనిధి
మనుమనిఁ దనవారినడుమ మన్నననిడి ప్రే
మను మనిపె రుక్మిణీ భా
మను మనికితమానసిని మన మలరంగన్. 19

ఉ. అంతట నొక్కమీనమసురారి కుమారుని మారుఁడంచుఁదా
సంతత తద్ధ్వజంబగుటఁ జాతురిమీఱఁ బ్రవర్ధమానసై
జాంతర వృత్తిఁదెల్పెడు క్రియం గబళింపఁ దదీయకుక్షిలో
నెంతయుఁ గోటరంబున నహీనముకైవడి నొప్పుచుండఁగన్.

చ. అదనగు నిప్పుడేఁగిన నటంచుఁ బరస్పర హూయమానులై
గొదగొని గాలముల్ వలలు గొద్దిగఁ జిక్కములుం ధరించి స
మ్మదమునఁ బేర్చి యార్చుచుఁ గ్రమంబునఁ దద్విషయప్రభాషలన్
గదలిరి వెంట వారిధికిఁ గ్రక్కున శంబరవీటి జాలరుల్. 21

క. చనికని మన మలరారఁగ
ఘనతర కల్లోలమాలికల నాలోల
త్కన దనిమిషసంతతి కట
నను మోదింపుచును జొచ్చి రంబుధిలోనన్. 22

సీ. సొరిది వీచీపరంపరలనీదుచు మీన
సంచార సంగతుల్ గాంచి కాంచి
గాటంబుగా నేటి వేఁటంచు మోచేతి
వలలెత్తి యందంద వైచి వైచి
నాపేరు పొంతన మీఁపట్లఁ జేకూడెఁ
బొమ్మంచుఁ గాలాల జిమ్మి చిమ్మి
యొడబడ్డదాని సందడిఁ గొని చేపట్టి
చిక్కంబులను వేగఁ జిక్కి చిక్కి

గీ. వివిధభంగులఁ దెరవుల వేడ్కలలరఁ
జెల్వగు విభేదములఁ బ్రశంసించుకొనుచుఁ
దనివి దీరక లోలోని కొనరఁ జనుచు
నామనిగ మీలవేఁటాడు నప్పు డొకట. 23

క. జాలరి యొక్కఁడు తనఘన
జాలములో నొడఁబుగనిన ఝషకేతన గ
ర్భాలసఝషరాజముఁగని
మేలము పచరించెఁ దనదు మేలములోనన్. 24

చ. బలువగుమోములుం జిరుతపగ్గములున్ వలఁ దేలుకొయ్యలున్
జెలువుగఁ గూర్చి పట్టుకొని సింగపుబొబ్బలు గుబ్బతిల్లఁగా
నెలమిని గట్టుచేర్చి తమి నెంచుచు నందఱు గుంపుగూడు కొం
చలమి యిదేమిరా కనఁగ నచ్చెరువయ్యెడునంచు నేపునన్

క. అబ్బురపు చేఁపదీనిం
గొబ్బున దొరకీయమేలు గూడెడినారో
రబ్బ ! యని శంబరాసురుఁ
డబ్బఁగ బొడగనుపుచేసి రొయ్యన నెదుటన్. 26

క. శంబరుఁడా శంబర చర
ముం బరికరయుక్తముగను మోదముతోఁ బా
కం బొనరించుట కనుపఁగ
నంబుజముఖు లామహానసాంతరసీమన్. 27

గీ. వంట కనుకూలమగుటకై వ్రక్కలిడఁగ
ముత్తియపుఁ జిప్పలోపల ముత్తియంబు
కరణిఁ, గననయ్యె ననిమిష గర్భమునను
బాల భాస్వత్ప్రతీకాశ బాలకుండు. 28

క. రాజాంతఃపురరాజ
ద్రాజానన లిచ్చి రెలమి రతిచేతికి నా
రాజీవగర్భసంభవు
రాజీవదళాయతాక్షు రాజకుమారున్.

క. ఆసమయంబున నారదుఁ
డాసరసీజాయతాక్షి కబ్జాలుని వా
ర్తాసాకల్యముఁ దెలుప వి
కాసమునం బ్రత్యభిజ్ఞగా నిట్లనియెన్.

క. ఫాలాక్షుని నిటలాక్షు
జ్వాలాహుత విగ్రహుండు జనహృజ్జాలో
ద్వేలిత నిజ లీలాగతి
హేళి జగజ్జయముఁగొనుచు నతిచిత్రముగన్.

సీ. బ్రహ్మాదిసురుల నిబ్బరము దబ్బరసేయఁ
జాలు నెవ్వనితమ్మి వాలుడాలు
వరమానినీజనస్వాంతకాఠిన్యముల్
మృదువు గావించునే మేటిధాటి
వాతాంబు పర్ణాశులై తపంబొనరించు
ధన్యు లేవేలుపు దాసజనులు
సరసమానసమూఢసంకల్పతరునకు
మహనీయమూల మేమాన్యచరిత

గీ. మట్టి జగదేకవీరవిహారుఁడైన
మహితతరమూర్తి నీభర్త మన్మథుండె
రుక్మిణీగర్భసంప్రాప్త రూఢిమెఱయ
నభినవస్ఫూర్తి నిబ్బాలుఁడై జనించె. 32

క. తనకీ బాలుని వలనన్
మరణాదని మేర తెలిసి మాయాపరుఁడై
వననిధి నసురుఁడు పడవై
చిన మీనమువలన నీకుఁ జేకొనఁగలిగెన్. 33

గీ. అనుడు నబ్బాల ప్రత్యభిజ్ఞాధిరూఢ
నిజమనోహర భావజస్నేహకలిత
హర్షపులకాంకితాంగయై యలరెఁ దరి జ
లావసేకజ కళికయౌ తీవెకరణి. 34

వ. ఈగతి నారదోపదేశంబున నబ్బాలకు నిజమనోహరుఁగా
నెఱింగి, మును దా మాయావతీసంజ్ఞచేఁ దదాగమన
కాంక్షిణియై యుంటఁ బుత్రార్థినియుంబోలె శంబరానుమతిఁ
బడసి, యబ్బాలునిం బోషింప, నతండు శీఘ్రకాలంబున
నారూఢ యౌవనుండై దైనందినానందకర లీలారస నిష్యం
దంబుల సుందరీజనసుందరబృందంబుల కెందంబు లమం
దంబుగా నందు నందంబున. 35

చ. వదనమునందుఁ జందురుని వారిజముఖ్యశిలీముఖంబులన్
సదయ నిరీక్షణంబులను సంతసమొప్ప వసంతుఁ దత్ప్రకా
సముపవనాంతరంబులను సంగతిఁగూర్చి మనోహరాకృతిన్
మదనుఁడు దేజరిల్లె, రతిమానసవీథిఁ గోర్కె లూరఁగన్.

చ. చిర విరహాగ్ని లీఢమగు చిత్తము చల్లఁదనంబు నొందవే
డ్కరతి సమంచితాత్మకుచకాంచనకుంభయుగంబుదత్ప్రియు
స్సరసినిముంచి పూర్ణరస సంగతిచే నభిషేచనక్రియా
పరత వహించె,నంత నిజభర్తృకృతమ్మావిలస ద్వనస్థలిన్. 37

ఉ. చూపుల కెంతయున్ హృదయసూచనమోహనలీలఁ దెల్పుచో
గోపు లలంకరించి నవకోమల విగ్రహుమారుఁ జేర్పను
ద్దీపిత వృత్తిచే నలితదీయ ముఖేందు మనోజ్ఞతా సుధా
రోపిత నిర్నిమేషగతి రూఢిగ నందె సుపర్వసాత్కృతిన్. 38

సీ. వదనాంబుజంబుపై బ్రాలించు చూడ్కులు
మదమిళిందంబులై మరలకుండఁ
జిరునవ్వు వెన్నెలఁ జేర్చు చకన్నులు
స్థిర చకోరంబులై తిరుగకుండు
లావణ్య సరసి నాలంబించు దృష్టులు
వన్నెయరా కలువలై వాడకుండఁ
బ్రేమ నిధానవరా ప్రియుఁ జెందు వీక్షలు
వరఖంజనంబులై వదలకుండు

గీ. ఇట్టుల చిరవిప్రయుక్తసంఘటితకాంత
మోహకలనాప్తి సూచనోత్సాహమైన
రతికిఁ దమి మించి జనియించె రమణుపైని
ప్రథమదశమైన దృక్సంగ భావ మపుడు. 39

ఉ. అంతట నొక్కనాఁడు వికచాంబుజలోచన మీనకేతనున్
మంతనమన్మిషంబున నమందవిమోహము నిల్పలేక యే
కాంతముఁజేర్చి మానసభవానలశాంతికి వాంఛఁ జెందుచో
స్వాంతమునందుఁ జాల వెఱటంది యతం డవికారవైఖరిన్.

చ. జనని యిదేమి యింత తనుజాతుఁడ నీకని ప్రేమయుంచ కీ
పనికి వశించుటెట్లు దగుఁ బాపముగాదె యటంచుఁ బల్కినన్
విని రతి పల్కె నోభువనవిశ్రుతమోహనతాధురీణ ! నే
జననిని గాను నీవు తనుజాతుఁడవైన క్రమంబు దెల్పుచోన్.

క. అనవుడు నాతనుజాతత
జననివి గాకుంట నీవు చనునే భువిపై
ననిశము "నవినాభావం"
బెనయక యిటులుండ నేర్చునే యొండైనన్. 42

ఉ. నావుడుఁ బల్కె నారతి యనన్యసమానమనోజ్ఞసంపద
న్నీవల మన్మథుండవు జనించితి విట్లు విదర్భరాట్సుతా
పావనగర్భసీమ నినుఁ బాయుచు నీదృగవస్థ నైతి నే
గేవలవృత్తి నీకుఁ బ్రియగేహినినైన రతి న్మనోహరా. 43

సీ. శైలేంద్రతనయపై శూలి మోహితుఁజేయ
దేవతాప్రేరణఁ దేజరిల్లి
యతఁ డసమాధికస్థితి సమాధిగరిష్ఠుఁ
డైనచో విషమాంబ కాఖ్యకరయు
నాత్మైకరూఢి నహంకృతి మీఱంగ
సుమనఃప్రకాండముల్ సొనిపి యతని
ఫాలానలజ్వాల భస్మీకృతుండవై
భువనమనోభవస్ఫూర్తి నెగడ
గీ. నంటి వంత నమాంగళ్య మొందకుండ
మహితతరమూర్తియా సర్వమంగళేశు
కరుణ నేప్యద్భవద్యోగవరమునొంది
ప్రాణవతినైన నంత నయ్యమరవాని. 44

క. లీలాగృహీత విగ్రహుఁ
డాలక్ష్మీరమణుఁ డెలమి యాదవకులమున్
మేలుగనొంది జగత్పరి
పాలకుఁడై యున్న యతని భవ్యాంశమునన్. 45

క. హృద్యతర రూపగరిమన్
బ్రద్యుమ్నుండై విదర్భపతికన్యకయం
దుద్యల్లీల జనించి మ
హోద్యమగతి మెఱయ నిన్ను నొందు నెలంతా. 46

క. అని నా కుపదేశించిన
విని శంబరు నింటనుంటి వీనికి నీచే
హాననము గానుండుట నేఁ
గనుఁగొని భవదాగమంబుఁ గాంక్షించి మదిన్. 47

మ. ఘనమాయాపరుఁ డీదురాత్ముఁడు నినుం గల్లోలినీభర్త క
ష్పనముం జేసిన వారిలోన నొకచోఁ బాఠీనగర్భాంతరం
బున నున్నంత యదృచ్ఛ ధీవరులు సమ్మోదంబునం బట్టి తె
చ్చిననాసొమ్ముగఁ బట్టి లభించితివయశ్శ్రీపూర్ణుఁగాఁ జేసితిన్.

వ. అనిపలికి మాయావతి సకలజగన్మోహనాకారుండైన మనో
హరుని సమరసోత్సాహసాహసునిగా నొనరించి, నిఖిలశత్రు
వినాశినియైన మాయావిద్య నుపదేశించిన, 49

మ. అతఁ డమ్మాయనను గ్రహించి కలితాహంకారుఁడై విగ్రహ
స్థితి సత్త్వప్రభవిష్ణుఁడై సమరజశ్రీకాముఁడై సంభృతో
గ్రతమస్ఫూర్త్యసమానబకుండునయి సంరంభించి రక్షోదయా
హతిసేయన్ బరమాత్ముఁ డయ్యెను బ్రపంచాశ్చర్యకృద్దూ్రిపుఁడై.

ఉ. ఓరి నిశాచరాధమ మహోదధిన న్నడవైచి తింక నిన్
ఘోరరణాబ్ధిలోనఁ బడఁద్రుమ్మెద రమ్మని మమ్మలించి వేఁ
జీరిన శంబరుండు దరి శీఘ్రము యుగ్రగదాగ్రహస్తుఁడై
భూరిసమీరణుం డచలముంబలె మారునెదిర్చి యార్చుచున్.

చ. గదభ్రమియించివైవ నతిగాఢబలాఢ్యగదాగ్రజాత్మజుం
డది గదియంగనీక తునియల్వడఁ గొట్టి దృఢాభిఘాత కృ

ద్భి మురముఁబోలు నాత్మగదఁ ద్రిప్పినిశాచరనాథు వైవఁ వాఁ
డుదిరి మయోపదిష్టకదనోర్జితమర్జయదైత్యమాయలన్.

క. పెళపెళ నార్చుచు దళమగు
ప్రళయాభ్రముఁబోలె మింట బర్వుచు ధారా
మిళమరుశరములు గురిసిన
నలినాక్షుతనూజుఁ డంత నగధీరుండై. 53

మ. అరిమాయాపహసాత్త్వికప్రథితమాయాక్లుప్త జంఝామరు
ద్గురుహోర్వాద విఘూర్ణ దర్ణవ పయోదోద్వ్యోమవీథిజృంభించి,జ
ర్ఝరితాకారవికారుఁగాఁబొడువ నారక్షః ప్రభుండున్ జనో
త్కరదృగ్భీతపిశాచగుహ్యకముఖాకారోరు మాయావిధిన్.

క. వన్నునఁ దనునొప్పించిన
వెన్నునికొమరుండు నిశితవిశిఖావళిచే
నన్నిటిఁబొలియఁగఁ జేసెను
సన్నుత పటుబాహుశౌర్య సంశోభితుఁడై. 55

వ. మఱియు నాశంబరుండు దన శాంబరీమంత్రమహిమ సహా
దహనగగనాద్యనేకవిధమాయావిహార ప్రహారమహోదగ్ర
వృత్తి నెట్టుకొని, తన్నుం జుట్టుముట్టుకొని, బిట్టుదుమం
దొట్టుపడక వెన్నునిపట్టి, దిట్టతనంబునం బట్టి, సపరిఘాదు
లంగొట్టి, తెరల్చుచుఁ గుంపలీనసముద్దండభుజాదండకుండ
లీకృతకోదండనిర్ముక్తప్రచండకాండంబులు మెయినిండించిన,

మ. రణనానావిధవిక్రమక్రమణుఁ డాక్రవ్యాదుఁ డత్యుగ్రవీ
క్షణుఁడై, దర్పమెలర్ప శక్తినపు డక్కందర్పుపై, వేగ భీ

షణరేఖన్నిగిడింప, వాని నడుమన్ సంరంభమేపార వా
రణమందించె నతండు దారుణసముగ్రప్రౌఢబాణాహతిన్.

చ. కినుక నిశాటుఁ డగ్గలికఁ గేల మహాగదఁ బూని డాయ న
వ్వనరుహనేత్రసూతి దవవహ్నిమహోగ్రశిఖాసముజ్జ్వల
ద్ఘన నిశితాసి నయ్యసురుకంఠము ద్రుంప, శిరంబు వ్రాలె, నం
తను దనుజారివృష్టసుమనస్స్థితభృంగసమాభిపాతమై. 58

గీ. శంభరాసురు మాయించి సంభ్రమమున
సంగరాంగణరంగానుషంగినటన
భంగిరచియించు మరుని యుపాంతమునకు
లలితగతి వచ్చె, రతి జయలక్ష్మిఁ బోలె. 59

మ. సతమస్కప్రహరప్రభావలి గళచ్చైతన్యలోకోత్కరా
యత ఘోరాహవరాత్రికాల విరమంబై నంతఁ జెంత న్మహో
ద్ధతదోషాచరమూర్తి వాయ జగమత్యంతంబుగా భాసిలన్
రతియన్ గూరిమి చాయ చెందె నపుడా ప్రద్యుమ్నభాస్వంతునిన్

ఉ. అంతట నవ్వధూమణి లతాంతధనుర్ధరుతోడ వేగ న
త్యంతము నంతరిక్షగతి ద్వారకకుం జనుదేర నెమ్మదిన్
సంతసమంది తా గగనచారిణియై నిజనాథు బాహుయు
గ్మాంతరసీమఁ జేర్చి నగరాభిముఖంబుగ నుద్గమించినన్. 61

మ. రతికాంతాలతికాంత బాణులు వియత్క్రాంతిన్ విజృంభించి, రా
నతివిభ్రామమయానచిత్రగమనం బాశ్చర్యమందింపఁగా
సతతాక్రీడవిమానచారణులు తత్సంభావనార్థాదరు
ల్లతగా నెంచిరి గొంతదూరము ప్రియాలంవాచ్యసన్మానులై.

శా. కాంచెన్ స్వాంచిత శంబరుండు సమనఃకాండుం డహోవిస్ఫుర
త్సంచైతన్యమహౌషధీప్రతతిమత్ క్ష్మాభృద్విభాస్వత్సతీ
సంచారాస్పద దివ్యచిత్రగృహరాజశ్రేణికాకంఠ భా
గాంచత్కాంచనరత్నతోరణ సముద్యద్ద్వారక న్ద్వారకన్.

క. కని సతితో ననిమిషకే
తనుఁడనఁ గనుఁగొంటె బాలతారకపథముం
ఁటిన చణసౌధాగ్రస్ఫుర
దనుద్ధృతగాంగేయ కుంభహరిపురలక్ష్మిన్. 64

ఉ. కేళినిఁజూచితే పురి నికేతన జాతహిరణ్మయాంశు కో
చ్చాలన తాళతళ్యములు సంగతసౌఖములై తగె న్సము
న్మీలితలోకుఁ గృష్ణఘనునిం గని యాత్మపరిగ్రహార్థ ము
ద్వేల విలాసత న్మెఱయు తీగమెఱుంగులభంగి రంగుగన్.

క. అనికొనియాడుచు మదనుం
డనుపమగతి సభమువలన హరిపురమునకున్
గనుఁగొను వారికనుంగవ
కనుమోదం బొదవ డిగియె నంగనతోడన్. 66

సీ. జగతీ దిదృక్షావశంబునఁ జనుదెంచు
గిరిజాసహాయుఁడౌ గిరిశుఁ డొకొ
అమరసంపదలెల్ల నలరించు హరిఁగొల్వ
శచితోడ నేతెంచు శక్రుఁడొకొ
తనరాక కుప్పొంగు వనరాశిఁ గనవచ్చు
రోహిణీసహిత హిమరోచియొకొ

తనలీల హారికిని దగఁ దెల్పు మొఱఁదాల్చి
రతితోడ నేతెంచు నతనుఁడో కా

గీ. అనుచు నిజరూప దర్శనోద్యద్వికల్ప
కలితులై పౌరజనము లుత్కలికఁ జెంద
నాత్మతనుకాంతి నభమెల్ల నలముకొనఁగ
వెలఁదితోడుత మదనుఁ డవ్వేళ నలరె. 67

మ. ఉదయద్భానుమరీచికాప్రచయ సద్యోభిన్నపద్మోదరా
స్పదమాధ్వీరససంగసన్మధుకరీపారంపరీ విస్ఫుర
న్మదనాస్యంబుమనోజ్ఞ తాలహరి నిర్మగ్నాచలద్వీక్షణా
ల్మదనాగాధిపయానలందఱు మది న్మందేతరానందలై.

క. మునుపటి మన్మథుఁడనుచును
వినుటయె మనమెన్నఁడైన వీక్షించుట లే
దనుపమగతి నతఁ డితఁడై
మొనయక మఱిగలరె సాటి ముల్లోకములన్. 69

క. అనుచును నిజలావణ్య ర
సనిరంతరవీచికలనసంభ్రమయుతద
ర్శనలై మనమున నివ్వెర
దనరఁ గనుంగొనఁగ నపుడు తద్దయు వేడ్కన్. 70

క. తొలకరిమెఱుఁగును బాయని
జలదము చందాన మరుఁడు సతితోడ సిరిన్
గలకలనగు కలకంఠులు
గలరతనపులోనిమేడకడ కరుదెంచెన్. 71

మ. కనదంతఃపుర నీరజాక్షు లెలమిన్ గాంతాసమేతంబుగా
జనుదేర న్నవమన్మథుండయిన యాచంద్రాననుంజూచి, ప
ద్మనజాక్షుం డని నెమ్మదిన్ లలితభావంబొప్పఁగా వేడ్క
య్యానదందందనడాఁగుచు న్వెఱఁగుపాటందన్విభావింపుచున్.

క. హరి యగునందురు కొందఱు
హరిగాఁడన లక్షణంబు లరయుచుఁ గనఁగొం
దరు కొందఱు పడతుక ల
చ్చెరువొందుచు నపుడు మరుని చెలువంబునకున్. 7

చ. కనుఁగవ చెంగలింప నతికౌతుకలీలఁ దదీయవైఖరిన్
గని, హరిచందమన్యులకుఁ గల్గఁగ నేరదు, వీనియందము
న్గన, హరియే యగున్ హరికి నందనుఁడై తగుఁగాని వేఱొక
డనఁదగ దంచురుక్మిణియునద్భుతమున్ బ్రమదంబునొందుచున్.

మ. తనయుం బాసిన నాఁటనుండి యెకవార్తాలేశమింతైన లే
దనయంబు న్మదిఁ గుందఁజేసె విధియాహా వాని లావణ్యరే
ఖ నిరూపింపఁగ నెందుఁ గాన నయితిం గన్పట్టు నీధన్యసం
దునితం డెవ్వఁడొకో యటంచుమది జెందున్సంశయం బెంతయున్.

క. హరియును దా నందఱివలె
నరుదందుచు నెఱుఁగనట్టు లభినవ మదను
న్నిరుపమలీలాసదనుం
దరహాసిత స్మేరవదనుఁ దార్కొన నంతన్. 76

ఉ. నారదమౌనివచ్చి వదనంబున సుందర మందహాస మిం
పారఁ గళానిధిన్ రతిసహాయుని మన్మథుఁగాంచు రుక్మిణీ

పారసగంధికిన్ హరికి జన్మము శంబరకృత్య మాదిగాఁ
జారుతరోక్తులన్ దెలుప సమ్మద బాష్పము లంకురింపఁగన్.

చ. కొమరునిఁగాఁగిలించుకొని కూరిమిరుక్మిణి యాత్మవిగ్రహో
పమమహనీయమూర్తియుఁగృపావనమైతగుముద్దుఁగోడలిన్
సముచితలీల లాలనము సంగఁ బ్రియంబొనరించెఁ దేవకీ
ప్రముఖసరోజనేత్రలు నపారముదంబున గారవింపఁగన్.

గీ. అడుగుఁదమ్ములపై వ్రాలు నాత్మభవుని
గాఁగిటను జేర్చెఁ గృష్ణుఁ డుత్కంఠమీఱఁ
జారుసాకారమహిమవిస్తార కలన
నాత్మసారూప్యముద్వేలమై చెలంగ. 79

సీ. బలరామ సాత్యకి ప్రముఖ యాదవవీరు
లత్యాదరస్ఫూర్తి నలరఁ జేయ
సాంబాది సోదరులం బరమప్రీతి
గౌరవంబేపార గారవింప
పౌరాంగనాహస్త పారసవిక్షిప్త
మౌక్తికాక్షతము లాసక్తిఁ గొనుచు
నారదముఖమౌని నాయకాశీర్వాద
సందోహములకు నానంద మొంది

గీ. నందనందన నందనుండిందు రత్న
మందిరామంద సుందరీబృంద మిళిత
మగుచు విలసిల్లు జననిశుద్ధాంతకలిత
జలజసదనా నివాసంబు సంశ్రయింప. 80

క. కొడుకుంగని యుప్పొంగుచు
నెడతెగని ప్రమోదవార్ధి నీఁదుచు సిరులన్
దడఁబడుచునుండె రుక్మిణి
పడఁతులు తను నభినుతింప భాగ్యోన్నతయై.

గీ. తల్లిదండ్రుల యుల్లములే చల్లఁదనముఁ
జెంది యానందకందళాశ్రితము లగుచు
రంజిలఁగ లోకమహితాభిరామలీలఁ
బెంపు ఘటిలుంపఁ బ్రద్యుమ్నుఁ డింపుదనరె.

క. సిరియే రుక్మిణి యగునఁట
సిరిమెఱయఁగ మున్న దనరు చిత్తజుఁడే యా
కరణి స్ప్రద్యుమ్నుండఁట
తరమే నుతియింప వారి ధన్యత లవనిన్.

క. అన విని మునిరాట్కులమణిఁ
గని మన మలరారఁ బల్కెఁ గమలాక్షతనూ
జునిచరితామృతధారలఁ
దనియఁగఁ గ్రోలంగఁదలఁచి ధరణిపుఁడెలమిన్. 8

మ. మునినాథా మున విన్నవెన్నని కథల్మత్తాసరస్ఫూర్తిరీ
తిని నామానసమేమఁ గన్గొనుచు నుద్దీపింప నీసత్కృప
న్వనజాతాక్షవరాత్మభూచరితము ల్వర్ణింపఁగా నంతక
న్నను చిత్రంబగు వానిసత్కథ లుపన్యాసంబు సేయంగదే.

మ. అన నావ్యాసతనూభవుం డధిపలోకైక ప్రభావస్ఫుర
ద్ఘనత న్మౌనమణిం దలంచి తనరు న్వైదర్భ క్షితీశాగ్రణీ
తనయ న్రుక్మవతిం ద్రిలోకనుతసౌందర్యన్ గుణాంభోనిధిన్
జనమధ్యామణిఁ దత్స్వయంవరమహోత్సాహంబున న్గైకొనెన్.

క. అన విని నృపుఁ డమ్మునిఁ గని
మునుఁ గృష్ణునిచేతఁ బన్నములఁ బడి యపుడా
తనయుం డత్తనయుని కతఁ
డొనరఁగ నేరీతి నొసఁగెనో యన వేడ్కన్. 87

క. తన తనయకుఁ దగుపురుషుం
డని నిజసోదరికిఁ బ్రీతియగునట్టులుగా
వినుఁ బెండ్లిచేసెనన న
య్యనఘుఁడు తద్విధము తెలియ నడుగుటయంతన్. 88

మ. సతతాప్తావనదక్షదక్షరిపుతేజస్సార సారస్యభా
వితసౌహార్ద్రికపీంద్రపీంద్ర విజయావిర్భావ భావోద్భవ
ప్రతిమాకార విహార హారగుణ ధుర్యప్రౌఢ ప్రౌఢ క్షమాం
చితబాహాంతరధీర ధీర జనలక్ష్మీ కృష్ణమహానుగ్రహా. 89

క. కంజాతనయన భక్తిస
మంజస నిజహృదయ కంజయాహవభేరీ
మంజుల జయజయజయరవ
భంజితమాద్యద్విజీర బలహృత్పుంజా. 90

క. సమదముజాయతుఖానజ
నిమథన యజ సారకవిమణీనుత నానా
నమచమిత రాజలీలా
సమశర కారుణ్యరుచిర సరసకటాక్షా.

వనమయూరము.

సారఘనసారసిత సారససితా నీ
హార శర సౌర కరి హార దరి వాణీ
తారక శతార శశి తార శివమూర్తీ
క్షీరనిధి హీర హరి సీర కర కీర్తీ.

గద్య.

ఇది శ్రీ లకవరసుమనోగిరిధామ రామచంద్రచరణార
విందమరందాస్వాదన సమాసాదిత నిరవద్య
సాహితీరసవిభావిత కవితాతిరేక రేకపల్లి
సూర్యనారాయణ తనూభవ నిఖిలవిద్వ
త్కవిజనానుగ్రహ సనాథ సోమ
నాథ ప్రణీతంబయిన రుక్మవతీ
పరిణయాభిధాన మహా
ప్రబంధంబునందుఁ
ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

రుక్మవతీపరిణయము.

తృతీయాశ్వాసము.

శ్రీయుత వత్సాంక సమను
మేయ శ్రీరమణ భావమిహిలాన్వయ భూ
పాయిత గోపాలమహా
రాయ జయ శ్రీరిరంస రాజవతంసా. 1

అవధరింపు మజ్జలజాక్షిసూతి కథాసుధారస ప్రసూతమాధుర్యానుస్యూతచేతుండగు సూతుండు, శౌనకాద్యఖిల మునివరుల కెఱింగించిన తెఱంగునఁ బాండవకులమండనుండగు పరీక్షిన్మహీమండలాఖండలునకు శుకయోగీంద్రుం డిట్లనియె.

శ్రీరాజమణిసౌధపారామితోత్సేధ
తారాచలభ్రాంతి కారకంబు
హేలామిళచ్చంద్ర శాలావినిస్తంద్ర
లీలావతీసాంద్ర లాలితంబు
నాగావళీదాన భోగాళిసీతాన
గాగాయనీగాన రాగదంబు
భాసమానామరాభ్యాస నాసాఘ్రేయ
వాసనాగురుధూప వాసితంబు

గీ. నగుచు వలనగు జిగిఁగను సొగసుపనులఁ
దగిన మగరాలమేడ నెమ్మొగముచాయ
నిగనిగలసీన నగరింపు నగరిసిరుల
వగలనగునట్టి కుండిననగరి దనరు.

సీ. బలభేదిపీటిని బరిహాసింపకయున్నె
ప్రబలసంసేవ్య యీభవ్యనగరి
యగజాధిపతి యేలు నగరి మీఱకయున్నె
బహుగజావాస మీపట్టణంబు
అలకుబేరుండేలు నలకఁ గేరకయున్నె
రమణీయరాజ్ఞ యిరాజధాని
జడధీశుఁడు వసించు విడిది నవ్వకయున్నె
వరసుధీసహిత యీపురవరంబు

గీ. విబుధసముదాయ కామధుగ్వితతసతత
భూనుతైశ్వర్య సన్నిధానానవద్య
నూత్నవరత్న ఘటనామనోజ్ఞదివ్య
భవనవరమాన్య విభవసంభవన వరమ.

ఉ. ఆపురదివ్యసౌధ నికరాంచితకాంచన పుత్త్రిక ల్కర
స్థాపిత రాజరత్న కలశంబులచే ననిశంబు తత్పుర
స్త్రీ పరిశోభిరూపముల రీతికినోడి, జలాహృతిక్రియా
వ్యాపృతిఁదాల్చియున్నయమరాంగనలచ్చటనుంటఁదెల్పెడున్

మహాస్రగ్ధర.

పరిఘాంభఃపూరమందుఁన్ బలిసదనమునన్ బర్వినిండన్ ఫణీంద్రుం
డురుభీత్యాక్రాంతుఁడై పై కురక వెడలి తానుర్విఁదత్పట్టణోద్య
ద్వరణవ్యాజంబుచేతన్ వలయముగదదత్యంతవిస్తారశృంగో
త్కరలీలందత్ఫణవ్రాతము వెలయుదివిందాఁకిలోకాద్భుతంబై.

మ. నవశిక్షాధ్యయనప్రభావమతిమన్నాళీకభూసంతతుల్
నవఖండక్షితిపాలనైకసముదీర్ణక్షత్రియాధీశ్వరుల్
నవరత్నౌఘవిభావనాప్రథితధన్యప్రాభవార్యేశ్వరుల్
నవధాన్యాకరశూద్రులుంబొలుతురౌన్నత్యంబుచేసప్పురిన్.

సీ. ఒకరు కువలయ రక్షోద్యోగులైన నొ
కర్కరు చక్రపోషణకరమనీషు
లొకరు సద్ద్విజరాజు నుచ్ఛయం బొదింప
నొకరు సూర్యాహితప్రకట తేజు
లొకరు సశ్యాములై యుల్లాస మొందిన
నొకరు పద్మినులతో నొప్పుగాంతు
రొకరు విగ్రహలక్షణ కలనఁగాంచిన
నొకరు తేజస్ఫూర్జ దుదయశాలు
గీ. లొకరి కొకరెంచఁగ ససహాయులును విక్ర
మప్రకాశకులగుచు సమానదివ్య
గోత్రసుకృత ప్రదక్షిణకుశలు లగుచుఁ
దనరుచుందురు రాజమార్గాంశు లచట.

సీ. శ్రీమంతుఁ డొకఁడు మున్ జెన్నొందు నటువంటి
శ్రీమంతు లెందఱీధామమునను
జతురాస్యుఁ డొక్కఁడున్నతి మీఱు మున్నట్టి
చతురాస్యు లెందఱీసరసనగరి
సర్వజ్ఞుఁ డొకఁడు మున్గర్వించునటువంటి
సర్వజ్ఞు లెందఱిచ్చట గణింప
జిష్ణుఁ డొక్కఁడు మున్నుచింతింపనట్టి జి
ష్ణులుచూడ నెందఱీలలితపురి న

గీ. టంచుజను లెన్న లోకవిఖ్యాతి మెఱసి
నిగ్రహానుగ్రహకళాసమగ్రులగుచు
నసమవిభవంబుగలిగి దివ్యాంగులైన
పురుషవరు లుందు రందు నైపుణము దనర.

సీ. గంభీరవేదిలక్షణ లక్షితోదగ్ర
గంధదంతావళోత్కరయుతంబు
ఘనతరారట్టజ గాంధారసంభవ
గంధర్వసంపత్ప్ర బంధురంబు
అతిమహారథసంజ్ఞి కారూఢకీర్తి వి
ద్యోతితరథ సమూహాన్వితంబు
దోర్వీరమల్లాది దుర్వాదబిరుద స
మంకిత భటవరాళి సంకులంబు

క. నగుచు చతురంగయుత సముద్యత్ప్రతాప
దీపితాటోపపరదురవాప మగుచు
విగ్రహస్థైర్యకలనచే విపులమైన
సేనగలదానగరి ననంఖ్యానయగుచు. 10

ఉ. ఎవ్వరె మంజురుల్ చెణకి రెవ్వరె యీచిగురొత్తిరేలతన్
జవ్వని తెల్పుమంచు నవసంగమలక్షణతత్పరోక్తులన్
నవ్వుచుఁ గంతునాటక కనత్కనకప్రతిమోపమానలై
పువ్వులతోఁటలందు ననఁబోండ్లురసంబు ఘటింతు రప్పురిన్.

సీ. (నిరోష్ఠ్యము) లతికాంత సారసంతతిఖేల దళిజాల
కలనాదగీతికా కలనఁగాంచి
సతత రాజసగంధ సంగతానిల లస
త్సంచార లీల లాసక్తిఁజెంది
కిసలయ శకలాతి రసకషాయిత కంఠ
కలకంఠకీర్తన ఘ్నతఁజెంది
సహకార సారజ్ఞ సకల కీరాధిష్ఠి
తాశేష శాఖల నలరఁజేసి

గీ. రసిక జనచిత్త రంజనాశ్రయ చరిత్ర
లలితతర చైత్రనేత తాలలి నెలంగ
రాజనగరాంతి కాంత నిరంతరాళ
సంత తాచ్ఛాయ ధరణిజాస్థాని దనరె. 12

సీ. ఘనసార గంధసారనవాగరుూద్భూత
రమ్య దీపావళీ ధూమ్యగాఁగ
నిరవద్య లావణ్య నిజగాత్రలసనముల్
సురుచిర వైద్యుత జ్యోతిగాఁగ
లలిత సంగీతకళాజాత సితమణి
వ్రాతరస శ్రుతుల్ వారిగాఁగ
లాస్యక్రియాభేద లంచిత శ్రమభవ
శ్వాసంబులును ప్రభంజనముగాఁగ

గీ. మురజ వరజాత నిర్ఘోషములును గర్జ
నములుగాఁగను బుధసతీసమితి యాత్మ
లలిత సౌధంబు మేఘమండలముఁ జేయ
సరస హృదయానురాగసస్యంబు లలర.

క. తరణి వహించును దత్పుర
సరసిజమణి శిశిర కిరణశాలా శిఖరో
పరిఖచిత కనక కలశ
స్ఫురణల ఖద్యోతమాత్ర సురుచిరలీలన్.

క. నవమాసతతాంచిత యగు
నవనీసతి రత్నగర్భమై కనియెనొ నా
నవరత్నౌఘము లప్పురి
నవిరళతను విపణులందు వ్యాప్తములయ్యెన్.

క. కనుఁగొన నిదిగల దదితే
దని తెలుపఁగదరమె ? తుది ననంగునకైనన్
గొనఁగలిగినఁ గల వప్పురి
ననుపమ లావణ్యరసము లంగడులందున్. 16

మ. దివివారందరుగూడి క్షీరనిధి మర్దింపంగఁ గాన్పించు న
న్నవలాలచ్చరలాట యోగ్యసమ భిన్నావాప్తి లేదంచు న
బ్బువిలావణ్య నిధిన్ మథింపఁగసముద్భూతంబులై తత్ప్రథన్
నవలావణ్య సరస్సులై తగెఁబురిన్ వారాంగనావారముల్.

క. ఘటికలు దెలుపును బురినె
ప్పటికిని మణిహాటకాగ్ర భాగాంబరలి
డ్ఘటికారవ శాలాంతర
ఘటిత విటంకావలంబి ఘంటారవముల్. 18

క. ధరణీ మండల మండన
కరుఁడగు తత్కుండినాఖ్య ఘనపురమునకున్
బరిపాలకుఁడగు భీష్మక
నరపతి దగ వైరి సార్థనామకుఁడగుచున్. 19

గీ. ఆధరాధీశు నాత్మజులందు నగ్ర
గణ్యుఁడగు రుక్మి మనుజవరేణ్యుఁడలరు
నాత్మ మణిపాద పీఠశాణావలీఢ
రాజకాంచన కోటీర రాజియగుచు. 20

క. ఆరాజవంశ భూషణుఁ
డారూఢాఖిల సమీహితార్థుండగుచున్
గూరిమి మెఱయఁగఁ గలకాం
తారత్న సుఖోపభోగతత్పరుఁడగుచున్.

గీ. కనియె నారాజదేవేంద్రుఁ డనుపమాన
ధన్యగుణగణ్యలావణ్య మాన్యయైన
"రుక్మవతి"యను కన్యను రూఢిదనర
కమల సద్దుగ్ధ వారాశి గాంచినట్లు.

గీ. అమిత సౌందర్యరేఖా సమగ్రలీలఁ
బొలుచు నాకన్య సంతత స్ఫురణరత్న
దీపనరీతి రుక్మిపార్థివవరేణ్యు
భవనమెల్లను దీపింపఁ బ్రభఁదలిర్చె.

క. వెన్నెలల నలరు కళలుగ
మిన్నలవగు చంద్రరేఖ మెఱసిన కరణిన్
గన్నియ లావణ్య కళల
మిన్నల నానాఁటికింపు మీఱుచునుండెన్. 2

ఉ. బంగరుబొంగరాల నవపద్మ మణీమయ పుత్రికావళిన్
సంగతిఁదోటి బాలికలు సంఖ్యలు దెల్పఁగ బాల్యకేళుల
న్రంగలరారు రుక్మిజననాథ తనూభవ యందొకింత భా
తింగనుపట్టె యౌవనపుఁ దీరువు దెల్పెడు వింతనైఖరుల్. 53

చ. పలుకుల ముద్దులున్మధుర భావము చూపుల తేటలంముఁ గ్రొం
దళుకు ముఖాంబుజప్రభల నవ్యమనోజ్ఞత మేనిచాయలన్
జిలిబిలి సోయగంబునయి చెన్నువహింపుచు నంతనంత నా
కలికికిఁ దోఁచె యౌవన వికాసము శైశవలీలలందునన్. 26

గీ. సరసతరవిద్యలన్ని సద్గురునివలన
విమలమతి నేర్చి యబ్బాల విదుషియగుచుఁ
రమ్యలీలల మదనాంతరంగగురుని
వలన నేర్చుచుఁ దరుణి గావచ్చె నంత. 27

గీ. ఉదయరాగంబు నొయ్యన నోసరించి
లలితతర సుధాకిరణ జాలంబునొంది
యలరు శీతాంశుమూర్తి నా నలరుఁబోఁడి
బాల్యమెడలించి యౌవన పటిమఁ దనరె 28

సీ. అలి నీలమణి జాలముల నేలఁగలలీల
దగెసింతి కచకాంతి నిగనిగలకు
మరుతూఁపు గమిరూపు సిరులూఁపు నునుగోపు
గలిగె బాలిక వాలుఁగన్నుఁగవకు
విరిబంతులకువంతు విడిపింతు ననునంతు
గొననబ్బెఁ జెలిగబ్బిగుబ్బలకును
సిరిమీఱు నలమారు తరవారి మురితీరు
చేరె నారీమణి యారునకును

ఆ. వె. మిన్నుఁ బొన్నపువ్వు దిన్నెలు ననఁటులు
శరధియుగళి సరసిజములు దెగడి
తెఱవ నడుమునాభి పిఱుఁదులు తొడలు జం
ఘలు పదములు సోయగములఁదనరె. 29

క. జననీజనకుల హృదయం
బున కనుమోదము ఘటించు ముగ్ధల నా జ
వ్వని యౌవన కళల మనసి
జనిశితశస్త్రంబుమాడ్కి- చాయలనలరెన్. 30

క. ఈరీతిలలిత గతులను
నారీతిలకంబు యౌవనమునిండ మెఱుఁ
గారుచుఁ దండ్రికి నిజఘన
నార గుణామోదకలన సంతసమిడియెన్. 31

గీ. భవ్యతరకీర్తి రుక్మిభూపతియు నంత
రమ్యగుణధన్య కన్యకారత్నమునకు
వరసువర్ణానుఘటన సుందరతఁగూర్చు
నాత్మఁదలఁచుచునున్న నయ్యవసరమున. 32

మ. వరమాయాబల శౌర్యసారముల గర్వగ్రస్తుఁడౌ శంబరా
సురునిన్ సంగరకేళిఁ ద్రుంచి దివిజస్తోమంబు మోదింపఁగాఁ
బురికేతెంచి వినోదలీలల సిరిన్ బొల్పారు ప్రద్యుమ్ను వా
ర్తరహింబంధుపురోహితాదులు ప్రమోదంబొప్పఁగాఁదెల్పఁగన్

చ. జనకునితోడఁ దన్మహిమ సంగతిఁ దెల్పు, జనాళి నెల్లఁదా
నెనరు దలిర్పరాఁ బిలిచి నెచ్చెలిచే నడిగించి వేడుకన్
మనమునఁ దృప్తి దీరక యమంద తదీయ విలాసవైఖరుల్
వినుచు నిజాత్మ రుక్మవతి వీక్షణ తత్పరచిత్తవృత్తియై. 34

చ. మదనుని సాటివారు సురమానుషలోకములందు రూపసం
పదలను లేరఁటందు రతిభాగ్యవతీమణియైన రుక్మిణీ
మదవతి కిన్నుతుండనఁగ మానితదివ్యమనోజ్ఞలీలఁ బెం
పొదవెను వానికిన్నను సమున్నతి నవ్విధి గూర్చునేమొకో!

చ. మహినుపమానమై యనుప మానతఁగైకొను వానినివ్వయో
రుహజనిగూర్పఁడేమొ ? రతి రూపవతీ రమణీయలీలలన్
విహరణశీలుఁడై యతఁడు వేడుకఁగైకొనఁడేమొ? నన్ను మ
ద్విహితములైన పూర్వజనివిస్తృతపుణ్యములెట్టులుండునో.

వ. ఇవ్విధంబున నవ్విదర్భరత్నగర్భకాంతు కన్యకారత్నం బంత
రంగంబునను తరంగితప్రేమరసంబునశంబరహారుని నిజమనో
హారునిగాఁ గాంక్షించి తద్రూప విలాస సంపచ్చరితంబులు
కర్ణామృతంబులుగా నాకర్ణింపుచుఁ దదాయత్త చిత్తయై
యుండెనంత. 37

చ. చెలియలిపెంపు మేనయలు సేమము నామహనీయమూర్తియా
జలరుహనేత్రు వైభవము సమ్మతిఁ జారులు వేడ్కఁ దెల్పఁగా
నెలమి నిజాప్తబాంధవ మహీసుర వర్గముతోడ రుక్మి భూ
వలయ దురంధరుండు విని భాసిలె సంమదవార్ధిఁ దేలుచున్

క. తనయభ్యుదయముఁ దెలుపఁగఁ
బనివిని వచ్చిన నిజాప్తబాంధవ తతిచే
విని ప్రద్యుమ్నుఁడు రుక్మవ
తినిగ్గైకొన నాత్మఁదలఁచె ధీరత మెఱయన్.

చ. అటఁజనివచ్చునాత్మహితులందుఁబురోహితపుత్రునొక్కనిన్
బటువచనప్రభాప్రతిభావిభవోజ్జ్వలునిఁ సుహృత్త్వసం
ఘటన గుణజ్ఞుని న్గని వికాస విభాసి ముఖారవిందుఁడై
స్ఫుటతరమైన రుక్మవతి సోయగము ల్విసఁ గోరి వేడుకన్. 40

క. ఏమీ యచ్చటి వార్తలు
భూమీసుర యవ్విదర్భ భూపతిరుచిర
క్షేమములెల్లను సుగుణో
ద్దామత నెఱిఁగింపుమనిన ధరణీసురుఁడున్. 41

ఉ. కొంచక వారివార్త లొకకొన్ని వినోదముగాఁగఁ దెల్పి యా
కాంచన గర్భవంశమణి కౌతుకమొప్పఁగ శంబరారితో
నించుక మందహాస ముదయింపఁగ రుక్మవతీమనోజ్ఞ శో
భాంచిత వైఖరుల్మది శుభావహలీల ఘటిల్ల నిట్లనెన్. 42

ఉ. ఓమహనీయ దివ్యమహిమోజ్జ్వల రాజవరేణ్యుఁడైన మీ
మామకు రుక్మిభూపతికి మాన్యతరాకృతి ధన్యమైన క
న్యామణిగల్గె, రుక్మవతి నా ననురూప లసత్సమాఖ్యయై
యేమని చెప్పవచ్చుఁ దరలేక్షణరూపవిలాససంపదల్.

ఉ. తామర చూలి హేమము సుధారసయుక్తి మనోభవప్రతా
పామిత వహ్నికీలల సమగ్రపుటం బొనరించి మార్దవ
శ్రీ మహిమాప్తి నాసతి సృజింపఁగఁబోలును గాక కల్గునే
యామహనీయ కోమలతరంగ విభావిభవాతిరేకముల్. 44

సీ. జలజాస్య తనుకాంతి చపలాకృతి విలాస
మది యిందుముఖి చూపులందుఁగలదు
నవమోహనాంగి నెన్నడుము వింటిమొయార
మది నాతి కన్బొమలందుఁగలదు
నలినాక్షి భాసమాన కచమ్రభను గతి
యది బాల పాదములందుఁ గలదు
కలికి చన్దోయి యుజ్జ్వల దరి సౌందర్య
మదికన్నె నతనాభియందుఁ గలదు

తే. గీ. బాల కటిచక్రముకలసల్లీల నమరు
నచల సద్వృత్తి నది చెలియురుతఁ గలదు
నెలఁత సొబగెల్ల వెలయించె జలజభవుఁడు
సరస లావణ్య సమగాత్ర సౌష్ఠవమున. 45

చ. అరయఁగఁ బద్మరాగమణులందునఁ బల్లవమార్దవంబు నా
సరసిజ రాగరత్నరుచి సంగతి యాచిగురాకులందుఁ జా
తుని విధి గూర్చినప్పటికిఁ దోయరుహాస్యపదద్వయంబు తా
నని పరికింప నీను విలసద్గతి గంధనిబంధనంబునన్. 46

గీ. అతను జీవనమొరులిడ నలరుటెంత
తగ నతనుజీవనప్రదంబగుట ఘనమ
టంచు వరశాలి గర్భంబు లట్లుగాఁగఁ
దలఁచి యాయింతి జంఘికాకలనఁ దనరు. 47

చ. సకల జగజ్జయాఢ్య జలజాత శరోన్మద భద్ర దంతిహ
స్తకళ ధరించు నాచెలువ చారుతరోరు యుగంబుతోడఁబో
లిక గన నేరమంచుఁ గదళీతరుకాండము లవ్వనిన్ సదా
దక పరిపూరితోద్ధరతఁ దాఁ ఘనవృత్తి భజించు నెంతయున్.

గీ. అతివ యభివృత్త కటిభావ మవనిచక్ర
మగునొ, కాదొ, యనెడు సంశయం బదేల?
మది వితర్కింప నామీఁది మధ్యసీమ
దగ నభంబైన యదియె బోధకముగాదె. 49

మ. పులినంబెంత నదీతలంబునఁ దపస్స్ఫూర్తిన్ విజృంభించినన్
జలసంసర్గము చేత నంతమున కార్శ్యంబందుగాకిట్టి సం
వలితోద్యద్వళి వీచికాలలిత లావణ్యస్ఫురన్నిర్ఝరా
కలితంబై ఘనమైన యింతి జఘనాకారంబు చేకూరునే. 50

క. దరదళదరవిందమె యా
తరుణీమణి నిమ్న నాభి తద్గత నిర్య
త్సరసమధువ్రత రాజియె
సిరిమెఱయఁగ మెఱుఁగు మీఱు చెలి నూగారున్. 51

క. చెంబులు కుధరంబులుగా
నంబుజభవుఁ డీడుపఱిచి యతివకుచంబుల్
గుంభించె ననఁగ నీకుధ
రంబుల దూరస్థ బర్బరంబులు సరియే. 52

క. చెలియ సమున్నతకుచయుగ
మలరెను యౌవనవనాంతరాంచితవీథిన్
నెలకొని వేఁటాడెడు న
వ్వలతేనికి బెదరుజక్కవల కవయనఁగన్. 53

గీ. అమర కాసారబిసముల నతివబాహు
మూల లావణ్యసరసాలవాలసీమ
భుజలతలుగాఁగ, విధినాటబోలుగాక
తుదల కరహేమ బిసరుహాభ్యుదయమెట్లు ? 54

క. కనఁ దనకుఁ దరాభిఖ్యయు
ననయము సతిమెడకు సుందరాభిఖ్యయు గ
ల్గిన వలమురిచిన్నె పె
ద్దనయెననీ సమ్ముఖములఁ దద్దయు మొరయన్. 55

క. మణియనఁగా నుదయద్దిన
మణిబింబమనంగ నద్య్యమణిబింబమె కా
కణుమధ్యమోవి కెనయే
మణిబింబము లేక దేశమాత్రాభిఖ్యన్. 56

సీ. సకియపల్కులతోడ సారస్య మొనరింప
నోపక మకరంద మోడిపోయెఁ
గలికి వాఙ్మాధుర్య కలనఁ బూనఁగలేక
విమలామృతంబు వెల్వెల్లనయ్యెఁ
బోఁటిమాటల తేటఁ బోలుపుగా నెఱపంగ
లేక యిక్షురసంబు కాఁకపడియె
రమణిమృదూక్తి సారంబునొందఁగలేక
చులకనై శర్కరచూర్ణమయ్యె
ఆ. వె. మధువునూఱడింప సుధకుఁ దెల్విఘటింపఁ
బానకంబు లీయమైనయట్టు
లలమెఁ బంచదారతులఁగూర్పఁ జాలున
ప్పద్మగంధి సరసభాషణములు. 57

మ. సుగుణత్వంబున సౌమనస్యమున సంశోభిల్లి వైరించినన్
నగరే మిమ్ములనంచు కంతుఁడనఁగాంతాభ్రూయుగవ్యాజధ
ర్మగతిన్ భాసిలువీక్షణాఖ్య మధుపవ్రాతంబుతో సంధికిన్
దగనేతెంచిన చంపకం బనఁదగెన్ నారీమణీ నాసయున్.

సీ. తారకాపరమాంచితస్ఫూర్తిఁ జెలువొందె
లలితంపు నీలోత్పలంబులొక్కొ
సరసప్రచార చాతురిమీఱఁ దళుకొత్తె
నరయంగ మీలె యిట్లలరెనొక్కొ

శ్రీ విశ్రుతైకాంత గృహములై విలసిల్లె
భావింప వికసితాబ్జంబులొక్క
మదన నిక్షేపసంపదలు దెల్పుచుండె
నలువుమీఱిన ఖంజనంబులొక్క

గీ. నిక్కమిన్నిటి నొక్కచో నేర్పుమిగులఁ
గలయఁగూర్చి విధాత యాకలికి నేత్ర
యుగళ మొనరించె నిట్లు గాకుండెనేని
యతను తద్ధర్మశాలులై యలరుటెట్లు. 59

క. శ్రీకారంబులు సోవ
ర్ణాకృతి గర్వించి వాడులై రాఁజెలి
కర్ణాకృతిరానీమిఁ గృతవ
శీకారము లయ్యెనది విచిత్రముగాదే. 60

చ. తిమిరపునైగనిగ్గ్యముల తేటలు కాటుకకప్పు నిగ్గు లిం
ద్రమణి దళోత్కరద్యుతు లుదగ్రతభాసిలు శైవలంబు నం
దమరిన నాఁటికిం దలప నంబురుహాస్య శిరోజపాళి దా
సమతనొసంగదెంతయును సంతతవక్రతమస్వభావమై. 61

సీ. ఘనధను శ్రీభృంగ కనకదర్పణ కచ
భ్రూకర్ణనయన నాసాకపోల
కుందరత్నదరాబ్జ కోకచందన రదా
ధరకంఠ కరకుచద్వయసుగంధి

ఫణిశటిద్వీచికావర్తభూరోమాళి
నతతనూవళిమధ్య నాభిజఘన
రంభానిషంగ కూర్మభకిసలగజోరు
జంఘాపదనఖాళి చరణయాన

గీ. యానలినసేత్ర సొబగుల నా ననవిలు
కాని కేకాని యొరులకుఁ గానఁదరమె
దానిఁ గై కొన్నఁగలుగుఁగదా నిరంత
రాతి సుఖమెన్న శంబరారాతినీకు. 62

చ. త్రిభువనవర్ణనీయ వినుదేవ రయాన తలోదరీమణీ
శుభతరవైఖరుల్ గనిన చొవ్వునఁజెప్పఁదరంబెయారహా
ళిభవదనూన వీక్షణమిళింద పరంపర లీఁదవే తను
ప్రభవమనోజ్ఞతామధుర్ఝురంబులనప్పువుఁబోఁడిఁగాంచినన్.

చ. అని వినయంబుమీఱఁగ ధరామరవర్యుఁడు విన్నవించు త
ద్వనజదళేక్షణాగుణ సుధారసగుంభిత సూక్తు లంత తి
య్యనగభజించె శంబరనిశాటవిపాటనుఁడెంత తియ్యఁగా
ననుభవమొందునో సతిరసాయనమూర్తి లభించునత్తఱిన్.

ఉ. నెమ్మది నించితెచ్చి నవనీరజనేత్ర మనోజ్ఞతామృతం
బిమ్ముగసూక్తికాసరణి నెంతయు నాధరణీసురేశ్వరుం
డమ్మరుకర్ణరంధ్రముల నానఁగఁజేసిన నంతరంగమున్
గ్రమ్మజనించె నాతనికఖండ విమోహలతాంకురచ్ఛటల్.

క. మునుపట దానతనుండై
ననదూపుల విరహాణీజనంబులఁ బీడిం
చిన యఘు మనుభూతముగా
విను మదనుని మనము మోహవివశతఁ జెందెన్. 66

సీ. మును ధర్మగుణములై మ్రోయు తుమ్మెదలెల్ల
శ్రుతివిరుద్ధంబులై చూడఁబడియె
తొల్లిట శుభవాహధూర్వహంబగు కీర
వితతివిక్రమచర్య వివశమయ్యె
మొదలఁ బ్రాణంబులై పొదలుతెమ్మెరలు ప
రాగము లోలయఁబైఁ గ్రమ్ముకొనియె
నాదిని నిజభృత్యులై మించు కోకిలం
బులు పరభృతములై చెలఁగఁ జేరె

గీ. నహహా యీరీతియై తగ నాత్మబలమె
తుది విరోధించె విధివశంబదతఁ జెంది
మరుఁడు వలరాయఁడయ్యు రుక్మవతి కలికి
చెలువమెదనంటి వలపులఁ జిక్కినపుడు. 67

సీ. రతినెడఁబాయని రసికశిఖామణి
యనిశంబు రసములం దరతిఁ జెందె
స్వవశాఖిలుండైన వరబలాఢ్యుండొక
యబల చేఁ బారవశ్యంబుఁ జెందె

సరస వాక్చాతుర్య సర్వస్వమహితుంపు
విద్యాకలనయందు విసుగుఁ జెందె
నధికసంప్రాప్త మనోభీష్టశాలి యొ
క్కతనుమధ్యనుగోరి వెతలఁ జెందె

గీ. సకల మాయానిహరణ విస్ఫార తేజుఁ
డగుచుఁ దనరారు నంబుజాతాక్షుసూతి
ధైర్యమెడలంగ నపుడు సంతత నితాంత
మనసిజ విమోహ మాయానిమగ్నుఁ డయ్యె.

సీ. అలకృశోదరి నాత్మయందు సంభావింప
గానేమొ నెమ్మేను కార్శ్యమొందె
చంచలాలతికాంగి సౌందర్యమెదలోన
నిలుపఁగానేమొ చంచలతఁ జెందె
ధవళాక్షి ననిశంబు తలఁపున భజియింప
గానేమొ ధావళ్యకళ ధరించె
భ్రమరకుంతలరూపు పలుమాఱుఁ జింతింప
గానేమొ మది భ్రమగతి వహించె

గీ. నతఁడు తద్భావనాభావితాంతరంగుఁ
డగుచుఁ దగ రుక్మవత్యభిఖ్యాకలన
నలరెఁ బ్రహ్మ్యుఁ డగుటకు సార్థవృత్తి
భ్రమర కీటనయ ప్రకారంబు దోఁప.

సీ. చెలు లేమివిన్నవించిన నవి వినురీతిఁ
జెవియొగ్గు నత్తెల్వఁ జెందకుండు
నెవ్వ రీక్షణకాంక్ష నేతెంచిరేనియుఁ
గన్నులుపై వాల్చుఁ గానకుండు
నేభోజ్యములనైన హితులుదెచ్చిన భుజి
యించును దద్రుచు లెఱుఁగకుండు
నేసుగంధద్రవ్య మిచ్చిన నంది యా
ఘ్రాణించు గంధంబు గాంచకుండు
గీ. హార చందన లేపాదు లమరఁదాల్చుఁ
గాని తత్సుఖ సంస్పర్శగతిని దెలియఁ
డతఁడు రుక్మవతీసుభాకృతిలసద్వి
శేషగుణచింతనాయత్తచిత్తుఁడగుచు. 70

గీ. ఇటుల మనసిజవేదనాచటులచిత్తుఁ
డైన ప్రద్యుమ్ను నభిమత మఖిలవేది
యగుట నారుక్మిణీమనోహరుఁడు దెలిసి
చిత్త మలర వినోదంబుసేయఁ దలఁచి. 71

చ. మదనునిఁజూచి యుల్లమున మల్లడిఁగొన్న ప్రమోదసారమిం
పొదవఁగ మందహాసరసయుక్తముఖాబ్జలసద్వికాస సం
పద పొదలంగ లీలఁ బ్రతివత్సరకార్యవసంతసంభ్రమా
స్పదఘన దివ్యరైవతకశైలవిలాసము లుగ్గడించుచున్. 72

మ. తనయా రైవతకాద్రిఁ గాంచఁదగదే తారాపథాకర్షిశృం
గనికాయప్రతిపన్నకిన్నరసతీగానంబులం దద్ధ్వన
ద్ఘన నాదచ్ఛలమర్దళధ్వనుల నాగంధాంధబర్హీంద్ర న
ర్తనలీలావిభవంబులన్ ధరణిభృద్రాజత్వ మింపొందఁగన్

క. అని జనకుఁ డానతిచ్చిన
మనమునఁ బెనఁగొన్న మోహ మాయాదరణం
బనయము సడల గిరీశునిఁ
గనఁ బ్రద్యుమ్నునికి వేడుకలు దైవారెన్.

సీ. రైవతకాద్రియాత్రామహోత్సవ మంచుఁ
జాటించి రారెకుల్ సంభ్రమమున
పంచమహావాద్య చంచద్ధ్వనివ్రాత
మంభోధిగర్జాసిగుంభసరణి
బ్రోయించి రెలమి సద్రూపవారాంగనల్
కమనీయ తౌర్యత్రికప్రసంగ
మంగీకరించి రాహ్లాదంబు మీఱంగ
భూసురాంగన లెల్ల సేసలిడిరి

గీ. నవ్యవైభవ సకలసన్నాహములను
మెఱసి ప్రద్యుమ్నుఁ డురుతరమృదులకనక
చేలమణిభూషణోత్కర కీలితాంగుఁ
డగుచు నగవీక్షణాసక్తిఁ దగిలె నపుడు.

చ. హరి బలరాములున్ నిఖిలయాదవముఖ్యులు రుక్మిణీముఖాం
బురుహదళాక్షులున్ హితులు భూసురులున్ జతురంగసైన్యముల్
సిరులలరంగ నొక్కమొగిఁ జెన్నువహింపుచు రాఁగ మారుఁడ
ప్పౌరజనులెన్న రైవతకభూమిధరంబున కేఁగు నయ్యెడన్.

సీ. కనకమయాందోళికాసమూహము లెల్ల
లలితసారస్వతలహరి గాఁగ
గంధగజశ్రేణికా నికాయము లెల్ల
రమణీయ యమునాఝరంబు గాఁగ
వరసితచ్ఛత్ర చామరపరంపర లెల్ల
నమిత గంగాప్రవాహంబు గాఁగ
రంగత్తురంగశతాంగసంఘము లెల్ల
కనదభంగురతరంగములు గాఁగ

గీ. నడచె వేడుక లుప్పొంగ నడరి వాహి
నులు సమగ్రత్రివేణికాకలనఁ జెంది
రైవతకశైలరత్నాకరప్రదేశ
సంగమున కాహృతజనాంతరంగమునకు. 77

మ. అపు డానందితనందనందనకుమారాగ్రేసరుం డాంతరా
ళపరీతామరభూజకేళివనశైలప్రాంతముల్ దాఁటి సా
రపరాగాంచితపుష్పవాసనల సంగమాభిరామానిలుం
డుపచారంబులు సేయఁగా నరుగుచో నుద్యత్పురస్తాద్దిశన్.

చ. కనియె హితోపసూచనలఁగన్నులు తిన్నఁగ నున్నతిన్ నవ
న్నినదగభీరనీరధరనీతపరీతఝరీతరంగ గుం
భనకర జృంభణోపచిత పాదసరోజ ముపేతరాజ ధా
మనిధి మణీమయాశ్రయసమాజము రైవతకాద్రిరాజమున్.

క. కని యాహా గిరిసిరి ! యని
మును విని కనినట్టి దగుట మోదింపఁగ న
వ్వనజాక్షతనూభవుతో
ననె నమ్మహితద్విజుండు హర్ష మెలర్పన్. 8(

చ. అది యగు పద్మరాగరుచి రాతతభాగసుధాదిధామ మ
ల్లదియె సమగ్రతారకధరాంచితకూటము దానిచెంత ను
న్నది యదె చూడు; హైమసదనప్రతిభాసి శిలోచ్చయంబు గ
మ్మదమున దీనిఁగాంచిన సమస్తకులాచలదర్శనం బగున్.

చ. అనుపమరూప! కాంచు మహాప్రసరించెఁ బటీరభూజక
నన విలసత్సరోజసృతనవ్యమరందఝరావగాహముల్
కనకలతామిళత్కదళికావిలసద్ఘనసారసార లే
పనజనతావిమోహములు భాసురరైవతగంధవాహముల్

క. అనవుడు సుమనస్సార
స్యనిరతసౌరభ్యములను హాళివయస్యా
ఘనసానురాగగతులను
దనరు ధరాగ్రణి సమీరణంబులఁ దెల్పెన్. 8

తెమ్మెరజాలుతోఁడ బరతెంచుచు ఘుమ్మనువాసనాసమా
హమ్ములఁ గ్రమ్మ భాసురలతాంతరజోమకరంద బిందుసం
ఘమ్ముల నిమ్ములంగదియు గంధమిళిందవితాన మంతరి
క్షమ్మున నూతనాగమనకందరమావహ మయ్యె నావుడున్.

కందరమావహ మిదియన
సందియమేచూడు మచటి జంభారిమణీ
కందరమావహమై గిరి
యందున నిఖిలార్థసముదయము మెఱయంగన్. 85

అనుచు హితావతంసుఁడు ధరాధిప వైభవముల్ వచింప న
వ్వనరుహనేత్రిసూతి యనివారిత మోదరసానుబద్ధుఁడై
యనుపమమయ్యె నగిరి వయస్య మహామహిమానుషక్తి మీ
ఱ నిరత దైవతాగమనిరంతరవాసనలన్ భజింపుచున్. 86

చేరువ కరుదెంచితి మని
వారితగతి నద్రిరాజ వైభవములు శృం
గారరసోదారములై
మీఱుచుఁ గనుపట్టెఁజూడుమీ! యనవేడ్కన్. 87

హితవరుఁడట్లు చూపుచు రతీశ్వర! మున్ గనుపట్టకుండియున్
మతిఁ బ్రమదానురాగమున మల్లడి గైకొనఁజేయువాఁడ వీ
యతులమనోజ్ఞమూర్తిఁ గని యద్రివహింపఁడె సానురాగసం
గతిఁ బ్రమదాళిసేవ్యరస గర్భలసత్సుమనఃప్రసన్నతన్. 88

సీ. ప్రతిగజభ్రాంత దుర్వార మదేభదం
తాఘాత జర్జరితాంబుదంబు
కలితోరు రుధిరధీ మిళిత శార్దూలని
తాంత విభావిత ధాతురసము
పల్లవశంకోపపన్నపికత్రోటి
కాలీఢపద్మరాగాంకురంబు
జంబూఫల విమోహ సంక్రాంత శుకదంశ
నోచ్చలద్ భ్రమరసముత్కరంబు
గీ. లలిత లతికాభవనబుద్ధి విలసమాన
సిద్ధముగ్ధాంగనా సమాశ్లిష్టవివిధ
రత్నకూటవిటంక మీ రైవతాంక
గిరివతంసంబుఁ గనుఁగొంటె హరికుమార ! 89

వ. మఱియు నుద్దండ వేదండ శుండా దండోత్పాటిత సప్తపర్ణ సమాకీర్ణాభినవ ఘనసారచూర్ణ మేదురిత మకరందరసకర్ద మాలసత్తర సంచరచ్చారణ శోణాధరాచరణకమల విన్యా సకృతాంకంబులగు మణిమయకటక విటంకంబులును, అఖ ర్వగర్వదుర్వారా క్రీడత్రోడ దంష్ట్రాక్రోడీకృత కనక ప్రతాపోద్ధూత రజోవితాన పీతాంబర విద్యోతమాన వియ చ్ఛంస్థాన సదనాభోగంబులగు నభ్రంకషశిఖర భాగంబు లును,సముద్దామప్రేమరసావిర్భావ పరవశతా లసదసమయ సుమశరలీలాలోల శబరశాతోదరీ దయితోపభోగాను కూలయవనికావిలంబి బింబాంబుధర పరిచ్ఛన్నద్వారంబు

లగు దరీకుహర వారంబులును, నిరవధికఫలకిసలయ సుమ రసవిసర నిరంతరపరిసేవారత కీరపరభృత మధుకరోత్కర ముఖరీకృత పనస రసాల కదళీముఖ సరసతరులతాభవనం బులగు బాలపవనోపవనంబులును, గురుతర శఫర మకరికా సందోహాందోళిత సముద్వేలకల్లోల మాలాడోలా ఖేలన్మ రాళీక నాళీక పాళీకలితగభీరపేర మనోహరంబులగు కేళికా సరోవరంబులునుం జెలంగ, నధరీకృత నిఖిలధరా ధురంధర సమాజంబగు నిద్ధరణీధరరాజంబు నిరీక్షింప నరుదై భవ త్రృతాపానురూపంబయ్యె, తత్సముయ సమాహృత మహా శాంబర మాయామహితంబై మహితాద్రూప్యసహితం బయ్యె, రత్నాకరమేఖలావిరాజమానంబై విరాజమానవ ద్విగ్రహానుకృతంబయ్యె, ననుభృత హారివితంబాభోగంబై భోగవత్ప్రతిమంబయ్యె,సకమలాధివాసపాద భాసురస్థానంబై సురస్థానోపమానంబయ్యె, లలితాప్సర స్సుమనో ధిపరాగం బై పరాగమహితంబయ్యె నపరాగమహితంబై రజనికర కాంతప్రదేశంబయ్యె నీరజనికరకాంతప్రదేశంబై వప్ర భాగ స్వచ్ఛఘనసార ప్రసారంబయ్యె నవప్రభాగస్వచ్ఛ ఘనసారప్రసారంబై హారయోగ్యముక్తంబయ్యె, విహార యోగ్యముక్తంబై ముక్తసక్తోభయ జనైకసేవ్యమానంబై యలరుచున్న యది విలోకింపుమని హితవరుండు విన్నవించు సమయంబు నందద్ధరాధర లీలాలోకన కుతూహల ధరుండగు హలధరుండును, అధిగమ్యమాననగవిహారా రామానుభవుం

డగు రామానుభవుండును నఖిలయాదవ పరివారంబుల
నిచ్ఛానుకూలచ్ఛాయా తరుచ్ఛాయ చ్ఛాదితావిచ్ఛిన్నా
చ్ఛ సూనగుచ్ఛ సముచ్చయాలంకృత లతాభవనంబులగు
నుపత్యకోద్యానంబుల విడియించి నర్మసఖులతోడ నవార్య
ధైర్యాహార్యవర్య సంపద్ధుర్యతల వాక్రుచ్చుచు నన్యో
న్యోద్దేశంబున. 90

క. రాముని కీగిరి మిక్కిలి
ప్రేమాస్పద మెట్లనంగ రేవతితోడన్
శ్రీమీఱ రైవతనృప
గ్రామణి పోషింపమహిమ గాంచెను గాదే. 91

గీ. అనవిని తనకుఁగాదె యత్యంతమోహ
పద మచలలక్ష్మి రుక్మిణి మదిఁ దలంప
మహిమ నిభూమి సత్యభామ హితయగుచు
వెలయు నీమాట చోద్యంబుకలన సుమ్మి. 92

వ. అనుచుఁ జతురవచన రచనల నచలముపయింగల నెనరు
నెఱపుచు, పురోహితాగ్రేసర పురస్సరంబుగా రైవతకు
ధరాధిదైవతోత్సవాసక్త మనస్కులై రంత. 93

మ. రతియున్ రేవతి రుక్మిణీమణియు సత్రాజిత్తనూజాత సం
గతిచేఁ దక్కిన భామినీమణులు వేడ్కల్ మీఱ కేళీసర
స్తతవల్లీగృహావర్తటానుగత చంద్రగ్రావ సోపానసం
తతి రాణించి జలావగాహన రసానందోన్ముఖ స్వాంతలై. 94

గీ. తొడవులన్నియు నెడలించి తురుము లలర
ముడిచి సొబగుల బెడఁగు పెందొడవు గలుగు
నొడలి వలువలు విడిచి పావడలుగట్టి
నడుము లల్లాడ జలకేళి నడరునపుడు. 95

క. కచశైవలముల నయనవి
కచనీలోత్పలముల ముఖకంజాతములన్
విచలద్భుజబిసలతలన్
భ్రమరితమై కొలనుసతుల బహుమతిఁ గాంచెన్. 96

గీ. అపుడు చందనగంధు లాత్మాంగకలిత
చందనాలేపవాసన సరసి నించి
పద్మసరసపరాగసంబంధి గంధ
కలితలై వెల్వడిరి పద్మగంధు లగుచు. 97

Acc. 3647

ఉ. తీరము చేరి వేడుకల దివ్యతరాంబరముల్ ధరించి, కా
శ్మీర పటీర సార పరిమేదురితాంగ విలేపనంబులన్
దీరిచి భూషణావళులు నెమ్మెయిఁదాల్చి యదూర్వహాంగనా
వారములై వ్రతోత్సవనవప్రమదంబున మీఱు నయ్యెడన్. 98

క. యదుపతి రామరతీశులు
ముద మలరఁగ నాప్తవర్గములతో సిరులన్
బొదలుచుఁ బద్మాకరమునఁ
గదిసి కృతస్నానులగుచు ఘనతరభక్తిన్. 99

మ. వరభేరీపటహాదివాద్యనికరధ్వానంబు లాహార్యకం
దరవత్ప్రతిశబ్దగుంభములు నానాదిక్కదంతావళో

త్కరకర్ణ ప్రవిభేదనార్భటులపీక్ష్మాయశైలేంద్రమున్
సిరిమీఱంగ భజించి రుత్సవకళానిర్నిద్రభద్రాత్ములై. 100

సీ. రైవతకధరాధి రాజాగ్రరత్నధా
మంబుల సుమనోరజంబు లూడ్చి
మృగనాభి కన్నీట మెదిచి పూతలు వెట్టి
కపురంబు ముగ్గులు కలయఁదీర్చి
వితతంబులగు పట్టువేళ్ళచప్పరముల
నవకిసలయతోరణములు గట్టి
చందనాగరుధూపసౌరభ్యములు నించి
గంధపుష్పాక్షతోత్కరము లునిచి

గీ. చతురపరిచారజనములు సంభ్రమమున
సకల మాయితమయ్యె నర్చనల కనుచు
దెలుప సరసపురోహితదిష్టవిధుల
శౌరి యలరించె దైవతోత్సవము లపుడు. 101

క. యాదవవరు లందఱు న
ర్ఘ్యాదిసముపచారము లుపహారంబులు న
త్యాదరభక్తి నొసంగుచు
నాదేవతఁ గొలిచి రపుడు హర్షమెలర్పన్. 102

చ. వరుసగ నర్చనానతుల వారిజనాభవధూజనంబు లా
దరమున రేవతీసతి ముదంబునఁగొల్చిన వెన్కఁగేళి నా
సరసిజగంధితోడ మతిసంతతభక్తి భజించి రప్పుడా
ధరణి ధరాధిదేవత నుదారవియచ్చరవారసేవితన్. 103

క. రైవతకోత్సవ మీగతి
భావజజనకుం డొనర్చి బహువిధమణి భూ
షావసుదానము లిడి భూ
దేవసమారాధనములు దీర్పఁగ నంతన్. 104

మ. నగరానీతసువస్తుసంపదలకన్న న్మిక్కి లౌనట్లుగా
నగరాజత్ఫలసారపుష్పరస సంతానంబులం గూర్చి యె
న్నఁగరానట్టి ముదంబు చేనపుడు నానాభక్ష్యభోజ్యాదులన్
నగరాజోత్సవభూరిభోజనములన్ సంతుష్టులై రందఱున్.

క. ఈలీల రైవతోత్సవ
కేళీరతిఁ జెలఁగి రామకృష్ణులు సుతులున్
వేలాతీతవినోదవి
శాలతఁ గొలువుండి ప్రొద్దుజరుపఁగ నంతన్. 106

ఉ. రైవతకాద్రిమీఁద హరిరమ్యవసంతమహోత్సవాయత
శ్రీవెలయింపఁగాంచి సరసీరుహమిత్రుఁడు దాను నట్లు పూ
జావిధి సేయ నేఁగు నగతిఁ జయ్యన నేఁగెఁ బరాద్రిశృంగసం
భావితరత్నకాంచనవిభాసి సమగ్రవిటంకసాళికిన్. 107

తే. అంత నంబుజబాంధవుం డపరశైల
శిఖరదుర్గంబు నాక్రమించిన జయంబుఁ
దెలుప నెత్తిన సముదగ్రవిలసదరుణ
పటఘటితకేతనంబనఁ బరఁగె సంధ్య. 108

గీ. సంజకెంజాయపైఁ గొంత జాలువారు
తిమిర మపరాత్రిమణికూటదీధితిపయి
నంబుదము గెల్చి తత్పలాశావనీజ
కుసుమతతిమీఁది తుమ్మెదగుంపుఁ దెగడె. 109

చ. రజనిసరోజగంధి యనురాగరసోన్ముఖశోభ పూని యం
బుజరిపురాకఁ గోరి మదిమోదముఁ జెంది దిశాప్రసాధికా
వ్రజమిడఁ గస్తురి న్ననుపువారఁగ మేననలంది మౌక్తిక
స్రజములుదాల్చెనా నలరె సంతమసస్ఫురదచ్ఛతారకల్.

గీ. అంత తొలిదెల్పుదగె నుదయాద్రిచెంతఁ
జంద్రగర్భంబుదాల్చిన శక్రదిగ్వ
ధూటివదనాంబుజంబునఁ దోఁచు గర్భ
చిహ్నమై పొల్చు పాండిమశ్రీయనంగ. 111

ఉ. సంగతిచే నభంగురభుజాబల మేర్పడ నభ్యసించుచున్
జెంగటివేల్పురాగరిడిఁ జేరి పురందరుపట్టి పట్టి యు
త్తుంగవివృత్త విస్తృతము దుర్భరమై కనుపట్టు కెంపురా
సంగడమెత్తెనానపుడుచంద్రుఁడుదోఁచెనుదూర్పుదిక్కునన్.

చ. తడయక పూర్వదిగ్వనిత తన్గడుపారఁగఁ గాంచి శోణితం
బెడలఁగ విన్నువాఁక నటునిమ్నలనారిచి బుగ్గఁ జుక్క బో
ట్టిడెనన శీతరశ్మి యుదయించుతఱింగనుపట్టు పుట్టుఁగెం
పెడలి విపాండుతాంకముల నింపలరార వహించె నత్తఱిన్.

సీ. తనయురాకకుఁ జాలఁ దనివిచే దుగ్ధాబ్ధి
భువనముల్ నిండ నుప్పొంగె ననఁగఁ
దిమిరసామజదైత్యు సమయించి హరుఁడు దా
నడరించు వికటాట్టహాసమనఁగ
రాజుతోఁ దారకారాజీవగంధులు
చల్లులాడెడు ఘనసార మనఁగ
యామినీచంద్రకళ్యాణమహోత్సవా
గత దిగ్వధూక్షౌమ కాంతులనఁగ

గీ. నదులు జలధులు గిరులు కాననములెల్ల
నేకహేళినిఁ బాల ముంచెత్తినట్లు
తెల్లమీఱుచు జగములు దేజరిల్ల
నెగడ నవ్వేళఁ బండువెన్నెలలజాలు. 114

శా. హాళిందా ద్విజరాజుగావున సముద్యద్రైవతక్షోణి భృ
త్సాలగ్రామమునందు మాధవున కర్చల్ సేయఁగాఁ జంద్రికా
జాలక్షీరయుతాంశు శంఖముఖనిస్రావత్స్ఫురద్ధారలన్
బ్రాలేయద్యుతి కైతవంబున నిడెన్ సాంద్రాభిషేకంబులన్.

క. ఆవేళఁ బండువెన్నెల
భావింపఁగ బట్టపగటి భంగివెలుంగన్
రైవతకాద్రిపయిన్ బల
దేవుఁడు మదిరోపభోగధీయుతుఁ డగుచున్. 116

క. యాదవపరివారములో
నాదరమున వివిధరుచిరహాలా సారా
స్వాదనమునఁ దనరుచు నా
మోదముఁ జెందెను వినోదములు సెలఁగంగన్. 117

సీ. తాళీయసురతోడఁ జాలఁగల్పిన నారి
కేళాసవములెల్లఁ గ్రోలువారు
నేలారసంబుల నెనయించి రుచినించి
సుమనోరసంబులు జుఱ్ఱువారు
సురుచి మరీచికాచూర్ణాంచిత ఫలర
సావళు లాసక్తిఁ ద్రావువారు
జాతిలవంగకాసారసమ్మిళితాన్య
నానామధువు లాస నానువారు

గీ. నగుచు మనసిజపారవశ్యములఁ జెలఁగి
సకలయాదవపరివారజనులు వేడ్క-
మదకలితలీలల విహారమహిమఁ దగిలి
కెరలుచుండఁగ నారేయి జరుగునంత. 118

ఉ. తూరుపు తెల్లవాఱె ననదూఁపులవేడిమి తీఱె జారిణీ
జారమనోరథావళులు జాఱె శుకీపిక శాలికార్భటుల్
మీఱె రథాంగదంపతుల మిక్కుటమౌ వెతలాఱె పద్మినీ
వారము గేరెఁ జందురుఁడు వారుణదిక్తటిఁ జేరె గ్రక్కునన్.

క. కనఁదగెఁ దూర్పుదిక్కున
దినమణి కనదరుణరుచులు తేజరిలంగన్
దినలక్ష్మి ముక్కుముంగఱ
నొనరిన నవపద్మరాగ మో యన నంతన్. 120

క. తరుణతరకిరణసంతతు
లురుగతి రవివెంటఁ దగిలి యుదయధరిత్రీ
ధరవరము వెడలుకరణిన్
హరితో రైవతముడిగ్గె యాదవబలముల్. 121

గీ. దినముఖోచిత కృత్యముల్ దీర్చి వేగ
సపరివారంబుగా రామసరసిజాక్షు
లెలమి దళుకొత్తఁ బ్రద్యుమ్నుఁ బిలిచి వేడ్క
చెలఁగ నవ్వేళ బంగరుశిబిక లెక్కి. 122

క. భేరీప్రముఖాఖిల వా
ద్యారావములెల్ల భూనభోంతరముల యం
దారూఢి మ్రోయ నప్పుడు
ద్వారవతీపురికి జని రుదారత మెఱయన్. 123

క. కంతుఁడు చెలితోఁ దన య
భ్యంతరసౌధంబుఁ జేరి యారుక్మవతిన్
జింతింపుచుఁ బరవశత వ
సంతారామమునఁ గ్రీడసలుపఁగ నంతన్. 124

శా. కంఖాణేశ్వరసైన్యభంజన జనౌఘస్తుత్య నిత్యోత్సవా
ప్రేంఖద్వైభవమందిరోత్కర కరాభీష్టార్థ విశ్రాణనా
రింఖత్కంకణజాలభాసిత సితశ్రీధూత తారాహిరా
ట్ఖ్యంఖా శృంఖళకీర్తికారణ రణత్సామండలీభైరవా.

క. వార్ధవితరణవిహారా
దుర్దమచతురంగసైన్య ధూర్వహదరక్షః
స్మార్దిహలు శ్రేష్ఠాసశిరో
మర్దన చణబాహుసార మహితవిచారా. 126

సుగంధివృత్తం.

భానువంశదీప శీతభానురూప సుప్రతా
పానుతప్రకోప నిర్జితారిరాట్కలాప కా
వ్యానుభావధీవరానవావరాసనాస్మరా
మానవాధిపాన్వవాయ మాన్యధన్యజీవనా. 127

గద్య.

ఇది శ్రీ లకవరసుమనోగిరిధామ రామచంద్రచరణార
విందమరందాస్వాదన సమాసాదిత నిరవద్య
సాహితీరసవిభావిత కవితాతిరేక రేకపల్లి
సూర్యనారాయణ తనూభవ నిఖిలవిద్వ
త్కవిజనానుగ్రహ సనాథ సోమ
నాథ ప్రణీతంబయిన రుక్మవతీ
పరిణయాభిధాన మహా
ప్రబంధంబునందుఁ
తృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

రుక్మవతీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీస్వీయ దర్శనాదృత
భాస్వద్రాజా యనంత భవ్యాశ్రయ వి
ద్యాస్వాదన విబుధసన్నుత
భాస్వరగోపాలరాయ పార్థివగేయా. 1

వ. అవధరింపు మజ్జలజాక్షసూతి కథాసుధారసప్రసూతమాధుర్యానుస్యూతచేతుండగు సూతుండు శౌనకాద్యఖిల మునివరుల కెఱింగించిన తెఱంగున పాండవకుల మండనుండగు పరీక్షిన్మహీమండలాఖండలునకు శుకయోగీంద్రుం డిట్లనియె.

క. సంతతముచు గంతునికి వ
సంతుఁడు చెలిమూట నాత్యసఖ్యముఁ దెలుపన్
సంతసమున రుక్మవతీ
కాంతామణిఁ గూర్పు మనసు గలవాని బలెన్. 3

చ. చెలఁగి విదర్భరాజపుర సీమ ఘనోపవనోత్కరంబులన్
మలయసమీర సంగతి నమందవిలాసము లుల్లసిల్లఁగా
నలరె రసాల పల్లవ రసాద పికావళి కాకలీస్వనా
కలనల మానినీజనులు కంతువశంవదతం దలిర్పఁగన్. 4

చ. అలరె వసంతవాసర ముదంచిత చంచల చంచరీక సం
చలిత పరాగ భాగవర సౌరభపుష్ప రసాతిశీత స
న్మలయసమీరణాపహృత మన్మథసంగరజశ్రమాంగనా
కలిత పునర్మనోజ్ఞరతికాంత విలాస నితాంత కాంతమై.

సీ. ఘనభాసురోద్యాన వనపుష్పమంజరుల్
నిరతంబు పూఁదేనె గురియుచుండ
మధుమత్త మధుకరీ మధుర సంరావముల్
కమనీయముగ గానకలనఁ దెలుప
సురసాల ఫలసార పరిభోగ రుచికీర
నికరంబు నినదంబు నెరపుచుండఁ
జిగురాకు వగరాని జిగిదేరు పికరాజి
పంచమస్వరములఁ బల్కుచుండ.

గీ. మంజరీ మంజువంజుల కుంజపుంజ
కంజ సంజాత సౌరభాక్రాంత లలిత
మలయపవమాన శాబకా కలిత చలిత
మానినీ స్వాంతము వసంతమాసమలరె.

గీ. అప్పు డంతయు ధరణియందలరుచుండు
భ్రమరహిత వృత్తి పరిలసద్భవ్య తరుల
సంగమొప్పారె నాగమసంహితాత్మ
కలనచే మాధవుండు సాక్షాత్కరింప

గీ. హాళి మాధవస్వామి వాహ్యాళి వెడల
లీల వనదేవతలిడు నివాళులనఁగ
నేకహేళిని తరులతానీకములను
గిసలయచ్ఛాయ గనుపట్టె ననమునుహిమ. 8

సీ. తరుణప్రవాళ ఖాదనమత్త పికవీర
భటు లిరువంకల బలసి కొలువఁ
బ్రత్యగ్ర సహకార ఫలసారరుచిఁ గేరు
బలు చిల్కతేజీల బారుచెలఁగ
మకరందరసఝరీ మదవిభ్రమాదభ్ర
సారంగ కరివరచ్ఛటలు దనర
వలి దెమ్మెరల పిల్ల లలరు శతాంగ సం
ఘముల సింగారంపుఁ గలనఁ దోఁపఁ

గీ. జైత్ర సేనాదళముల జరుప మొలఁ
దీరి రాజిలు చిగురుల నారసముల
గములఁ గురియింప విరహిసంఘముల మీఁద
నలరి మదనుం డపుడు జైత్రయాత్ర వెడలె. 9

క. విహరత్కీర తురంగ ని
వహములతో నెమరుకొలిపి వరఫల విలస
త్సహకారంబులు మరునికి
సహకారంబులుగఁ జేసెఁ జైత్రుం డెలమిన్. 10

చ. మరుదళవాయివై యలరుమాధవుజృంభణవృత్తిఁజూచి ప్ర
దరతరసాలముల్ లతలు నవ్యపరస్పర సంగతి న్నిరం
తర సుమనోరసాంచుకలనఁ దనరార సచేతనస్ఫుర
త్స్వరసజనంబు మన్మథవశంవదతన్ భజియింపకుండునే.

సీ. వరజీర్ణతరులందు సిరి మీఱఁ బల్లవ
స్తోమ విభ్రమముల సొబగు లమరె
మహనీయ సుమనస్సమాజంబు లందును
బ్రమదాళి సంసేవ్యరసము లలరెఁ
జిరమాని విప్రనికరములందును రతి
కలగళ రవకళాకలన దనరె
లలితాగమసదాగతులయందును బరాగ
వాసనావాప్తులు వలనుమీఱె

గీ. మానినీ లోకభీకర మదనజైత్ర
యాత్ర ననుపమాటోప విహారణలీల
నఖిల శృంగార రసవజ్జనైక శరణ
మహిమఁ జెన్నొందు మధు విజృంభణమునందు. 1

చ. లలిత లతాగృహాంతరములన్ లతకూనలకున్ రహిం బ్రస
క్తలసిత పుష్పయోగము దగన్ మకరంద జలావగాహనం
బలర సమీరణుండు సమయంబున దక్షిణభావమేర్పడన్
జెలువుచుఁదాఁపులంటుచురతిన్ విహరించుచుమీఱెనామనిన్.

సీ. పరిణతచ్ఛద సముత్కరములకై వడి
నలరుఁబోఁడుల పొలయలుక వెసతె
తరు సమాజము లట్లు సరసుల చిత్తముల్
పల్లవింపుచు రాగభరముఁ జెందె
సూనగుచ్ఛములట్లు సుదతీమనంబులు
వికసించుచు రసార్ద్ర విధముఁబూనె
గంధానిలంబుల గతి వియోగి జనంబు
ప్రమదాళి సంసక్తి పటిమఁ జెందె
గీ. నార భువిఁ జేతనాచేతనైకసరణి
జగము లెల్లను మనసిజాజ్ఞా వశంవ
దతను భజియింపఁజేయు సద్భావరాజ్య
కలిత మహనీయ చైత్రాధికారమునను. 14

వ. ఇవ్విధంబున నఖిలజనమనోహర లీలాకాంతంబును లతాంత సాయకానంత వైభవ నిశాంతంబును నగు వసంతంబు విజృంభించునంత నవ్విదర్భరాజకన్యకారత్నంబగు రుక్మవతికి బ్రద్యుమ్నాభినివేశితంబైన యంతరంగంబునం దరంగితంబగు మోహాంబునిధి యుద్వేలంబైన శేలాపన యానుకూల లీలారసప్రసంగసంగతి నంగీకరించి, సమంచితోద్యానవనీ విహరణంబు గావింపందలంచి యించువిలుకాని తేజీల జాలనం జాలు నాళీజనాళి మేళంబుగూడి యచ్చేడియందోడ్కొని యాడు లేనివేడుకలఁ గలకల నవ్వుచుఁ జిలిబిలి పలుకుల

రొదలువొదలఁగదలి కదలికాతరు విసరపరివృత సరసరసాల
ప్రముఖ రసారుహా విలసత్కిసలయ సుమసముదయ ఫలకల
నాభిరామంబగు నారామంబుఁ బ్రవేశించి రంత. 15

సీ. కరములు పల్లవోత్కరములపైఁ గొల్చి
మేరులు లతలతో మేళవించి
దంతకాంతులఁ గుందధావళ్య మెనయించి
చనుఁగవ ననగుత్తులను జయించి
వేణుల మధుకర శ్రేణులఁగెల్చి వా
తెఱలచే ఫలముల తీరులెంచి
కలగీతములచేతఁ గలకంఠముల హెచ్చి
పలుకులతోఁ దేనెఁ గలయఁగూర్చి

గీ. లలిత సుమనోవితాన సంకలిత సరణిఁ
దగిలి యమ్మానవతులు సంతతలతాంత
సార సందోహముల జీరువారు చారు
కేళి వనసీమ విహారణ లీలమెఱసి. 1

సీ. కలకంఠి రావమా కలకంఠి రావమా
కర్ణింపుమా యింపు కలిగితనరు
శుకవాణి చూతమా శుకవాణి చూతమా
ఫలితంబుగాఁగదా నెలమిదెల్పు

అలివేణి కాంచనా యలివేణి కాంచనా
వలిమీఁదఁ జేర కావలకునరుగు
మదహంసయాన యమ్మదహంసయాన య
మ్మమరు తమ్ములయందు నందమందు

గీ. సనుచుఁ గొమ్మలు మదివేడ్క ననుచుఁ గొమ్మ
లను మతింపుచు వనపీమలనుమతించి
కలకలనగుచు గమిఁగూడి కలకల స్వ
నములు వెలయించు నవ్విహంగములఁ గనుచు. 17

ఉ. హేమలతా వితానములు హెచ్చరికన్ బరికించిమించుచున్
గోమలచూతజాతములకున్ దమిఁడాయుచుఁ గూయుకోకిల
గ్రామముజూచుచున్ జెలులరమ్మనిజుమ్మనితుమ్మెదల్వెసం
దామరసంపుఁదావిదముఁదార్కొనఁ బూఁగినఁదారుదారుచున్.

క. లేమావి జొంపములలోఁ
లేమావి హరింపవేడ్క లేమారుతముల్
వేమారు తమ్మిదావుల
వేమారుతువృత్తినంట వీవఁగ నెపుడున్. 19

మ. కలికీ చూచితె ప్రాగ్దిశాంశుకము చక్కం బాపి పూబంతి గు
బ్బలుపున్నాగ లతాంతనాభికలనల్ బాగొప్పుపుప్పొళ్లతి
ప్పలనిద్దంపుఁ బిసుందులుంగని వనీపద్మాస్యనమ్మాధవుం
డలరించన్ జెమటల్ మరందములునూర్పావాయువౌచుండెమున్.

గీ. వనజముఖి ! కను గోపికా వళియె వలసి
యలముకొన రమ్యపల్లవ త్వానుబంధ
మహిమ ననురక్తిదనరంగ మాధవుండు
లలితగతితోడఁ దిలకమలంకరించె. 21

భుజంగప్రయాతము.

అభంగాశుకవ్యాళి హాళిన్ వచింపన్
సభోదగ్రసాఫల్య సంప్రత్ప్రశస్తిన్
శుభాంగీ వతంసా రుచుల్ మీఱ వృక్ష
ప్రభుస్ఫూర్తి లేమావి బాగయ్యెఁగంటే. 22

తోటకవృత్తము.

కలికీ చెలువొప్పఁగఁ గాకలిఁగీ
రలతాంగిని బిల్చి సరాగముగా
నలమెన్ సహకార ఫలాతిరసం
బెలమిన్ శుకరాజులదే కనుమీ. 23

చ. అలసరసాళిసమ్మతి సమస్తసుమంబుల నేలుచోఁ దనుం
దలఁపమి నైజవాసన వృథాగతిఁ జెందెనటంచుఁ జంపకం
బలమిన వంతతోడ విమృతాస్యత పూని మరందజాలక
చ్ఛలమున బాష్పవారి కణజాలము నించును జూచితే చెలీ.

సీ. ఇంపు మీఱెడు పరాగంపు దిప్పలజాలు
జాళువాగద్దెల మేలు దెలుప
మదువులై కనుపట్టు మకరందసారంబు
లలరు కేళాకూళి పొలుపు దెలుపఁ

బ్రమదాళికలనాద పటిమ గాయనికోఘ
మృదుగానకళల సంపదలు దెలుప
నవమరుచ్చాలిత లవలీ లతావళుల్
నర్తకీ జన సమున్నతులు దెలుప

గీ. లీల భవదీయ లలితకేళీవిశాల
శాలికావలి కాస్థాన పాళిపోలె
నలరుద్రాక్షా నికుంజ పుంజాభిరామ
ధాను మీక్షించితే శీతధామ వదన 25

సీ. లకుచంబులివికంటె లలన యీ వనలక్ష్మి
లకుచంబు లనవన్నెలఁ బరంచె
మోవి వీక్షించితే భావింపఁగ వనీల
తాంగి మోవిది యగు నబ్జవదన
తిలకంబు భావించితే చెలి విటపాళి
కెల్లఁదాఁ దిలకమై యుంపు దనరె
సహకారమది చూడు చైత్రున కభిమత
సహకారమై యొప్పు జలజగంధి

గీ. పొగడఁ గాంచితె పొలతుక పొగడఁదగిన
చెలిమి నగరిది గను బాలసిరుల నగరు
సరళ మీఁదిచూడు తరులలో సరళ మబల
యంటి కనుగొంటె నాతియనంటి నెలమి. 26

సీ. గోల నీపద మానఁ గోరు నశోకంబు
లలన నీ చూడ్కి తిలకము వేఁడు
నింతి నీయనురాగ మెంచుఁ బ్రియాళువు
కొమ్మ నీనుడి కొండగోఁగు పొగడుఁ
గలకంఠి నీముద్దుఁగాఘుంచు సంపెంగ
యువిద నీయొదగ్రోవియుండ దిమురు
వనితనీవక్త్రాసవము కేసరము మెచ్చుఁ
బాలఁతి నీ హసితంబు పొన్న చూచుఁ
గీ. దరుణి వావిలి నీయూర్పుతావిఁ జొక్కు
నతివ లేమావి నీను కేలంటఁ బెనఁగుఁ
గన్నె యీలీల సుమనఃప్రకాండకలనఁ
దరులె మోహింప నితరుల కరుదె కోర్కె. 27

గీ. అనుచు నీలీల వనిత లవ్వనవిభవముఁ
దెలిపి కొన్నిటిఁ దరువుల నలమికొనుచు
దోహదక్రీడ లలరించి తోయజాక్షి
కెలమి కుసుమాపచయకేళి హెచ్చరించి. 28

ద్విరదగతిరగడ.

కొమ్మవిరిఁ దేనియల కొమ్మయిది యంటుకొన
కమ్మ యీతుమ్మెదల కమ్మనువె జీవనము
లేమావి చిగురుగొన లేమా విజృంభింపు
రామా దరికి వేగ రామా తరులయందుఁ

కొననున్న విరులుగైకొననున్న తిని నిగుడ
మనమేల చేసెదవు మన మేల కీలతలఁ
గడచిగురు తరులందుఁ గడ చిగురు దునుముదము
నడుము గదలఁగ లతల నడుము గదియకె చెలియ
తావులకు నిరవులగు తావులివి గనుఁగొనుము
మోవియిది యనకయె మోవి మూకునఁ గలుగు
పండుగైకొను మరుని పండుగకుఁ బారమగు
నండఁగొని రావేగ నండజాధిప గమన
విరిదేనె మధువులయి విరవి గొన నటువోకు
పరువుగొనదాఫలము పరువుగైకొననేల
రాగమున రేఁచక పరాగమును గనుఁగవల
మూఁగువల్లీడోల ముదిత యూఁగుము లీలఁ
బొన్నవిరి గుత్తులవి పోలఁతి పేరుగ గుత్తుఁ
గన్నియ మొగలిరేకు కమలాస్త్రు బలు బాఁకు
ఇది నీదుకొనగోరె మెనురుకొని వడిఁజీరెఁ
గదిసి యివి మరువంపగములనుచు నుతియింప
పొలుపలరు మల్లికలఁ బుణుకు కరవల్లికలఁ
గలికి మలయుచుఁ దునుము కలికి మాంకెవ విరుల. 28

క. అని యిటుల న్ననబోఁడులు
ననవిలుతుని గొలువ నలరు ననగము లెలమిన్.
దునుముచు రుక్మవతి మదిన్
దని వొందఁగ సేయుమఱియుఁ దమకమున వనిన్. 30

కమలవిలసితము.

అలరుల మధువుల నలముచు హాళిన్
గిలకిల నగుచును గిసలయపాళిన్
బలుమఱు పరిణత ఫలముల నోలిన్
జెలువుగ గొని మెఱసిరి వనకేళిన్. 31

ఉ. బాలిక యొర్తుదాఁగుసుమపాళులు గైకొనువేళఁ దద్రసా
లోలమిళిందజాలములు లుబ్ధతఁ బైకొనెనో యటంచు ను
ద్వేలభయంబుఁ జెంది కటిదీర్ఘనటన్నిజవేణి మాటికిన్
గేలనదల్చె ముగ్ధత సఖీనివహంబులు గేలిసేయఁగన్. 32

మణిగణనికరము.

కుసుమ ముకుళములు గొన నొక సతి దా
వెసఁ గరములు దమి విసరఁగ నెలమిన్
గిసలయమతిఁగొని కెరలుచుఁ బికముల్
మొసగఁగ బెదరెన్ మొలఁతలు నగఁగన్ 33

ఉ. ఇందునిభాస్యయొక్క తెరపిన్నన గుత్తుల నందవల్లికల్
పొందుగనంటఁ బెన్నుతతిఁ బుష్పాదు లద్ధరణీతలంబునన్
జెంది కనందగెన్ మరుఁడశేషవశీకృతి సేయఁ జేలముల్
గ్రందుగ దారు నాగయుగళంబు దరిన్బఱపించెనోయనన్.

సుగంధివృత్తము.

ఛానయోత్తు విస్ఫురద్రసాలపల్లవాళిలోఁ
బూని చంపకప్రసూన పుంజముల్విరాజిలన్
గానమర్చెఁ గాంచనంబు కాంతిమీఱఁ జేయ దీ
ప్తానలంబు లోనఁగాక నంటఁజేయు కైవడిన్. 35

క. తరుణి యొకర్తు కిసలయో
త్కరమెదఁ బొదువుచును లీలఁ దరుణ శిశువునున్
సిరిమెఱయఁగ బాలిండ్లకుఁ
బరపెడు బాలెంతకరణి భాసుర యయ్యెన్. 36

మత్తకోకిల.

మానినీమణులిట్లు వేడుక మందగతిఁ దారుందమిన్
సూనము ల్దునుమంగఁ దేనియ సోనవానలనానుచున్
మేనులంటి పరాగజాలము మేర మీఱిన సారగం
ధానులేపనమై తగన్ వనిహాళిఁగేళి సలీలలై. 37

చ. పలుకుచునవ్వుచుంగనుచుఁ బాడుచునెమ్మొగమానుకొంచుగౌఁ
గిలిగదియించుకొంచునుఁ గేలుఘటించుచుఁ బ్రాణమిచ్చుచున్
జెలువలరన్ బదంబిడుచు నెమ్మిని వక్త్రరసంబు లిచ్చుచున్
లలితతరావనీజముల నవ్వలసత్సుమనస్సు లందుచున్. 38

కవిరాజవిరాజితము.

అలమిరివేడుకమోవులఁగ్రోవులనందముమీఱఁగఁ దావులఁజె
న్నలరుఫలమ్ములనిమ్మలకొమ్మలహాళిమెయిన్ గజనిమ్మల వ

న్నెలసురపొన్నలపుప్పొడితిన్నెల నెమ్మిగమామిడిగున్నల ను
ల్లలదళి పుంజచలద్రసమంజరులం దగుపుష్పనికుంజములన్.

ఉ. కప్పురగంధులీకరణి గౌరవమొప్పఁదనర్చు పూవులున్
బుప్పొడులున్మరంద రసపూరము లుబ్బరువంపుఁ బండులున్
మెప్పులు మీఱఁగైకొనుచు మిక్కిలి వేడుక లుప్పతిల్లఁగా
నప్పువుఁబోఁడి కవ్వనవిహారవిలాసము లెచ్చరింపుచున్.

మానిని.

మానిని సూనరసావళు లానుచు మత్తిలితుమ్మెదగుంపులి సే
గానముసేయుచుఁ గానన ఖర్వము గానసలంగొన నీయవు సు
మ్మీ!నలినాక్షి!పరాకుననంటకుమే మెలమిన్ గొనియిత్తుమునీ
కాననవాసన లేనిది మంకెన హాళిగనందకు మిందుముఖీ. 41

చ. మగువ సువర్ణపుష్పముల మందముగాఁగయికొంటివమ్మకెం
జిగురుఁగటారిజోదును భజింపలఁదలంచితొ యాలవేడ్కనిం
పుగ భువనాభిరామ నినుఁ బొందఁదలంచు వరుండె యిట్లుగా
మిగుల సువర్ణపుష్పముల మీనపతాకునిఁ గొల్చెఁగాకిలన్.

తరల.

మొగలిపువ్వసమాంబకార్చన ముఖ్యతంగనదంచునో
మగువ! గోయవు మానినీజన మానభేదముసేయ నిం
పగునటంచుఁ గటారిగానది యందు వాఁడసమాంబకుం
డగుచు మీఱఁగఁ బాడియౌనె యనాదరం బొనరింపఁగన్.

వనవిహారము.

రమ్యచట పుష్పనికరమ్ముల దుమారం
బిమ్ముగ నళిప్రకర మెమ్మెగని రేఁచన్
గ్రమ్మకొనఁ గాంచన ఫలమ్ములనఁ బొల్చున్
గొమ్మరఁటిపండు లివి గొమ్మలకుఁబోఁడీ. 44

నారంగఫలము లివి లల
నారంగమదే లలితవనాంతరమునఁ జె
న్నారంగ నటనసల్పెడు
నారంగ లతాబ్జలోచనలకుచములనన్ 45

తోటకము. చేడియ కొమ్మ పచేళిమతన్గన్
దాడిమముల్లసదాడిఫలంబు
ల్వాఁడిగఁ జెందుచు వాడనివౌనా?
యాడలఁ గోరిక యాడలరంగన్ 46

మ. పనసంగంటివె? బాల కంటకములన్ బైఁదాల్చి తానంతరం
గనితాంతస్థితసారసన్మధురిమం గానంగనీ దెంతయున్.
దన సద్వాసన గ్రమ్మించఁగలదే తర్కింప సద్వాసనా
జనితోత్కర్షములై తనర్చుగుణము ల్పొంసేవ్యతన్ గాంచవే.

తోటకము. చిలుకలు గంటులు సేయని చూతం
బులు గలిగెన్జెలి పొల్పగు గాడ్పుల్
వలపెడలింపని వన్నెవిరు ల్మే
లలరఁగఁ గంటివె? హాళిచెలంగన్. 48

వ. అనుచు నివ్విధంబున ననేకవిధ ఫలకిసలయ పరాగమధూళి పాళికల హాళిఁగైకొనుతఱిఁ దరులతానీక భవన శుకపికా వళికావళి గావింపుచు లతాభవనంబుల డాసియు ఫలంబులగోసియుఁ బూవులం గ్రుంచియుఁ దావులన్ మించియు నందంబులం బూనియు మరందంబుల నానియు, రాగంబులఁ జూచియుఁ బరాగంబుల రేఁచియు, నన్యోన్యలీలావిహార చాతుర్యాది వినోదంబులం బచరింపుచు, నమంద స్వేదబిందు సందోహాక్రాంత ముఖేందుబింబలగు నబ్బింబాధరీమణు లారామాభిరామ కేళీనితాంత పరిశ్రాంతలై, తామరసమ కుసుమాపచయములందగిలి పూఁబొదలం బొదలుచు నద లుప వదలని రొదల నెగసి వగలఁ బొగులుచు, నిమ్మగు వలపిసాళి చెయ్వులం దెలుపుదమనుచుఁ దలంచినవియుంబలె నరిగి యదూరవిశాలసాలావృతాస్థాన సద్మాంతర విరాజ మాన పద్మాలయాత్మ భవకంజాత కాండోద్దేశంబునం దేఁటులు మ్రోఁతలిడఁ దత్ప్రోషితుండునుం బోలె మలయ సమీరణుం డక్కేళికావనాంతరంబునం దావుల నన్నిట నరయుచు నోరసిన ఫలమ్ముల నెరసిన పరాగజాలమ్ముల విరిసిన కుందమ్ముల గురిసిన మరందమ్ముల నరయుచుఁ దమ్ముం జేలాంచలాకర్షణమ్ములఁ బెనంగుగతిం బయ్యె దలు దొలంగ నీవ, నభినందింపుచుఁ దత్ప్రాంతకాంత నిరం తరచ్ఛాయాతరుచ్ఛాయాచ్ఛాదితాచ్ఛతర వారివారి జాకర

విహారాభిలాషలంకరంగంబులందరంగితోత్సాహంబు లుత్పా
దింపుచున్న సమయంబున. 48

క. పాటలగంధులు జిలిబిలి
పాటలగంధేభగతుల భాసురలీలా
పాటవముల నలనలిసి
వాటికిఁ జనిరప్పుడు కేళివశమానసలై. 50

ఉ. అంగనలంతఁ గాంచిరి విహంగమరాజ విరాజమానమున్
భృంగపరంపరావలయ నీలపటీవిలసద్వితానమున్
దుంగతరంగజాలమణితోరణభాసము నిందిరాశుభో
త్తుంగగృహాయమానముల సద్రుచిసూనము నబ్జవానమున్.

మ. కరమొప్పున్సరసీవతంస మపుడక్కాంతామణిశ్రేణికిన్
మరుదంకూరవశంవదాంబుల వసంబద్ధాత్మమై తత్తరూ
సరసాలింగనసత్కృతిన్ నిజలసత్సౌభాగ్యము ల్దెల్పెనా
సరసు ల్తుల్యలతోఁ బొనర్పరె మహిన్ సమ్యగ్గృహాచారముల్.

సీ. శశిమణిసోపాన విశదపీఠములందు
నావాహనంబు మున్నాచరించి
లలితాబ్జదళపాత్రములయందు మధురస
వ్యతికరంబులవేడ్కఁ నర్ఘ్యమొసఁగి
తటముహుర్మహుర నుత్కటసమాక్షిప్తోర్మి
కావళికల పాద్యంబొసంగి

సరస గంధానిలోచ్చలిత విమలవారి
శీకరంబుల నభిషేకమిచ్చి

గీ. సుమరజస్సారగంధంబు లమరఁజేసి
భ్రమరకల్హారధూపదీపములు వెలయ
రసవదసమామృతోపహారంబొసంగెఁ
జెలిమి నాయింతులకు సరసీపురంధ్రి. 53

ఉ. హాళిగభీర నిర్మలతరాశయవృత్తి విరాజమానయై
శ్రీలసమానసారస విశేషవిభూషిత విగ్రహంబునై
లీలఁదనర్చు పావనచరిత్రము దెప్పఁగ సన్నుతించి రా
బాలిక లక్కొలంకురమభాసురరూపము స్వానురూపమున్.

వ. మరియు సరోవరలక్ష్మీవిలాసమందిరంబులో నరవిందంబుల నమందమకరంద సందోహమిళన్మిళిందసుందరీబృందమధుర గానరసాకలనకుతూహల సముత్ప్లవదహినివహ శంకావహ విమల సలిలాంతర్లక్ష్యమాణ బిసనాళపాళికలహాళిఁ గనుఁ గొనుచు, సరసతరమందగంధవాహుండు తనదాక్షిణ్యంబున ననేకపద్మినులన్ దగిలి పరాగచేలంబులందూలించి వలపుల సొలపులన్గలసి మెలంగుచుం దెలిపిన యసమరసానుభావ మున న్విభావింపుచు, నభంగురతరంగభంగివిభాగబహూకృ తాంబరమణిప్రతిబింబకదంబంబు లాంతరాళికరత్నవ్యతికర భ్రమకరంబులై విమలసరోవరస్వరూపంబునకు రత్నాకర తాదాత్మ్యబుద్ధి నంకింపుచుమంజులకంజాత

సుజాతకింజల్కచ్ఛాయాపుంజపింజరితతరంగాంతరసంగతజలావర్తంబులన్దిరుగు పరాగంబులుసువర్ణపుటుముకుంబూదెలతెఱంగున మెఱుంగమర, సువర్ణకారకరప్రసాదితంబులగు కారులతీరునంబొలుచు నికటఖేలాంచచ్చంచలజలపతంగచంచూపుటప్రసారంబుల కబ్బురంబునొందుచు, ననంతరవిద్యోతమాన సూర్యనారాయణుంజుకమలాకరసమాగమంబు బొనర్చుసమయంబున సుమనస్సముదయంబులుల్లసిల్ల వారిమధ్యంబున జలదేవతాచిరంటీనికాయంబు లాత్మబిసవిలసద్భుజాప్రసారంబులంబట్టినతైలపూరప్రదీపితదీపరాజివిరాజమాననకనకదీపికాపాత్రంబులసొంపుసంపాదించు నమందమకరందరసనిష్యందసుందరకేసరవిసరపరిస్ఫురదరుణారవిందంబులయందంబులకుం డెందంబుల నానందంబునొందుచు, మఱియుంగమలకల్హారప్రముఖ నానాకుసుమవితానవినిస్సృతనిరంతరపరాగవిచిత్ర పట్టాంబరాస్తరణ సముదితపరభాగప్రకాశంబై, సరోజశరాస్థానప్రదేశంబనంజాలు నాసరోవరంబు హంసచరణవిన్యాసప్రకాశితాంతరసరోరుహపరంపరాభిరామంబై పావనయోగప్రకటితసౌరభ్యంబును, అనిమిషాధివాసంబై కవిరాజవిరాజమానంబును స్వచ్ఛతరగీతామృతప్రబంధంబై పశ్యజ్జనాత్మప్రతీపాదకంబును, ఇందుశేఖరమందిరంబు చందంబున భృంగిరితసంగీతానుషంగంబును హిమశైలశిఖరంబుకైవడి ననంతవాహినీకలితంబును, భ్రమర

హితంబయ్యు ననేకభ్రమసహితంబును, అప్రసిద్ధంబయ్యు భువనజాతప్రసిద్ధంబునై మనోహరంబగుచున్న నన్నుల పంతునృగా నవలోకించి, యుదంచితగతి నచ్చాంచలాతనూవిలాసలు తదీయజలఖేలనలాలసమానసలగుచు నంత. 55

చ. వలపుల రేనికన్న యని వారిత భాగ్యవతీలలామయా
నల సిరిపుట్టినిల్లిది విహాయసమధ్యమలార! వేడ్క నీ
కొలని భజింతుమేని మనకున్ గమలాతిరసప్రసన్నమం
జులహరిసేవగల్గునని సొంపులుమీఱఁ దటాంచలంబులన్.

చ. నిలిచి తనూలతాంచిత మణీమయభూషణ చిత్రచేలముల్
నిలిపి మొఱుంగువంకలరు నిద్దపుఁబావడ లందగించి మే
ల్కలికిమిటారిగుబ్బల భరంబున మధ్య మసుల్గలింపగా
జలకములాడ డిగ్గి రొగిచయ్యనఁ గ్రొన్నెలరాతిమెట్టులన్.

క. నెలతలు కిలకిలనవ్వుల
జలముల నొకరొకరిమీఁద జల్లుకొనుచు రొ
మ్ముల బంటినీటిలోపలఁ
జెలువమరఁగ నోలలాడెఁ జెలరేఁగు తఱిన్. 58

క. ఓలలన! యోల యనియొక
బాలిక వడినీటఁ గ్రుంకి పద్మాటవిలోఁ
దేలిన దన్ముఖ మలరెను
నాళీకానన్యమగుచు నారులుభ్రమయన్. 59

చ. ఒకచెలి నీటఁ గ్రుంకిడి సమున్నమితాననబింబయై సిరుల్
ప్రకటముగాఁగ నీఁదుతఱి బాభరపాళి సరోజశంక మీఁ
దికిఁ గదియంగఁ గేలుఁగవ ద్రిప్పిన నంబురుహాంతరభ్రమా
భికలనచేఁ దొలంగమికి భీతిమునుంగుచుఁ దేలె దవ్వులన్.

ఉ. శ్యామ లురోజదఘ్న జలసంగతిఁ గేళియొనర్పఁ దద్వికీ
ర్ణామలకేశపాశరుచులంటి సరోజములొప్పెఁ బద్మినుల్
శ్రీమహనీయసౌరభవిశేషములన్ సరిగాని వారిన
మ్మోములఁ జూచి వ్రీడఁ దమమోముల శ్యామికఁ బూనెనోయనన్.

చ. జలరుహగంధు లీకరణి సంతసమొప్ప జలావగాహలీ
లలఁ జెలువొంది పోదము విలాసినులార! పయోజబాంధవుం
డలరె హుటాహుటిం దరలె నంబరమధ్యము సూనసాయకుం
గొలువఁగ వేళయయ్యె నని గొబ్బునఁ దీరము చేరి వేడుకన్.

చ. ధగధగ కాంతులంతట నుదారతమీఱ విచిత్రచేలముల్
జిగిబిగి సోయగంబులను జెల్వగుమేనుల నందగించి ము
జ్జగములు గెల్వ మన్మథుఁడు సానలదీర్చి నిశాతశస్త్రముల్
తగవణిచిత్రకోశములఁ దాల్చినవైఖరిదోఁప నత్తఱిన్. 63

చ. మదనుఁడు ప్రోదిసేయ మహిమందనరారిన కొమ్మలాట నీ
యదనునఁ బల్లవింపఁ దగునంచు వయోమధువంతరక్తి నిం
పొదవఁ జిగుర్పఁ జేసెనన నొప్పుగ హేమవిభూషణావళు
ల్మదమునఁ దాల్చి రింతులు సముత్కటనూనశరార్చనాదృతిన్.

చ. అలరుల గంధము ల్చిగురు రాయితపెట్టి మరందసారస
త్ఫలరుచిరోపహారములు బాగుగఁగూర్చి మనోభవార్చన
మ్ములకరుదెంచెటంచుఁదముమోదమునిూఱఁగఁబిల్చుకై వడిన్
బలుకుశుకీపికావళుల పట్టగు నొక్కనికుంజ వాటికిన్. 65

వ. చేః తదంతరసీమ నామూలాగ్రకుసుమితాభిరామ హేమ మల్లికా మాలతీ వాసంతికా ప్రముఖనిఖిల లతావితానాత్మక పరస్పర నిరంతరాను కీర్ణోపరితలంబు వివిధమణిమాలికాలంకృతంబగు విచిత్ర వితానంపుసొంపున నింపుమిాఱు నితాంతకాంత ప్రాంతమూలంబుల నంతరాంత రాంకురితంబులగు లేమావిలతనూనల నూనపద్మరాగదీపకళికల కళల లీలలు వెలయింప, నవిదూర పరితః పరిస్ఫుతత్ప్రత్తచ్ఛద కదళికాతరువిసరవినిస్రుత పరివ్యాప్తఘనసారచూర్ణంబులు విపులపరిశ్వేతపట్టాంబరాస్తరణంబుల డంబానరింపనవిరళ శుకపిక ప్రముఖద్విజ కులారావంబుల భంగురోత్సవానుకూలమంగళ శాసనంబుల విలాసంబులందియు సాక్షాద్భవదేవతాకల్పితేందిరానందనార్చనామందిరంబుచందంబుదనందనబగు నొక్క లతాభవంతికయం దధివసించితత్రత్యవిచిత్రతరలతాంతంబుల సింహాసనంబు గావించియందుమనోభవు నావాహించి, సుప్రసన్నహృదయలై. 66

చ. మదవతులార యిూరమణి మానసముం బెనఁగొన్నయిష్టసం
పదలు ఘటింప నీమదనిఁ బ్రార్థనసేయుదమంచు భక్తినిఁ

పాదవఁగ ధ్యానసంగతి సముస్మిషదంబుజపత్రనేత్రలై
ముదమునహాస్తతామరసముఃల్ ముకుళింపుచుమ్రొక్కి వేఁడుకన్.

సీ. ధ్యానసమాగమవచోనుమాన సాగోచర
మహనీయ రూపసంపద్వహాయ
ఆవాహనమశేష జీవచేతస్థలీ
విహారణలీలాభి విలసితాయ
అర్ఘ్యమనర్ఘ శీలాభివందితకృపా
రసపూరితేక్షణ ప్రసరణాయ
అభిషేచనముదార విభవలోకత్రయ
రక్షణకార్య విచక్షణాయ

గీ. గంధపుష్పాణి లలితకాంత కాయ్మకాయ
సురభిధూపోభినుత గుణపరిమళాయ
రమ్యదీపోయ మోజోవిరాజితాయ
మధురసఫలోపహారోయ మధిరసాయ. 68

క. అనుచు నుపచారసంగతు
లొనరింపుచు భక్తిఁగొలిచి యుక్తులికఁ బునః
పునరభివాదన పరలై
వనితలు ప్రార్థించి రపుడు వారిజబాణున్. 69

క. జగదేకపూజ్య నీకున్
మగువల మిడుచిగురు విరులమందమె సారం
గగుఃఋఁడవగు నీవవ్వయిం
పుగఁదగు నాళీకధర్మమునఁ గైకొనఁగన్. 70

సీ. అళివేణిఁ బ్రోవుమీ యళిజాల సద్గుణ
జలజాక్షిఁ బ్రోవుమీ జలజబాణ
కలకంఠిఁ బ్రోవుమీ కలకంఠపరివార
శుకవాణిఁ బ్రోవుమీ శుకతురంగ
కుసుమాంగిఁ బ్రోవుమీ కుసుమకల్పితచాప
హరిమధ్యఁ బ్రోవుమీ హరితనూజ
మదవతిఁ బ్రోవుమీ మదహంసపరిసేవ్య
చంద్రాస్యఁ బ్రోవుమీ చంద్రసచివ
గీ. కిసలయాధరఁ బ్రోవుమీ కిసలయాస్త్ర
మానినీమణిఁ బ్రోవుమీ మానమథన
ఘనగుణాఢ్యను బ్రోవుమీ ఘనసవర్ణ
రుక్మినృపకన్యఁ బ్రోవుమీ రుక్మవసన. 71

వ. అని యిట్లు ప్రార్థించి యుత్సవాంతం బొనరించి మదనదేవతా ప్రసాదరసానుభవ మంజుల మనఃకంజాతలగు సజ్జాతరూప తనూవిలాసలు రాజకుమారికారత్నంబు ప్రియురత్నంబున నుపాంతకాంత వసంతోపవనంబగు విహారభవనంబునకుం దోడ్కొని వచ్చు నవసరంబున. 72

చ. సమయసమాఖ్యుఁడంబురుహశాత్రవకింకరుఁడుద్ధతిన్ మహో
ద్యమగతి వచ్చి తత్కువలయంబుల నుగ్రకరానుషక్తిఁదా
పము భజియింపఁజేసి యరిపంక్తులఁ బెంచిన నేరమెచ్చుచున్
ద్యుమణిని నేలమాలియను ద్రోచెనన౦దగెఁ బొద్దు గ్రుంకినన్.

గీ. యామినీ మదగజయాన యాన వశసి
సమయపటరంజకుఁడు తదీయ మహితాంబ
రమున కనురాగరంజనం బమరఁజేసె
ననఁగఁ దగె రక్త సంధ్యాభమగుచు సంధ్య. 74

క. వియ దురుసరసీ సీమన
మయజాలకుఁ డుదయ దృఢమయ మీనములన్
గయికొనఁగ నీలి జాలము
రయమున నైచెనఁ దమము ప్రసరించె వడిన్. 75

గీ. తారకలు మీఱె రేనెలంతయు బ్రగ
హింప శశివరుఁ డరుదెంచు నెడ దిశాపు
రంధ్రు లపుడు స్ఫురఫుఁ జప్పరంబునందుఁ
గూర్చి కట్టిన ముత్యాలగుత్తులనఁగ. 76

క. వలరాజు విరహిజనముల
నలయింపఁగ దాడివెడలు నపుడెత్తిన యు
ల్లలితపతాకాగ్రమునన
తులిత మకరశోభ యనఁగఁ దోలి తెలుపలరెన్. 77

గీ. అంత నుదయాద్రి యను భద్రదంతి నెక్కి
రూఢిగను రాజు ముందర రోచులనెడు
వెండి చుట్టీలు మొనలచే పిఱుగఁబొడిచి
యిరులఁ దఱిమి కిరణ బలం బెంచె దివిని. 78

క. కైరవిణీ విటుఁడు దిశా
వారసతీచయముపైని వలపొలయఁగ గ
ర్వారరజమ్ములఁ జిమ్మెను
నారహి వెన్నెలలు దనరె నవ్యప్రభలన్. 79

సీ. కొండలన్నియు వెండి కొండలై యలరారెఁ
దీవులన్నియుఁ దెలిదీవు లయ్యె
ఖగములన్నియు హంసఖగములై తెలివొందె
నేఁచులన్నియును మిన్నేఁచులయ్యె
జలధులన్నియు సుధాజలధులై విలసిల్లె
రసములన్నియు పాదరసములయ్యె
విరులన్నియును మల్లెవిరుల యందమునొందెఁ
దరువులన్నియు దేవతరువులయ్యె

గీ. నప్పు డుద్వేల భువనపర్యాప్తగాఢ
సంతమస వంశ నిచయసంత్రాశకాచ్ఛ
సాంద్రచంద్రప్రభామృతసారపూర
నవకలితసమ్యగవగాహనంబు లగుచు. 80

వ. ఈ లీల లలితజలజభవాండకలశంబునకున్ గలాయి బోన
రించిన పోలుపు వెలయించు నప్పుడు వెన్నెలలు గాయించు
కలువలచెలి జగతి నఖిల విరహులంగలంగింపుచు నిజవిహార
భవనప్రాంతంబునకుం డాసి జాలక మార్గంబుల నలరు విలు

తుని పుంఖానుపుంఖ పరిక్షిప్త మల్లికాకుసుమ శరపరంపర లనం జొనుపు కిరణజాలంబున హృదయాంతరమదనతాపాన లంబు దీపింప సహింపరానివేదనన వ్విదర్భరాజ తనయ తన యనుంగుచెలులంగను మొఱంగికురంగటంగరంగుచు మెఱుం గమరు కురంగభృన్మణి మయ వేదికా తలంబున మేనుజేర్చి పొరలుచు నప్పరిసరంబున నొప్పగు గొప్పకప్పురపుటనంటుల నుప్పతిల్లు కప్పురపుసమారంపు వలపు లొలయించు మల యానిలుని కలనలకునులికిపడి లేచి రాజిల్కతేజీల హేషా రవంబులకుం గలకంఠ వరవీరభటహుంకారంబులకు నహం కారంబు దెచ్చుకొని మచ్చరంబునన్ దనపయిదండెత్తివచ్చిన పచ్చవిల్తుబలంబుల వేలంబిడి గదిసెద నటమీఁద నెట్టులైనం జక్కనయని తెగువసేసిన యరియుంబలె నవ్వాలి నిలమోపవ నాంతరంబునకునడువ నడుఁగులిడు నయ్యెడనడరి తోడిచేడియ లందంద నరసి వీరిసి విప్పలరు కప్పురపుతిప్పల నొప్పు మిగులు చరణకిసలయ విన్యాసంబుల చొప్పున నప్పువుఁ బోఁడిం గప్పునం గవయుచు. 81

క. అవునమ్మ చెలియ యెంతటి
జవరాలవె యింటి నిటకు సాహసమునరాఁ
జివురున్ గత్తుల బోనిది
గవయుదురే యెట్టివెడఁగుగబ్బితలైనన్. 82

చ. అదయుఁడు పాంథలోకనిచయాంతకుఁడీవలరాజు వానిసె
మ్మది కనుకూలు రీపవనమాధవచంద్రులు నమ్మఁగొల్చిన
ట్టిదళము కీరకోకిలమిళిందము లీవ బలావతంసమై
యెనుటి బలంబు నాత్మబలమెంచక యిట్లురుదెంతువే సఖీ.

క. అని దూఱి వనిత లెంతయుఁ
గనికరమునఁ జెలియ తాపకలనలకును దా
మును వేఁగుచు వినువీథిని
మొనకొను శశియుగ్రకిరణముల గోరువకన్. 84

క. చెలి కలువగంటి యనుచున్
గలువల చెలివయ్యు నేల కానవు చంద్రా
తలఁపఁ గళాగతివాఁడవు
నిలుకడ నెనరుండ నేర్చునే నీకెందున్. 85

చ. కడు సుమనఃప్రకాండకునిఁ గాలనిగాఁగనె గాని శూలి నీ
గడుసుఁదనంబు గానఁబడుఁ గానఁడు గాగను గాయచంద్రహా
యుడుకులు వోసికొందఱఁట రోఁటు రోయుట రోసులేదు నీ
కడలుచుఁ దండ్రియుఁర్చుగదరాయదె రామదిరాక్షి నేతురా.

క. అనిచందురు నిందింపుచు
ననదూపుల గములఁ గుములనాటించి సతిన్
మని కితమందించిన యల
మనసిజుపైఁ గదలుకొన్న మచ్చరమలరన్. 87

సీ. నీతల్లి దైవతజాత జీవనదుఁడై
నలసుధావారాశి యత్మజాత
నీతండ్రి వితతవిఖ్యాతి భక్తాపదు
ద్ధారకుండగు జగత్కారణుండు
నీయన్న సంతతామ్నాయముల్ సృజియించు
నవ మతి శాలియైన పరమేష్ఠి
నీమేనమామ సన్నిహిత దరస్ఫూర్తి
నిరమించు సర్వజ్ఞ శేఖరుండు

గీ. సరవి నీరీతి నుత్తమసంప్రదాయ
రూఢివై యుండి వంశవిరుద్ధధర్మ
ముత్పలాశుగతాదరోద్యుక్తి పూని
శ్రీరుపుల నేఁచు టేమేర క్రూరమార. 88

చ. మునుపె యరూపభూతమవుమూర్ఖతనమ్మున వెన్కఁబల్మిచేఁ
దనువుదొఱంగి భూతమగు దర్పకుసంగతిఁ జెందుచుం బ్రకం
పనయబలాజనంబులను బాధలఁబెట్టెద వింతెకాని ని
న్నొనర నిరోధపెట్టు బలుయోగులచెంతకుఁ జేరలేవుగా. 89

క. అనయము ననలముతోఁ బొం
దొనరింపఁగఁ బుట్టినట్టి యుగ్రుని నిన్నున్
జనునె జగత్ప్రాణుండనఁ
గ నమో యబలాజనప్రకంపన పవనా. 90

మ. అని నిందించెడు మానినీమణుల సాహంకారవాక్యంబులన్
విని రోషంబున గంటగింపు దవరన్ విస్ఫూర్తి నాత్మేశుతో
నొనరం దెల్పఁగతిం బికాళి పలుక న్యోషావళింపంబు న
మ్మనమత్యంతముళీలమూర్ఛఘటి యింపన్బాలెఁబూసెజ్జపై.

క. అపుడాళీజనములయో
కపటాత్ముఁడు మదనుఁడనుచు గణుతింపక మే
మపరిమితభక్తి నొసఁగిన
యుపచర్యల కిట్టి ఫలము నొందితి మిచటన్. 91

క. అనుచున్ గలకం జెందఁగ
బని లేదికఁ జివురుసెజ్జపై నిడి వేగం
బున జలువయొలరుపనులను
మనుపఁగవలెఁ జెలియనని, యమందోద్యమలై. 92

సీ. కలువరేకులఁ గన్నుఁగవదాల్చె నొక్కతె
చిగురుఁగెమ్మోవిపైఁ జేర్చె నొకతె
అలితముక్తాహార మలరించె నొక్కతె
బిసముల భుజపాళిఁ బెనచె నొకతె
కేలఁ గ్రొందమ్ములు గీలించె నొక్కతె
చందనంబలఁదెఁ గుచములనొకతె
పన్నీరు నెమ్మెనిపైఁ జల్లె నొక్కతె
పదములఁ బుష్పాదుల్ పొదివె నొకతె

గీ. మల్లెరేకుల యుపధయును ర్చె నొకతె
విమలతర తాళవృంతంబు విసరె నొకతె
పచ్చకపురంపు వాసనలిచ్చె నొకతె
లలితమృదువాక్సుధాధారఁ దెలిపె నొకతె. 94

క. ఈలీల ననుఁగుఁ జెలియలు
శాలికఁ దెప్పిరలఁ జేసి భాసురశుభవా
ర్తాలాపకలనల చే
లాలసదతి నిపుణసరణి లాలించుతఱిన్. 95

చ. సరసిజ నీ ధరాత్మభవ చంద్రదశాననుచెంత నుత్పలా
దరణసగంధవృత్తిఁ గని తాపముఁ జెంది కృశింపుచున్న య
త్తఱి సమయాంజనాసుతుఁ డుదారత రేవ కరాంగుళీమణి
స్ఫురదురుముద్రఁ దెచ్చెనఁ బొల్చెను వేసవ చుక్క తూర్పునన్.

మ. తననాథుండపరాశ జెందెనని సంతాపంబునన్ యామినీ
వనజాక్షీమణి హైమశీకరలవవ్రాతచ్ఛలాశ్రుచ్ఛటల్
కన దిందీవరలోచనాంచలములన్ గన్పట్ట నిట్టూర్పు పు
చ్చెను నాఁ దెమ్మెరలుల్లసిల్లె జలజశ్రీగంధవాహంబులై. 97

శా. వేళావల్లవి యబ్జజాండమనులోవిన్యాంద్రచంద్రప్రభా
జాలోద్వేల దధిన్ మథించు తఱిఁ దత్సారంబు లేచెంతకున్
లీలన్ రాఘటియించె నానపుడు నాళీకారి యన్నేకనన్
బ్రాలెం బల్చఁగనయ్యెఁ దన్మథిత తక్రస్ఫూర్తి నవ్వెన్నెలల్.

గీ. అంత రహిఁడించెఁ దారక లంబుజారి
యామినీకాంత గదిసిరతాంతవేళ
లలితగతి డిగ్గ గగనతల్పంబువంక
మిగులసలఁగిన పువ్వుల మొలపుదోఁప. 99

శా. పీడెన్ పాండురచంద్రికానికరముల్ వెల్వెల్లనయ్యెన్ దిశల్
వాడెం గైరవజాలముల్ మధుకరీవారంబు లత్యంతమున్
బాడెం గానకళావిజృంభణగతిన్ బద్మాటవీసీమలన్
జూడంజూడఁగఁ జేరెఁ జంద్రుఁడు పరక్షోణీధరోపాంతమున్.

చ. కమలిని యుల్లసిల్లఁ ద్రిజగంబుల వేడుక పిక్కటిల్ల న
కుముదిని దల్లడిల్ల మదకోకిల కీరమయూర నాదముల్
క్రమమునఁ దేజరిల్ల వలరాయనిహుంకృతి సన్నగిల్ల నిం
పమరఁగఁ గమ్మదెమ్మెరలయందములల్లఁ బ్రభాత మొప్పగన్.

గీ. శశినిశాచర మోహితాబ్జ హారిసైన్య
వితతి వెలయింప సహయ మారుతసుతుండు
దీసితౌషధి శైలంబుఁ దెచ్చెననఁగ
నుదయగిరిచెంత భానుఁ డభ్యుదయమందె. 102

శా. విశ్వక్షోణి వరార్చితద్విపఘటావిఖ్యాతదానాబ్ధిశ్రీ
విశ్వాసోపగతద్విరేఫనినద ద్వేశ్యోత్తమాస్థాన స
ప్తాశ్వాగ్ని ప్రతియానితేజ జనతాపాశేషనిర్వాపకృ
చ్ఛశ్వత్సత్య వరాభిధానకపురీసౌభాగ్యకందాయితా. 103

క. మాన్యాగ్రేసర భవ్యాం
కన్యకృత నిఖిలరాజ కవిజననయనా
నన్యవిధేయానంద వ
దాన్యకృతి ప్రవణముఖసుధాకరబింబా. 104

క. మోహనవసుధాదాన దు
రూహాతిక్రమణ సాహసోద్యమ భాగా
జీహలుశ్చైనతనూభవ
శాహుశిరశ్ఛేది చక్రరాజిత హస్తా.

లయగ్రాహి.

అర్యమకులాభరణ సూర్యవనసాదరణ
శౌర్యనిటలాక్షయనివార్య రిపుశిక్షా
కార్య పరతంత్రనృప వర్యనుతమంత్ర
యవధార్యగుణజాల శుభచర్య ఘనలీలా
ధైర్య జితభూరి ధరనార్యభినవాబ్జ శర
హార్యమితరామ చరితార్యకల నామా
ధుర్యరసపోషణ విహార్యధిక భాషణ
యనార్యజనదూర కృతిధుర్యనుతశౌరీ. 106

గద్య.

ఇది శ్రీ లకవరసుమనోగిరిధామ రామచంద్రచరణార
వింద మరందాస్వాదన సమాసాదిత నిరవద్య
సాహితీరసవిభావిత కవితాతిరేక రేకపల్లి
సూర్యనారాయణ తనూభవ సకలవిద్వ
త్కవిజనానుగ్రహ సనాథ సోమ
నాథ ప్రణీతంబయిన రుక్మవతీ
పరిణయాభిధాన మహా
ప్రబంధంబునందుఁ
చతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

రుక్మవతీపరిణయము.

పంచమాశ్వాసము.

శ్రీ రమణీరమణపదాం
భోరుహ భృంగాంతరంగభోగజితసునా
సీరా సూరినికరమం
దారా గోపాలరాయ నరవరగేయా. 1

వ. అవధరింపు మారుక్మవతీ పరిణయకథాసుధారసప్రసూత మాధుర్యానుస్యూత చేతుండగు సూతుండు శౌనకాద్యఖిల మునివరుల కెఱింగించిన తెఱంగున నప్పాండవకులమండనుండగు పరీక్షిన్మహీమండలాఖండలునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 2

ఉ. అంత విదర్భభూమివరుఁ డాత్మహిత ప్రకరంబుతోడ న
భ్యంతరసీమ మంతనమునందు ప్రసంగముఁ దెచ్చి మత్కులం
బెంతయు దేజరిల్ల జనియించిన పుత్త్రిక బొమ్మ పెండ్లికిం
గాంతుని జూడఁగావలయుఁ గావున నెట్లు విచారసంగతుల్.

ఉ. భాను సుధాంశువంశ భవభాసితముఖ్యనృపాలమండలిన్
భూనుత చర్యుఁడైన పరిపూర్ణవిలాసకళాధురీణునిన్
మానవతీవతంసమగు మద్వరపుత్రికి నర్హమౌ యోగ మిం
పూనఁగ నెంచుఁడీ ధర నుదారవిచారులు మీరలందఱున్. 4

సీ. లాలితజగదేక లావణ్యశాలిని
కన్యకారత్నంబు కాంతుఁ సేయు
సముదగ్రవైభవాఢ్యుఁడైన వరునకుఁ
దనయ నర్పింపఁగాఁ దలఁచుజనని
సకలవిద్యాతత్త్వపారజ్ఞుఁడౌ నాత్మ
భవుఁ గూర్పఁ దండ్రి సంభ్రమము నొందు
ఘనసత్కులప్రసూతునికిఁ గన్యకనీయ
నభిమతింతురు బాంధవాప్తజనులు

గీ. జగతి నీరీతిగలదు విచారకలన
నామనం బిట్టి సకలగుణంబులోగిని
గలిగి తగియున్నచోటుగాఁ గాంచి ముద్దు
గుమ్మ నొసఁగంగఁ గోర్కెలు కొనలుసాగు. 5

క. నెరవుగ సకలగుణంబుల
ధరణిందన సమతగలిగి తగియుండినచో
టరసి కుమారిక నిచ్చిన
సిరిమెరయునటంద్రు గాదె? చేకొని తజ్జ్ఞల్. 6

చ. అనవిని బాంధవాప్తజను లానఁదవిస్ఫురితాంతరంగతన్
జనపతితోడ నిట్లనిరి సజ్జనకర్ణరసాయనంబు మీ
ఘనతరవాక్సుధారసము గాంచఁగ నిట్టి గుణోత్తమంబులన్
గనఁదగు రాజనందనుఁడు గల్గుటభాగ్యముగాదె భూవరా!

చ. జలజభవానుకూల్య మెటు చక్కఁగ నున్నదొ కాని, మామతం
బలరును గన్నె కెద్ది ప్రియ మట్టిదె; సల్పిన రూపమున్నచోఁ
గలుగు సమస్తసద్గుణనికాయము; దీనికి సాక్షిగాఁగ ని
ర్మలమతి నీదుచెల్లెలికుమారుని మారునిఁ జూడు భూవరా!

గీ. రుక్మవతికన్య నెమ్మది రూఢినెంచ
వరుఁడు ప్రద్యుమ్నుఁ డగుట సుందరత మెఱయ
నిస్తులోదారసంపత్ప్రశస్తికలన
నర్హయోగంబు సకలలోకైకహితము. 9

వ. అని హితోచితప్రకారంబుగ విన్నవించు నయ్యాప్తజనుల
పలుకులు నిజాభిమతార్థకలితంబులగుటకు సంతసించియు
మాధ్యస్థ్యైక శరణుండగుచు నమ్మహీకాంతవరేణ్యుం డఖిల
జగజ్జేగీయమాన వైభవ కళారమ్యంబగు స్వయంవరమహో
త్సవంబునకుం జతురంబుధివలయిత వసుమతీచక్రంబునం
గల రాజలోకంబు రావించి కన్యకారత్నంబునకుం దన్మనో
హరుండైన వరునిం బెండ్లి యొనర్చెదనని నిశ్చయించి, శుభ
కార్యధురంధరులకు బంధుపురోహితామాత్యవరులకున్
దత్తత్కరణీయంబుల నియోగించిన, వార లమందానందరస
నిష్యందకందళితహృదయారవిందులై. 10

సీ. విశదంబుగా నల్లదిశలస్వయంవర
గరిమఁ జాటఁగఁబంచి నిరుపమాన
మణినిబద్ధానేక మహితవీధీకుడ్య
భాగము ల్మెఱుఁగార బాగొనర్చి
సౌధగోపురచంద్రశాలాదిభవన రా
జముల నెంతయు వింతసౌరు దీర్చి
యభినవచిత్రలేఖాభిరంజన లీల
లలరించి శుభకుతూహలము మీఱఁ

గీ. బురము గై సేసి రపుడు విస్ఫురితతత్స్వ
యంవరాలోక నాదరణాగమిష్య
దఖిలనరలోకపాలమోహాన విరాజ
మానతరశోభనశ్రీల నీనుచుండ. 11

చ. రతనపుఁ జప్పరంబులను రాణదలిర్పఁగఁ గట్టిరంతటన్
వితతమహార్హహేమమయవిస్ఫుటశోభివితానపాళియం
దతులమనోజ్ఞవైఖరులనందఁగ మౌక్తికగుచ్ఛమాలికా
వితతులు సంఘటించిరి సవిభ్రమకౌతుకసంభ్రమంబునన్.

చ. నిరుపమకీర్తి రుక్మిధరణీతలనాథకుమారికాస్వయం
వరవిభవంబుఁ గాంచ ఫణివల్లభదంపతు లప్పురంబునన్
బరువడి నిల్చిరోయనఁగ బాగుదలిర్చెను నాగవల్లికా
పరిగత పూగకాండయుగపాళులు రత్నగృహాస్యసీమలన్.

మ. వివిధానర్ఘ్య మణివ్రజంబు లపుడుర్వీపాల మూర్ధన్యగే
హవరద్వారములన్ సువర్ణమయ సూత్రైకాప్తిచేఁ దోరణీ
భవదాకారముఁ బూనుచుం దెలిపె భూపాలోత్కరం బిట్లు రు
క్మవతీమోహకుఁడైక బద్ధతఘటింపన్ బంతిగాఁ గల్గుటన్.

క. కదళీతరువులు నాటిరి
సదనబహిర్ద్వారపార్శ్వజగతిని నవసం
మదమున రుక్మవతి శుభా
భ్యుదయాంకస్ఫురణదాల్చి పొలుపు వహించెన్. 15

ఉ. అలఘు శుభప్రయత్నకలనాదరణంబున నుద్ధృతంబులౌ
జిలుగుమెఱుంగురంగలరుచీరెలు గట్టినకేతనచ్ఛటల్
పొలిచెను విశ్వతోముఖతఁ బూని పురేందిరబాహులెత్తి భూ
వలయ వసుంధరాధిపుల వారక రమ్మనిపిల్చుకైవడిన్.

చ. సకలదిగంతవిశ్రుత లసద్విభవోన్నతరుక్మభూమిపా
లకతిలకాత్మజాసుగుణ లంబితపాశవశాంతరంగులై
చకచకితప్రభాపటల చారుహిరణ్మయకేతనచ్ఛటా
ప్రకటమహానుభావులగు పార్థివముఖ్యులు వచ్చునయ్యెడన్.

శా. చారు ల్వారల రాకదెల్పఁ బహుతోషంబాది గంభీర తూ
ర్యారావంబులు భోరుకల్గ నిజసైన్యానీకము ల్గొల్వ వి
స్ఫార శ్రీయుతుఁ డవ్విదర్భధరణీపాలావతంసుండు వే
క్ష్వేళన్ వేడ్క యథార్హసంగతినెదిర్చెన్ వైభవోదగ్రతన్.

సీ. పాండ్యకోసలసింధు పార్థివేంద్రులతోడ
మగధావనీపాల మణులతోడఁ
గురుకేరళలాట ఘూర్జరేశులతోడఁ
బాంచాలసౌరాష్ట్ర పతులతోడ
ద్రవిడకర్ణాట బర్బరమహీశులతోడ
శకసాల్వభూమి పాలకులతోడ
మత్స్యాంధ్ర కేకయక్ష్మావల్లభులతోడ
భోజకళింగ భూభుజులతోడ
గీ. మఱియుఁ జతురబ్ధి వలయితక్ష్మాతలాధి
కలితమహనీయ రాజపుంగవులతోడ
నెదురుకొని తెచ్చి మణిమయసదనములను
సర్వమగుభంగి విడియించు నవసరమున. 19

శా. యుద్యోగంబునఁ గామినీజనసమ్యఁ బోవ రాజాధిపుల్
సద్యోభిన్నఘనస్వయంవరకథాసంసక్తులై వెండి హృ
ద్యోపద్యద్యుతిభజింతురట్టి హరితాద్రూప్యానుభావాఢ్యుఁడై
ప్రద్యుమ్నుఁడు విదర్భరాజతనయాపాణిగ్రహోత్సాహియై.

సీ. విజయమంగళతూర్య వితతవాద్యధ్వాన
విభవంబు దిక్కుల వీఁకఁ దనర
ఘనకేతుజాత సంఘటితకాంచనచేల
కాంతు లంబరవీధిఁ గ్రమ్ముకొనఁగఁ

నవరత్నమయభూషణ పరస్పరోద్ఘృష్ట
ణజరేణువులు ధరందళముకొనఁగఁ
బటుతరచతురంగ బలసంఘమహిరాజ
ఫణమండలమునకు భరముసేయ

గీ. నఖిలలోకైక విజిగీష నతిశయిల్లు
ప్రాభవస్ఫూర్తి నరుదెంచె భవ్యతత్స్వ
యంవరాయాత నిఖిలధరాధిపతిస
మాజమగు కుండినపురాధి రాజమునకు. 21

వ. ఇవ్విధంబున ననంతవైభలోదీర్ణంబుగ యదువృష్ణిభోజాం
ధక కురువంశ్య ధరాధిప చతుర్విధవాహినీపరివృతుండై
ప్రద్యుమ్నుండు విదర్భదేశంబుఁజొచ్చి కుండినపురానతి
దూరాగతుండయ్యె, నంతఁ దద్వృత్తాంతంబు చారులవలన
నెఱింగి రుక్మిభూవిభుండునుం దనమేనల్లుని రాకకుం బ్రియ
మునొంది బంధుమిత్రామాత్య పురోహితపరివారసహితంబు
గా నెదుర్కొనియె నప్పుడు. 22

సీ. ఇరుదళంబు లనేక హేళిమ్రోయించిన
దుందుభిధ్వాన సందోహపటిమ
యుభయసేనానీక శుభతరాధ్మాత శం
ఖారవసముదయోదారకలన

యొండొరుల బలాళినొనరించు మంగళ
కాహళనాదసంఘాతగరిమ
రెండుమూఁకలయందు మెండుగానలరించు
వందిబృందస్తోత్రవైభవంబు

గీ. నొక్కగతి భోరుకలుగుచు నొప్పమిగిలి
సకలభువనంబులందు నిండుకొనె నప్పు
డౌర శబ్దమయబ్రహ్మమనుచు వేడ్కఁ
బురజనంబులు విస్మయస్ఫురణఁ దనర. 23

సీ. మకరాలగొడుగుల ధగధగప్రభలు ము
క్తాతపత్రశ్రీల నలముకొనఁగ
నాళీకమణికేతనచ్ఛటాద్యుతులు బం
గరు సిడంబులరుచుల్ గౌగిలింప
శుభతూర్యనాదవిస్ఫురణము ల్బైరికా
స్వనమహార్భటులతో సందడింప
ఘనతరచామరోత్కర కాంతలసనముల్
తెలివన్నె సురటీల దీప్తిఁ బెనఁగ

గీ. లలితగతిఁ జెంది శుభకుతూహలము మీఱ
నెలమివైదర్భ చతురంగబలము లపుడు
గలసి యదువీరసైన్యసంఘములతోడ
నలఘుతరవైభవానోన్నతులఁ జెలంగ. 24

ఉ. కూరిమి మీఱ రుక్మినృపకుంజరుఁ డయ్యదువంశభూషణున్
భూరి యశఃప్రవాహపరిపూరిత పద్మభవాండగర్భు నా
కారగుణాతిరేక జనకప్రతిమాను మహానుభావునిన్
మారుని జూచి వేడ్క బహుమాన మెలర్పఁగఁ గౌఁగిలించుచున్.

చ. మనమున వేడ్క లూరఁ బలుమాఱును జూచుచు నాత్మసోదరిన్
వనరుహలోచనుం గుశలవార్తల నారసి బాంధవావళిన్
వినయ మెలర్పఁగా నడిగి విస్తృతవైభవ నిర్జితామరేం
ద్ర నగరమైన కుండినపురంబునకుం దగఁ దోడి తేఁగన్.

చ. హరితనయాగ్రగణ్య చతురంగబలాళి యనేక భంగులన్
బురవరసీమఁ జొచ్చుగతి వొల్పఁ దపాత్యయనూత్న నాభి య
త్సరిదవతంస వీచి చయ సమ్మిళితోరు సహస్రవేణికా
స్ఫురణలఁ దాల్చి రత్ననిధిఁ జొచ్చినకైవడిఁ దోఁప నత్తఱిన్.

గీ. భద్రదంతావళము నెక్కి భవ్యవిభవ
లీలఁ బురవీధి నరుగు గోపాలదేవ
తనయ వదనాంబుజంబుపైఁ దారసిల్లె
పౌరవనితావలోకన భ్రమరచయము. 28

చ. తరుణులు సౌధజాలకపదస్థగితానన చంద్రబింబలై
సరస నిరీక్షణాభిహితచారుతరోత్పలరాజిచే స్వయం
వరణ శుభంబుఁ జెందుమని వారకసేసలు జల్లుకైవడిన్
హరి తనయావలోకన విహారముసల్పి రతృప్తచిత్తలై. 29

చ. అతనుఁడె కాఁడె యర్థగణిపాత్మజ నెమ్మది నున్నవాఁడు సం
గతి నితఁ డమ్మనోభవుఁడె కాఁడె జగత్త్రియమోహనాకృతిన్
నుతిగని రుక్మిణీసతి తనూభవుఁడై జనియించె వీని స
మ్మతి వరియింపకన్య నృపమండలిపైఁ గనువిచ్చి చూచునే.

ఉ. సుందరభావమెంచగఁ వసుంధర నెవ్వని యంశ మందుఁ జే
పొందుగ నేమనోహరుని పూనికచే యువతీ యువాళియం
దందము మీఱు మోహములునట్టిమహాత్ముఁడె మన్మథుండె యిం
పొందఁగ నీతఁడౌట మఱియొక్కరుఁ డీతనిఁ బోలనేర్చునే.

క. అనుచుం దనుఁ గనుఁ గొను న
వ్వనజాక్షుల దృక్చకోరవారమ్ముల నా
ననచంద్రకళాస్ఫురణల
మనుపుచుఁ బ్రద్యుమ్నుఁ డగ్ర మణిమయ వీథిన్. 32

మ. చని జాఁబూనదదివ్యమంచక సమంచద్రాజ కాస్థాన సీ
మను రుక్మిక్షితినాథ దర్శిత లసన్మాణిక్యసింహాసనం
బున భాసిల్లె నుదారమోహన కళాపూరప్రసక్తి న్నిజా
నన చంద్రుండు సమస్తచిత్తాధురత్నంబుల్ గరంగింపఁగన్.

క. నిరుపమలావణ్య కళా
భరితుండగు మరుని వజ్జఁ బార్థివ తేజ
స్ఫురణలు రహిఁడించి తగన్
గరదీపముచెంత దీపకళికల భంగిన్. 34

వ. ఇవ్విధంబున ననురూపరూపరేఖావిలాససంపదల నింపు దళుకొత్తు నఖిలమహారాజకుమారరత్నంబులు పతింవరా వరణైక తాత్పర్యంబున వివిధ శృంగారచేష్టా విశిష్టమానసులగుచు, నిష్ట గోష్ఠి సంగతి నంగీకరింపుచున్నం గనుంగొని సంతోషతరంగితాంతరంగుండగుచు రుక్మిధరాకాంతుండు సామంతాప్తబాంధవ వర్గంబుతోడం దన హజారంబునకుం జని యంతఃపురైకాంత మణిభవంతి కాంతరంబున నున్న రుక్మవతికి స్వయంవర యోగ్యప్రసాధనంబులం దీర్పుఁడని ప్రసాధికల నియోగింపుచు నొక్క ప్రౌఢభామిని ప్రతిభావతియను, యథార్థాభిధానంబున విలసిల్లుమం దైవవరంబునం జిరకాలజీవిని యగుట విదిత పురావృత్త స్వయంవరాదిమహోత్సవాగత ప్రకట నానా రాజవంశానుచరిత యగుటం దెలిసి పిలువంబంచి. 35

క. ప్రతిభావతి యన సతతము
నుతి గాంచిన దాన వీ వనూన ప్రౌఢిన్
జతురంభోధిపరీత
క్షితితలమునఁ గలుగు రాజసింహులు వీరల్. 36

క. కుల శీల పౌరుషంబులు
దెలుపుచు మన రుక్మవతికి ధీ చాతుర్యం
బలరఁగ నీ రాజ కుమా
రులఁ జూపుము వేఱువేఱ రూఢి మెఱయఁగన్. 36

వ. అని యానతిచ్చినఁ బ్రసాదంబని సఖీవతంసంబగు ప్రతిభా
వతి యనేక వయస్యాజన పరివృతయగు నక్కన్యకామణిన్
గనక మయ చతురంతయానంబున నిడుకొని రాజమార్గం
బునకుం దోడ్కొని వచ్చిన. 38

గీ. వదనలావణ్య సుధ ధరావర నిరీక్ష
ణామరశ్రేణులకుఁ బంచ నవతరించు
మోహినియుఁ బోలె నారాజముఖ్యతనయ
లీల నరుదెంచె మణిమంచ పాళికపుడు. 39

గీ. రమణి వదనేందుచంద్రికా ప్రసరమునను
రాజమణిసంఘముల మనోరాజమణులు
గరఁగి ప్రవహించి శేషాంగ నిరుపమాన
సరసలావణ్య సాగర సక్తిఁ జెందె. 40

క. ఈలీల రాజవర్యుల
పాలికి గదియించి వేడ్కఁ బ్రతిభావతి యు
ద్వేలతరవచనచాతురి
బాలామణితోడ ననియెఁ బ్రాజ్ఞత మెఱయన్. 41

ఉ. ఓదళితేంద్రనీల నికరోపమ తాలకజాల ! బాల ! యీ
మేదినిభర్తఁ జూచితె సమీహితభోగకళాధురీణు న
త్యాదరకల్పితాధ్వరమహామహిరంశవిశేషతర్పితేం
ద్రాదిసుపర్వ మాగధు యదార్థ విభాసిఁబరంతపాఖ్యునిన్.

చ. సవనములందు నీతఁడు ప్రసన్నతఁ గైకొని వచ్చు దేవతా
ప్రవరులు తత్ఫలంబులిడ భాసురలీల నిరంతరప్రశ
స్తవిభవముల్ సెలంగ వసుధాతల మింద్రపదంబుగా నొన
ర్చువిమలకీర్తి కల్పతరు సూనపరీమళ వాసితంబుగన్. 43

గీ. రమణి! యీరాజమణి నీకు రాజ్యలక్ష్మి
తోడ సాపత్న్య మొనరించి వేడుకలర
ననుపమాకల్ప భోగభాగ్యైక కలన
నేలుఁ గావుత దాక్షిణ్య శాలియగుచు. 44

క. అనవుడు నానరపతి నా
ననసాచీకరణయుక్తి నాకీరత్నం
బనుగ్రహ భాజనుఁగా
నొనరించినఁ దెలిసి సతి యనూనప్రౌఢిన్. 45

క. చతురంతయానధూర్వహ
వితతిని గనుసన్నఁ జేసి వేఱొకధరణీ
పతిపాలికి గదియింపుచు
సతివనుఁ దన్మహిమఁ దెలిపె హర్ష మెలర్పన్. 46

శా. అంభోజాత దళాయతేక్షణ! కటాక్షాధారుఁగాఁ జేయు మీ
గంభీరాహవరంగసంగతరిపుక్ష్మానాథ మూర్ధేభ రా
ట్కుంభోత్పాటనకేళిచంక్రమకళాటోపోగ్రపంచాస్యు నీ
కాంభోజక్షితిపాల చంద్రుని శుభాకారా పరస్వాంతజున్.

గీ. ఇంతి యీమహీభుజుఁ బరిగ్రహించితేని
యుభయభుజపాళులను నిన్ను నుర్విసతిని
సిరి మెఱయఁదాల్చి తనదు దాక్షిణ్యమంతఁ
దెలుపఁగలఁడమ్మ సతతంబు వలపుమీఱి. 48

క. అన విని వనితారత్నము
గొనకొని యవ్విభునిసరకు గొనక వ్వలికిన్
జనుటకు భ్రూవల్లీ వే
ల్లన మొనరింపఁగ సఖీ లలామయు వేడ్కన్. 49

క. ఆరాజువలనుఁ బాపుచు
నారాజీవాస్య నపుడనంతర రాజ
శ్రీరాజమాన సన్నిధి
నాయూఢిగఁ జేర్చి పలికె నతివాక్ప్రౌఢిన్. 50

శా. గంధేభాధిపయాన సర్వధరణీ కాంతాగ్రకోటీర సం
బంధోదంచితరత్నదీపకళికాభ్రాజత్పదాబ్జున్ యశ
స్సింధూత్తంసజచంద్రికాకువలయ శ్రీనిత్య సంధాయినీ
సింధుక్ష్మారమణీమనోహరుని సుశ్రీకుంగటాక్షింపుమీ.

ఉ. అగణిత రత్నధాతు విహితాంబుజబాంధవసౌధపాళిని
మ్మిగఁ జెలిసీవు నీతఁడుఁ దమిన్విహరింపుచు నున్న వేళలన్
గగనతరంగిణీ వికచకాంచన పద్మపరాగసౌరభా
నుగపవమానడింభము లనుక్షణముఁ శ్రమమాపుఁగావుతన్.

ఉ. అని చెలి విన్నవించుట కనాదరణంబుఘటింప భామినీ
వినుతకటాక్ష శాతశర విస్ఫురణంబులు తద్ధరాధిపేం
ద్రునిపయి నాఁటవమ్యో నరురూపమనోహర భావహీనతా
ఖ్యనిబిడ బంధవ్రజకవచావరణంబునఁజేసి యత్తఱిన్. 53

క. కూరిమిఁజెలి యారమణికి
వేఱొక రాకొమరుఁజూపి విశ్రుతవచనో
దారతరరచనచాతురి
మీఱ నిరూపించె నిట్లమిత హర్షమునన్. 54

క. నవనీరద నీలకచా!
భువనాంతరవిదితకీర్తి భూషణుఁ డీ రా
జవరేణ్యుం డుత్తర కురు
కువలయపాలనమొనర్చుఁ గూరిమి మెఱయన్. 55

సీ. అమర యాత్రాను మోదకంబైన యమృత
రస మదెంతంచు రమణి యీరాజచంద్రు
వితతసత్కీర్తి నామకాద్భుతసుధౌఘ
మఖిల లోకానుమోదకం బగుచుఁ దనరె. 56

చ. సుదతిమనోజ్ఞతా విజిత సూనశరాసనుఁడైన యీమహా
భ్యుదయనృపాలచంద్రుఁడు సమున్నతిమీఱభవత్కటాక్షములన్
గదిసి కరంబుల న్వితతనవ్యతరోత్పలపత్రశోభలన్
ముదమున దీర్చుఁగావుత ననూనరసప్రచురాంతరంగతన్.

క. అన విని ముఖచంద్రుని నా
ఘనువలనను ద్రిప్పియున్న కన్యామణి న
న్న్య నరాధిప సమ్ముఖమున
కనుపమగతిఁ దోడి తెచ్చి యాదృతిఁబల్కెన్. 58

శా. ఆదిత్యప్రతిమాన తేజుఁడు సముద్యత్కీర్తి ముక్తావిభూ
షాఁడంబాత్మవశీకృతాఖిల ఘనక్ష్మాపాలలక్ష్మీసదా
మోదంపాదిత భోగలంపటిత ధీముద్రానుభద్రుండు నా
చేదిక్ష్మాతలనాథుఁ డీతఁడు ముఖశ్రీభూత పంకేరుహా!

వ. అని పలికి యబ్బామిపాలునిన్ బరిగ్రహింపనొల్లని యు
ల్లంబున నున్న యల్లలనావతంసకు నాంతరాళిక కతిపయ
దేశాధీశవిశేషకులశీలంబు లుపదేశింపుచు నవిదూరవిభా
సమాన యదువృష్ణిభోజాంధక కురుముఖ్యనృపాల సేవితుం
డగుచు, న ప్పుండరీకాక్షతనూభవుండున్న మణిమండన మం
డితమంచకంబున కుపాంతంబున నున్న ధరణీకాంతు నుద్దే
శించి. 60

చ. అతివ భవత్కటాక్ష నిచయాశ్రయుఁ గాఁగఁ బరిగ్రహింపు సం
గతిని మహేంద్రనామకనగప్రవరంబున కీశ్వరుండు వీఁ
డతుల మనోజ్ఞరూపవిభవాతిశయంబున దివ్యభామినీ
తతులమనంబులందు సతతస్పృహ జెందఁగఁ జేయు నెంతయున్.

గీ. అనిన విని వాని వైపేఁగు వనజనేత్ర
పోల్చి గదియించు పుంఖానుపుంఖకలిత
నిశితవీక్షణమాలికానికరములకు
గుఱియగుచు నుండె యదువంశకుంజరుండు. 62

క. ఆలీలఁ దెలిసి నెచ్చెలి
బాలిక పాలకి మహేంద్రపాలకువలనన్
లీలాగతి ప్రద్యుమ్నుని
పాలికి గదియింప నిడె నభంగుర మహిమన్. 63

మ. మునువిన్నట్లు మనోజ్ఞరూపవిభవంబు ల్దెల్పు నన్యోన్యమో
హనలీలావహ వక్త్రపద్మముల నేపారన్ గటాక్షించు చో
వనజాతాక్షకుమారదృగ్వితతితో వైదర్భకన్యావతం
సనిరీక్షల్సరిదూఁగవయ్యె ఘనలజ్జాపార వశ్యంబునన్. 64

క. అత్తఱిఁ బ్రతిభావతియున్
దత్తాదృశరూప విభవధన్యుని ధీరో
దాత్తగుణాఢ్యుని యదువం
శోత్తము నిం జూపి యువిద కొనరన్ బలికెన్. 65

శా. రామాలోకమనోవిభేదనపటుప్రాంచద్భుజావిక్రమో
ద్దామాత్మప్రభవా పరావతరణోద్యత్కీర్తి సాంద్రుండు సం
గ్రామోత్పాటితశంబరుండు విలసత్ప్రద్యుమ్న విఖ్యాతుఁడౌ
నీమేనత్తకుమారుఁ డితఁ డలివేణీ! వేడ్క వీక్షింపుమా!

క. నీకితఁడె తగును నితనికి
నీకతఁ దగుదీవె లోకహితముగ వేడ్కన్
జేకొని వీని వరించినఁ
బ్రాకటమగు భాగ్యకలన రాకేందుముఖీ! 67

వ. అని పలికి సఖీవతంస మవ్వరారోహ నెమ్మనంబు తద్గతం
బగుట లజ్జాసంకలిత దరహాసంబునం దెలిసి యానధు
ర్యులఁ జతురంతయానము డించ నియోగించిన నక్కన్యా
రత్నంబు, సఖీకరావలంబన మొనరంగ రత్నమయమంచక
మెక్కి, ఘటించె శోభనాభినవమధూకపుష్పములపేరు
యదూద్వహుపేరురమ్మునన్. 68

క. వలపోలయు దండలెత్తుచు
వలపోలయుఁగ దండవైచు వారిజముఖి న
వ్వలరాజులు పొగులఁగ న
వ్వలరాజు కరంబుగొనె నవారిత మహిమన్. 68

క. కన్యామణి యదుకుల మూ
ర్ధన్యుని వరియింప నిఖిలధరణిపు లోజన్
సన్న్యాసమొంది రపుడా
త్మన్యక్కృతరూప విభ్రమస్థితులగుచున్. 70

క. హరితనయుఁ డేగుదెంచిన
ధర నన్యుల కేలగలుగుఁ దరుణీమణి! మున్,
హరిగొని పోవఁడె రుక్మిణి
ధరణీవరకోటిఁ గెలిచి దర్పమెలర్పన్. 71

వ. అనుచు నివ్విధంబున ననన్య సామాన్యసాహసవిభవధన్య కన్యాకృతాత్మ పరాభవ ప్రభవ కోపానల సాంద్రీకృత ప్రతాపాగ్నులు మహాబలసాహాయ్యంబునన్ బ్రజ్వలింప నజ్జననాథయూథంబు లాయోధసన్నాహంబున రాజవీథి నిరోధించి శుభకార్యాంతరాయంబుసేయం దలంచుటయు,

గీ. అపుడుప్రద్యుమ్నుఁ డిరుగడలందునున్న
పార్థివేంద్రుల కుటిలస్వభావమెఱిఁగి
సరకుగొన కింతిఁగైకొని యరదమెక్కి
చతురగతి ద్వారవతికేగు సమయమునను. 73

క. వెరుదవ్రులు రాజలోకము
గని యాదవసైన్య సంఘగర్వోద్రేకం
బున మరలి హరికుమారుఁడు
మొనకట్టెను బాహుబల సమున్నతిమెఱయన్. 74

శా. నానాదేశనృపాలురాత్మ ఘనసైన్యశ్రేణులం దామిన్నగా
నానందాత్మజసూతిపైఁ గదిసి రస్త్రౌఘస్ఫురద్బాణ సం
తానంబు ల్నిగిడింపుచున్ బ్రళయసన్నద్ధాభ్రగర్జాసమ
జ్యానిర్ఘోష మహార్భటుల్ సెలఁగిబ్రహ్మాండంబుభేదింపఁగన్.

ఉ. శంబరభేదనుం డపుడు సంగరకేళి కుతూహలంబునన్
బింబఫలాధరీమణి కభీతిమొసంగుచు బాహువిక్రమా
డంబరమేపుమీఱఁగ గడంక నశేష నృపాలసైన్య చ
క్రంబులతోఁ దలంపడె నఖండసమగ్ర శరాభివర్షియై.

క. అని విని ముఖచంద్రుని నా
ఘనువలనను ద్రిప్పియున్న కన్యామణి న
న్య నరాధిప సమ్ముఖమున
కనుపమగతిఁ దోడి తెచ్చి యంవృతిఁబల్కెన్. 59

శా. ఆదిత్యప్రతిమాన తేజుఁడు సముద్యత్కీర్తి ముక్తావిభూ
షాదంనాత్మవశీకృతాఖిల ఘనక్ష్మాపాలలక్ష్మీసదా
మోదంపాదిత భోగలంపటిత ధీముద్రానుభద్రుండు నా
చేదిక్ష్మాతలనాథుఁ డీతఁడు ముఖశ్రీధూత పంకేరుహా!

వ. అని పలికి యబ్భూమిపాలునిన్ బరిగ్రహింపనొల్లని యుల్లంబున నున్న యల్లలనావతంసకు నాంతరాళిక కతిపయదేశాధీశవిశేషకులశీలంబు లుపదేశింపుచు నవిదూరవిభాసమాన యదువృష్ణిభోజాంధక కురుముఖ్యనృపాల సేవితుండగుచు, నప్పుండరీకాక్షతనూభవుండున్న మణిమండన మండితమంచకంబున కుపాంతంబుననున్న ధరణీకాంతు నుద్దేశించి. 60

చ. అతివ భవత్కటాక్ష నిచయాశ్రయుఁగాఁగఁ బరిగ్రహింపుసం
గతిని మహేంద్రనామకనగప్రవరంబున కీశ్వరుండు వీఁ
డతుల మనోజ్ఞరూపవిభవాతిశయంబున దివ్యభామినీ
తతులమనంబులందు సతతస్పృహ జెందఁగఁ జేయునెంతయున్.

గీ. అనిన విని వాని వైపే గు వనజనేత్ర
ప్రోల్చి గదియించు పుంఖానుపుంఖకలిత
నిశిత వీక్షణమాలికానికరములకు
గుఱియగుచు నుండె యదువంశ కుంజరుండు. 62

క. ఆలీలఁ దెలిసి నెచ్చెలి
బాలిక పాలికి మహేంద్రపాలకువలనన్
లీలాగతి ప్రద్యుమ్నుని
పాలికి గదియింప నిడె నభంగుర మహిమన్. 63

మ. మునువిన్నట్లు మనోజ్ఞరూపవిభవంబు ల్దెల్పు నన్యోన్యమో
హనలీలావహ వక్త్రపద్మముల నేపారన్ గటాక్షించు చో
వనజాతాక్షకుమారదృగ్వితతితో వైదర్భకన్యావతం
సనిరీక్షల్సరిదూఁగవయ్యె ఘనలజ్జాపార వశ్యంబునన్. 64

క. అత్తఱిఁ బ్రతిభావతియున్
దత్తాదృశరూప విభవధన్యుని ధీరో
దాత్తగుణాఢ్యుని యదువం
శోత్తము నిం జూపి యువిద కొనరన్ బలికెన్. 65

శా. రామాలోకమనోవిభేదనపటుప్రాంచద్భుజావిక్రమో
ద్దామాత్మప్రభవా పరావతరణోద్యత్కీర్తి సాంద్రుండు సం
గ్రామోత్పాటితశంబరుండు విలసత్ప్రద్యుమ్న విఖ్యాతుఁడౌ
నీమేనత్తకుమారుఁ డీతఁ డలివేణీ! వేడ్క వీక్షింపుమా !

క. నీకితఁడె తగును నితనికి
నీకతఁ దగుదీవె లోకహితముగ వేడ్కన్
జేకొని వీని వరించినఁ
బ్రాకటమగు భాగ్యకలన రాకేందుముఖీ! 67

వ. అని పలికి సఖీవతంస మవ్వరారోహ నెమ్మనంబు తద్గతం
బగుట లజ్జాసంకలిత దరహాసంబునం దెలిపి యానధు
ర్యులఁ జతురంతయానము డించ నియోగించిన నక్కన్యా
రత్నంబు, సఖీకరావలంబన మొనరంగ రత్నమయమంచక
మెక్కి, ఘటించె శోభనాభినవమధూకపుష్పములపేరు
యదూద్వహుపేరురమ్మునన్. 68

క. వలపొలయ దండలెత్తుచు
వలపొలయఁగ దండవైచు వారిజముఖి న
వ్వలరాజులు పొగులఁగ న
వ్వలరాజు కరంబుఁగొనె నవారిత మహిమన్. 68

క. కన్యామణి యదుకుల మూ
ర్ధన్యుని వరియింప నిఖిలధరణిపు లోజన్
సన్న్యాసమొంది రపుడా
త్మన్యక్కృతరూప విభ్రమస్థితులగుచున్. 70

క. హరితనయుఁ డేఁగుదెంచిన
ధర నన్యుల కేలగలుగుఁ దరుణీమణి! మున్,
హరిగొని పోవఁడె రుక్మిణి
ధరణీవరకోటిఁ గెలిచి దర్పమెలర్పన్. 71

వ. అనుచు నివ్విధంబున ననన్య సామాన్యహావవిభవధన్య కన్యాకృతాత్మ పరాభవ ప్రభవ కోపానల సాంద్రీకృత ప్రతాపాగ్నులు మహాబలసాహాయ్యంబునన్ బ్రజ్వలింప సజ్జననాథయూథంబు లాయోధసన్నాహంబున రాజవీథి నిరోధించి శుభకార్యాంతరాయంబుసేయం దలంచుటయు,

గీ. అపుడు ప్రద్యుమ్నుఁ డిరుగడలందునున్న
పార్థివేంద్రుల కుటిలస్వభావమెఱిఁగి
సరకుగొన కింతిఁ గైకొని యరదమెక్కి
చతురగతి ద్వారవతికేగు సమయమునను. 73

క. వెనుదవ్వులు రాజలోకము
గని యాదవసైన్య సంఘగర్వోద్రేకం
బున మరలి హరికుమారుఁడు
మొనకట్టెను బాహుబల సమున్నతిమెఱయన్. 74

శా. నానాదేశనృపాలురాత్మ ఘనసైన్యశ్రేణులం దోమిన్గా
నానందాత్మజసూతిపైఁ గదిసి రస్త్రౌఘస్ఫురద్బాణ సం
తానంబు ల్నిగిడింపుచున్ బ్రళయసన్నద్ధాభ్రగర్జాసమ
జ్యానిర్ఘోష మహార్భటుల్ సెలఁగి బ్రహ్మాండంబుభేదింపఁగన్.

ఉ. శంబరభేదనుం డపుడు సంగరకేళి కుతూహలంబునన్
బింబఫలాధరీమణి కభీతిమొసంగుచు బాహువిక్రమా
డంబరమేపుమీఱఁగ గడంక నశేష నృపాలసైన్య చ
క్రంబులతోఁ దలంపడె నఖండసమగ్ర శరాభివర్షియై.

వ. ఇవ్విధంబున నప్పుండరీకాక్ష తనూభవుండు సముద్దండ భుజాదండ మండలీకృత కోదండపాండిత్యంబున నిబిడనిశిత శరధారావర్షంబుల నెల్లెడల నొక్కుమ్మడిఁ గ్రమ్మరించి విచ్ఛిన్నముఖాంభోజులగు కాంభోజులును, విదళిత లలాటులగు లాటులును, విదారిత వక్షస్థలపాళులగు నేపాళులును, విఖండితకిరీటులగు మరాటులును, విజర్జరితచూళులగుచోళులును, మొదలైన హతావశిష్ట నిఖిలనరపాలక నికరంబులం బ్రకటతరాంగవికారమాత్ర లాభంబులుగాఁ జేసి పలాయనంబు నొందింపుచు విజయలక్ష్మీపాణిగ్రహణ సమారంభసమయసము జ్జృంభమాణ గంభీరభేరీ భాంకరణంబుల కనుకరణంబుగ భూనభోంతరాళంబునం బోరుకలుగ శంఖంబు పూరించి సముద్వేలానందరస నిష్యందకందళితహృదయారవిందుండై విదర్భకన్యకానిధానంబుతోడ నిజరాజధానియగు ద్వారకాపురంబున కేతెంచెనంత. 77

క. ఈలీల నిఖిలధరణీ
పాలుర నిరసించి విజయపద్మకుఁ దోడై
బాలామణితో మదనుఁడు
హేళిన్ వచ్చెనని చారణావళి దెలుపన్. 78

చ. పురజనులెల్ల వేడుకను పొంగఁగ నవ్వసుదేవ ముఖ్యులౌ
గురువులు బాంధవుల్ సఖులు కూరిమితో నెదురేగి వైభవ

స్ఫురణలఁ దోడితెచ్చిరి విభూషిత సౌధచరాంబుజేక్షణా
ల్పరసలతాంతసంతతుల సంభ్రమ మొప్పఁగ సేసచల్లఁగన్.

గీ. పౌరపుణ్యాంగనాపరంపర లొసంగు
రమ్యకర్పూరదీపనీరాజనముల
లీలగైకొంచు మదనుఁ డవ్వేళ వేశ్య
వనజముఖితోడ శుద్ధాంతమునకు వచ్చె. 80

క. తన మేనఁగోడలగు న
వ్వనజేక్షణఁజూచి యపుడు వైదర్భి మనం
బున నుప్పొంగుచుఁ దనయుని
యనుపమకళ్యాణగరిమ కతిమోదమునన్. 81

క. వెన్నుని యానతి నప్పుడు
మన్ననచేఁ బిలువనంప మది సంభ్రమ మొ
ప్పన్నిఖిల బంధు నృప సం
పన్నత నరుదెంచె రుక్మి పార్థివుఁ డంతన్.

చ. హరి యెదురేగి రుక్మివసుధాధిపుఁ దోడ్కొనివచ్చి చిత్రభా
స్వరమణి గేహరాజముల వైభవ మొప్పఁగ దించి, వేశ్య న
ద్ధరణిపమౌళితోడ సముదగ్ర శుభగ్రహ సన్ముహూర్తము
న్నరస పురోహితోత్తమ వచస్ఫురణంబున నిశ్చయింపఁగన్.

క. ఉత్సాహ కలితులగు శ్రీ
వత్సాంకుని హితులు దివ్యవైభవ మలరన్

దత్సమయమున వివాహ మ
హోత్సవ సన్నాహలీల నొనరించుటయున్. 84

క. ముత్తియపుఁ జప్పరంబులఁ
గ్రొత్తమెఱుంగలరు రత్నగుచ్ఛశ్రేణుల్
గుత్తముగా నొనగూర్చుచు
హత్తించిరి తోరణంబు లతిమోదమునన్. 85

గీ. విద్రుమ స్తంభ విలసిత వితత వజ్ర
బద్ధకౌతుక వేదికోపరితలంబు
నందు మౌక్తికమంజరీ బృందకలిత
కనక పట్ట వితానముల్ గట్టి రపుడు. 86

క. ఈ లీలన్ బరిజనులు శు
భాలంకారములు దీర్చి యతికుతుకమునన్
శ్రీలలనేశ! నిఖిల మ
ద్వేలత నాయితమటంచుఁ దెలుపఁగ నంతన్. 87

క. శౌరికుమార తిలకునకు
శ్రీరాజిల మంగళాభిషేక మొనర్పన్
సారతర చాతురీ యుత
సారసముఖులకు నియుక్తి సలుపఁగవేడ్కన్. 88

క. హరి సారస లోచనల
మ్మరునికి శుభమజ్జనార్థ మహిత సుగంధ
స్ఫురితద్రవ్యము లాయిత
పఱిపింపఁగ సఖులు చెలఁగిభాసురలీలన్. 89

చ. సితమణివేదిమధ్యమునఁ జెన్నలరంగ సువర్ణపీఠిపై
నతుల విలాసవైఖరుల నంబుజనేత్రకుమార రత్నమున్
చతురతఁగూరుచుండ నిడి సంభ్రమ మొప్పఁగ మేనిభూషణ
ప్రతతులనూడ్చి యాదలనురమ్యశుభాక్షతలన్ ఘటింపఁగన్.

క. తరుణీ తరుణ మనోవా
గురలగు నమ్మరుని కురుల క్రొమ్ముడి విడ బం
గరు పట్టు బొందు సడలిచి
కరమణి కంకణరవంబు కరమమరంగన్. 91

క. గురుకుచ శిఖరుల మౌక్తిక
సరములు నటియింపఁగాను చలియింప లస
త్సురభీకృత తైలంబున
శిరసంటెన్ జెలియొకర్తు శిఖికొమరునకున్. 92

గీ. జవ్వనియొకర్తు నునుగోళ్ల దువ్వినువ్వ
నిగనిగలనీను నిడుదపెన్నెరులగుంపు
గుప్పిళుల కెక్కువగునట్లు గూడబట్టి
పిడిచి విదళించి జారుక్రొమ్ముడి ఘటించె. 93

ఉ. భామయొకర్తు పాదముల బంగరుపావలు గీలుకొల్ప, ను
ద్దామమనోజ్ఞలీల నొకతామరనేత్రణ గేలొసంగ, స
త్యాముఖ భామినీమణులు హర్షమునం దవ్వరపెట్ట, మజ్జన
శ్రీమహిమంబు పూననడచె వ్రతివల్లభుఁ డంబుశాలకున్.

గీ. నెరుల జొంపము విప్పి పన్నీరుచల్లి
వలిచమురునిగ్గు వెడలంగ నలమియలమి
లలితచాతురి గంధామలకముఁ దీర్చె
మదవతియొకర్తు శంబరమర్దనునకు. 95

ఉ. వేడిమి మీఱుతోయముల విస్తృతరత్నశరావసంగతిన్
దోడిపటీరసీరములు దొర్లిచి వేడుక చెంగలింపఁ బూఁ
బోడులు గొందఱందముగ భూరిఘటానుఘటంబుగానిడన్
జేడెయొకర్తు మారునికి నేరుపునన్ జలకంబులార్చినన్. 96

గీ. వెలఁది యొక్కర్తె వలిప దువ్వలువ తుదను
మేని తడియార్ప గదియింప మెఱసినప్పు
డింద్రనీలాచలంబుపై నించుకంత
జాలువాఱిన వెన్నెలలీలదోఁప. 97

మ. కలకంఠీమణియోర్తు పెన్నెరులు వేడ్కల్ మీఱ నీరార్చి క్రొం
దెలిచేలంగదియించి పెన్నమరుఁడొందెన్ శోభఁ దాముజ్జగం
బులుసాధించి యధిత్యతం దిగిచి సాభోగాళి మార్వేలతా
కలితానూన సితాబ్జకార్ముకము వెన్కందాల్చె నానత్తఱిన్.

గీ. ఎలమిఁ బ్రద్యుమ్నుఁ డపుడొక చెలియొసంగు
జలుగుబంగరువన్నె దువ్వలువఁదాల్చె
స్థిరవిలసమాన విద్యుద్విశేషమేఘ
పరిణయశ్రీకిఁ బ్రతిభటస్ఫురణదోఁప. 99

చ. అతిచతురప్రసాధిక ప్రయత్నమునన్ మకరాంకమూర్ధజ
వ్యతికరబంధమప్పు డలరారెను బంగరుబొందుచాయ సం
గతి గొనుమల్లికావలయకంబులచే జలజాతకాండ సం
వృతఫణిరాజభోగపరివేష్టిత శంకరకంధరాకృతిన్. 100

ఉ. నీరజనాభసూతికొక నెచ్చెలి నిద్దపుటద్దమెత్తఁగా
వారిజనేత్రయొత్తు నిడువాలుగ కస్తురినామమింపునన్
దీరిచె నర్థచంద్రు సిరి దీకొనజాలు లలాటపట్టికన్
శ్రీరమణీయతా గుణముచే నితఁడేయని వ్రాసినట్లుగన్.

గీ. కుంకుమరసంబు చందనపంకమునను
గలయమెదియించి మదుమేన నలదుటకును
సాటి యిడవచ్చు నలసరస్వతియు గంగ
యేకతనుఁజెంది యమునపైఁ బ్రాకెనేని. 202

సీ. మగతాలఁజెక్కిన మొగలిరేకుల చాలు
బహుచంద్రకళల సంపదలఁ దెలుప
నెలరాతి పనులచే నలరారు నుపరి భా
గములు గంగాప్రవాహములఁదెలుపఁ
భవ్యముక్తా దామ భంగీతరంగముల్
ఫణిరాజవేష్టన ప్రభలఁదెలుప
జలజాత మాణిక్యకలిత ప్రదేశకాం
తులు జటాకార సత్కలనఁదెలుప

గీ. శుభతరాదృష్ట పూర్వ విస్ఫురణమైన
హారకపర్దంబు నాఁగఁజెన్నలరు వివిధ
రత్నచిత్రిత మకుటంబు రమణిమోర్తు
నిలిపె నాదల యదువంశతిలకు నకును. 103

స్రగ్ధర.

శుభవార్తల్ దెల్పు కాంక్షన్ సుముఖితసమసంశోభితశ్రోత్ర కోద
గ్రభయుల్ కొండిన్యక ర్త్యాఘమురహినిరుచాకంబులై సామ్య మొప్పం
గ భజించెన్ గర్ణయుగ్మాకలనలసనముక్తాచతుష్కాయత శ్రీ
విభవోద్యత్కుండలంబుల్ వెలిఁగినపుడు గోవిందజశ్రోత్రపాళిన్.

చ. త్రిభువన మోహకీర్తి గుణరేఖ లివేయని తెల్పుకై వడిన్
ప్రభగల ముత్తియంబులనుబంతులుమీఱఘటించి వేడ్కచే
శుభకలనా నిధానమగుచు న్వెలుఁగొందు పసిండి బాసికం
బభిరతిఁ గట్టె నొక్క సతియంబుజ బాఁఘ లలాట పట్టికన్.

క. విద్యుద్వలయాకార
ప్రద్యోతిత వర సువర్ణ భాస్వరసరముల్
మాద్య దళివేణి యొక్కతె
ప్రద్యుమ్నుని యఱుతనిడె శుభశ్రీమెఱయన్. 106

చ. ఘనతర పద్మరాగములఁ గైకొని లోక సుదర్శమై రహిన్
దనరు నవార్కమండల మనాఁదగు మేలి పసిండి తాళిమో
క్కనలినసేత్ర గీల్కొలిపె కంసవిరోధికుమారు పేరుర
మ్మునసమహితప్రభానికరముల్ దిశలన్ వెలయించుచుండఁగన్.

క. జయభాగ్యేందిర లతని యు
భయభుజముల వరసువర్ణ భాసుర లీలో
దయ లై రన నొక చెలి కువ
లయశరునికి నంగదంబులన్ ఘటియించెన్. 108

మ. మకరాంకానుపమానపాణియుగళిన్ మత్తేభయానావతం
సక యొక్కర్తు ఘటించె వజ్రమణి రాజత్కంకణాకల్పక
ద్వికమాకల్పక మంపఁ దల్లతలు తద్విఖ్యాతదానక్రియా
ధికృతిన్ వేడఁగ వచ్చి హస్తయుగళాప్తిం జెందెనాభాసిలెన్.

క. ఆపర్వోద్భాసి గుణా
రోపిత రత్నాకరాభి రూప్యములగుచున్
దీపింప రత్నముద్రలు
శ్రీపతి సుతు వ్రేళ్ళ నొక్క చెలిఘటియించెన్. 110

చ. ఘన నవరత్నపాలికలఁ గమ్మని బంగరు జిల్గుటల్లికల్
దనరిన పాలెల న్గదియఁ దాపిన దివ్యనితంబసూత్రమున్
వనిత యొకర్తుగట్టెయదువంశపయోధిసుధాంశుఁడైన మా
రుని కటిశోభఁగాంచి యది రూఢి దలిర్పఁగఁగాంచియైతగన్.

చ. ఎలమి సమస్తభూషణము లిట్లుఘటించి తదీయసత్ప్రభా
కలలకు దీపికావళుల కాంతులకున్ రహిదారతమ్య మింప
పలరఁగఁ జూడఁగోరి బలె నాజగదేకమనోజ్ఞుముందటన్
వెలఁదులు త్రిప్పిరప్పుడు సవిభ్రమలై కపురంపుటారతుల్.

వ. ఇవ్విధంబున వైవాహిక శోభాభిరూప వివిధశృంగారాలం
కారంబులందిరు కొమారుందోడ్కొని వసుదేవ బలరామ
సాత్యకి ప్రముఖాత్మీయులతోడ నిఖిలబంధువసుంధరా ధు
రంధరసమేతుండై పుండరీకాక్షుం డచిరోపపన్నంబగు శుభ
ముహూర్తంబున కరుగు దెంచుసన్నాహం బొనరించుచున్న
సమయంబున. 113

చ. ఎలమిని రుక్మిభూమిరమణేశ్వరుఁ డాత్మకుమారికామణిన్
జెలువము మీఱ నర్థిగయిసేయుట కానతిడన్ ప్రభావతీ
కలమృదుభాషిణీప్రముఖకంజదళాక్షులు కల్కిరావ మా
చిలుకలకొల్కి నిర్మరుఁడు చేకొను వేళసమీపమయ్యెడున్.

క. అని పలుకుచు మంగళ మ
జ్జన మొనరించుటకు గంధసత్తైలాభ్యం
జన మిడిరి వేడ్కచే న
మ్మనుజాధిపకన్య కపుడు మానితలీలన్. 115

క. వనిత కుటిలాలకము లొక
వనజేక్షణ గదిసి స్నేహవాసన నిడి దు
వ్వనకొలఁది విల్లుపిఁగుచుఁ
దనరెడిఁ దమసాటివారి ధరమఱికనమిన్. 116

గీ. కప్పురపుఁ జూర్ణమును బచ్చ కస్తురియును
జందనపుఁ బంకమునుగూర్చి కుందరదన
మేన నలుగిడిరప్పుడు మానవతులు
కొందఱవితావులటఁబెట్టి కొంచకరుగ. 117

చ. జలకము లార్చుచో నలకజాతము బల్మఱుఁ బాణి పంకజం
బుల విదళించె నొక్కసతి పొల్పుసగంగను దీనిపెన్నెరుల్
జలదము లౌనొ కావొ యను సందియమందఱకున్ మరల్ప ని
చ్చలుజలబిందుమౌక్తికపు సంతతుల న్గురియించు కైవడిన్.

ఉ. హాసజితేందుశోభలు రయంబున మజ్జనమార్చు నయ్యెడన్
భాసురలీల రుక్మవతిపైఁ దనరారు హరిద్రకాంతు ల
న్వాసిగఁ బూని యొప్పె జలవారము దామును రుక్మసత్ప్రభ
న్వాసనగల్గు వాని కధివాసబలంబున వన్నెగల్గదే ? 119

చ. అలకలు మెల్చుచోఁ దదసితాభను జేలము నీలమైతగన్
బొలుపగు భృంగమాలికయొ నూతనవారిదరేఖయో పయిన్
జిలుకలకొల్కి పెన్నెరులఁ జేరిమెలంగె నదల్పుఁ డన్న ము
గ్ధలనగు నొక్కకుందరదకన్నియకున్ దడియార్చె నాదలన్.

గీ. కళుకు బంగరుమెఱుఁగు క్రొం దళుకుబెళుకు
లీను చీనాంబరము గట్టనిచ్చి రమణు
లెలమి మణిపీఠిఁగూర్చుండ నిడుచు రుక్మ
వతికి శృంగారములుదీర్చు మతిఁ జెలంగి. 121

గీ. వీవనల తెమ్మెరల నరవిందనేత్ర
కురులు తడియార్చి నునువాలు గోళ్ళఁదీర్చి
యగరు కర్పూరధూపధూమాళిఁ దార్చి
తావులకుఁ దావులుగఁ గూర్చెఁ దరుణియొకతె. 122

చ. సిరులలరంగ వీనిరిహిఁ జేకొని చిక్కులు వాపినన్ నిజ
స్ఫురదురువక్రతన్విడవు పూనికబంధనమందజేసి నే
వరసుమనంబుఁ గూర్తునని వారక క్రొమ్ముడిఁ దీర్చెఁ గాంతమొ
క్కరుతు వినిర్జితాంబుదనికాయతదీయ శిరోజపాళికిన్. 123

వ. అనంతరం బాజలజాక్షీవతంసంబులు తదీయ దళితేంద్రనీలనికరోపమిత చూడాకలాపంబను ఘనాఘనమండలంబున భాసిల్లు సూర్యచంద్రు లనఁ దన్నామకానర్ఘ్యకలాపంబులమర్చి సచ్ఛాయాలకచ్ఛాయాగ్రహంబువదనచంద్రమండలంబుపై కొనిరా నంగజజాంగలిక వరేణ్యుండు నియమించి వ్రాసిన మంత్రరేఖలనఁ గురుల మొదల హారవల్లికలొనఁగూర్చి ఫాలతలోపరిప్రదేశంబున సీమంతంబను గగనవీథిని ముత్తియపుఁ జేరులనెడు నిరంతరానుసరత్తారకాపంక్తులతో ముఖరాజును సేవింపవచ్చు గొప్పచుక్క యనంజాలు చేరుచుక్క హత్తించి నెమ్మొగంపుఁదమ్మి పువ్వాటుపట్టునం గ్రీడించు స్వాభావిక లావణ్యేందిర తన సాహచర్యంబున కభ్యాగత యగు వైవాహిక శోభాధిదేవత కభిమతరమణీయంబగు హేమపీఠంబొసంగె నా నిటలమధ్యంబునం గాంచనపట్టంబు మట్టుకొల్పి యాక్రింద సవిభ్రమభ్రూలతయను సింగిణి మనోభవుండు సంధించిన నీలోత్పలపత్రశరంబన మృగనాభి తిలకంబు దీర్చి కర్ణశ్రీ సువర్ణంబులకు ద్వైత్వంబు లొసంగిరన సువర్ణశ్రీమహనీయ కుండ

లాభరణంబు లిరవుకొల్పి ధగద్ధగిత కనకఫల కోపమాన కపోలతలంబుల భువనైక మోహక మనోభవ శాసన విశే షనంబులన మకరికాపత్రరేఖ లలరించినఁ యనార విందం బులం గ్రందుకొను శృంగార రస మకరందంబులఁ దదధిష్ఠా నక లక్ష్మి విందొనరింప భుజియించు చంచరీకంబుల బంతు లంబోని కజ్జలరేఖలన్ దొంగలిరెప్పలన్గొలుకుల వెడలం దీర్చి నాసాగంధఫలి యధరంబను బంధుజీవంబునకు నిజపుష్ప మళంబు సువర్ణఘుటిక నించి యందిచ్చెనసం గుందనంపు ముంగఱంగుదురు పఱిచి నిఖిల కుంభినీ శిరశ్శిల నేలంజాలు నౌన్నత్యంబు గాంచిన పయోదంబుల మనసిజ మహారాజు నకు ననర్గళగళశంఖ వినిర్గళిత క్షీర ధారాభిషేకం బొనరించె నన విశదమౌక్తిక హారనిచయంబు నెలవుకొల్పి, భుజహేమ లతల నామూలాగ్రంబుగాఁ బల్లవపుటంబెగసె నా నంగద కంకణాంగుళీయక విభూషణంబులం గీలుకొల్పి, వసుగర్భ చక్రంబు మలినతన్ దిగఁద్రోసి సాక్షాత్తదీయ నితంబ బిం బంబగుటం దెలిసి తన్మేఖల యగుచో రత్నాకరుండు తా మంజడ స్వభావంబు వదలి ప్రకటీకృత యథార్థాభిదానతఁ గాంచె. నామణిమయ కాంచీదామంబు సంఘటించి వీనిపై ననురాగంబు నెరపుమని చరణారుణ కమలంబులకు నపఁ గించు లీలన్గెంపుటందియలం దొడిగించి మఱియు నసంఖ్యాక వివిధమణి చిత్రితంబులగు భూషణంబులఁ జందనా లేపం

బులఁ బుష్పమాలికల నలంకరించి, విదర్భరాజపురందరు
తోడ నధిప కన్యకారత్నంబునకు శృంగారంబులు దీర్చితి
మని విన్నవింప నవ్విభుండును బంధుమిత్రామాత్య పురో
హిత పరివార సహితుండై కల్యాణమహోత్సవానుకూల
సమస్తవైభవాకలనల నెలంగుచు వరాగమనంబు ప్రతీ
క్షించుచున్న సమయంబున. 224

క. నీరజమిత్రుం డరిగియు
దారతఁ బిలువంగవచ్చె నసఁగ మహోద్య
త్తారాచంద్ర బలాన్విత
మై రాజిలు శుభముహూర్త మభిముఖమయ్యెన్. 125

క. దేవసుముహూర్తసమయము
గావచ్చెను తడయకరుగఁ గావలెననుచున్
దైవజ్ఞవరులు దెలుపఁగ
భావజజనకుండు నాత్మవర్గము తోడన్. 126

క. పెండ్లికొమరునిఁ దోడ్కొని పృథులవైభ
వాంచిత స్ఫూర్తి బంధు మిత్రాప్తతతులు
హరిగజస్యందనారూఢు లగుచు మెఱయ
నమిత విభవంబున వివాహ యాత్ర వెడలె. 127

క. ఆసమయంబున నఖిల
శ్రీ సంతతుల చట మెలఁగెఁ జెన్నలరారన్
శ్రీసతి కొమరుని కరయన్
డాసిన చుట్టము లగుట ననంత స్ఫురణన్. 128

వ. అయ్యవసరంబున నానావిధవాద్యధ్వానంబులు వందిమాగధస్తోత్ర మహిమంబులుం బుణ్యాంగనామంగళ గీతికాసంపదలును నంతరాంతరోపక్రాంత నితాంత వారకాంతా జనతౌర్యత్రిక విలాసంబులుం జెలంగఁ గర్పూర గంధతైలప్రదీపితానేకముఖకర దీపికా చంద్రసూర్య జ్యోతిః ప్రభామండలంబులు తారకాచంద్రసూర్యజ్యోతులేకదా సమాకీర్ణంబు లయ్యెనా ననేక కాంతి విశేష నిరీక్షణీయంబులై వెలుంగ, గర్గసంయమీంద్రోపదేశంబున సమస్త మంగళద్రవ్యపాణులై యలివేణులు వెలుంగ నల్లనల్లన రాజవీధి నడిచి పశ్యజ్జన లోచనాద్భుతానంద విధాయక మహావైభవంబున కీఁడుదీయక యెదుర్కొను విదర్భరాజపరమేశ్వరునితోడఁ గస్తూరీ ఘనసార పటవాసకచందన మౌక్తికాక్షత పుష్పవసంతంబు లాడి పరస్పర విహిత బహుమానంబుల నలరి తద్గృహద్వారంబు ప్రవేశించి విమానంబులు డిగ్గి సువర్ణపాదుకారూఢులై వసుదేవ బలరామ కృష్ణులు కందర్పుని ముందర నడిపించుచు నంతఃపురంబు ప్రవేశించు నంత. 129

ఉ. గర్గమునీంద్రచంద్రుఁడు వికాసవదానన సర్వ బంధురా
ద్వర్గ సమేతులైన యదువంశ విదర్భ కులప్రదీపకుల్
స్వర్గపురీశవైభవులు సంతసమందఁ గుల క్రమాగతా
నర్గళ మంగళాచరణ యాజ్ఞికలీల భజించి వేడుకన్. 130

సీ. కర్పూర దీపికా కలితమౌక్తిక పాత్ర
పాణులై బహుసతీశ్రేణులలర
మంగళద్రవ్య సంభారసంధాయకు
లై పురోహితముఖ్యు లేపుమీఱ
స్వస్తి పుణ్యాహవాచన సంభ్రమోదార
భూసురసంఘముల్ భాసిలంగ
నవవధూవరయోగ్య నానావస్తు సం
పదలచే బాంధవు లొప్పదలుచుండ

గీ. వివిధమణిచిత్ర సంశోభి విపులవిమల
కనక కల్యాణవేదికి ననుపమాన
లీల నరుదేర నియమించె గేళిసీసు
కలితమోహన శృంగార కలితవేషు. 131

క. మునివరుని యాజ్ఞచే నపు
డనుపమ శుభలీల మరుఁడు హాళివసించెన్
ఘనతర దుకూల పరివృత
కనదంబు జరాగరత్న కల్పితపీఠిన్. 132

చ. నృపమణియైన రుక్మి ధరణీతలనేత విధిక్రమంబు నొం
ది పరమమానియానతి దధిస్మధుపున్ గలపించివేడ్కచే
నపు డొసగె స్మధుప్రవత గుణాంచిత ధర్ముని కాత్మకన్యకా
నుపమ గుణాతిరేకమున నొప్పెడు మాధునికి దెల్పుకై వడిన్.

క. నిలుకడగల మెఱపోనడ
గలబంగరు బొమ్మొ? చంద్రకళయో? నా నె
చ్చెలు లాకలికిని సిరి సం
ధిల శుభవేదికకుఁ దోడితెచ్చిరి వేడ్కన్. 134

క. సరస చిరంటీజన మపు
డరయఁగఁ దెర యెత్తు సంభ్రమాంకూరములన్
బరగి తెరయెత్తిరి వధూ
వరులనడుమ గురునను జ్ఞ వడయుచు వేడ్కన్. 135

క. శుభవిధిమునివరుఁ డెలమిన్
త్రిభువన రక్షక కుమారుని, కరంబున న
య్యిభయాన కరమునందున్
బ్రభలీన సమంత్ర కంకణము లమరించెన్. 136

ఉ. ధన్యుఁడు రుక్మిభూభృదవతంసుఁడు కన్యను శ్రీప్రపంచమా
ర్ధన్యను సర్వమంగళవిరాజిత లీలఘటింప నావరు
న్మాన్య కళాధురీణు సుమనశ్శ్యయధర్మునిగా నెఱింగి య
నోన్యమహానురాగము లుదారతమీఱఁగ ధారవోసినన్.

క. అంతట సుముహూర్తమున
నంతుఁడు తెరమఱుఁగు దీఱఁగాంతామణిపై
సంతస మీాప త్త్రప య
భ్యంతరమునఁ గలుగు ప్రేక్షణాళిం జొనిపెన్. 138

ఉ. అంగన లుత్సహించి యరయంగనభంగుర శోభనాంకతా
సంగతి యాజ్ఞికోత్తముఁ డొసంగఁ దిరంబుగ శంబరారి దా
రుంగదియించు పాణులమెఱుంగులుసొమ్ములకాంతిపైకొనన్
మంగళసూత్రమంత మహిమంగళసీమ నమర్చె నింతికిన్.

క. శ్రీమౌక్తికముల మదనుఁడు
సామోదత సేసలిడియె నపుడు "ప్రజామే
కామ స్సమృధ్యతా"మని
భామామణి యాదలందుఁ బ్రబ్భ దనరారన్. 140

ఉ. కెంజిగురాకుచాయ దులకించు నిజాంజలిరక్తిఁ బొల్చునా
మంజులమౌక్తికంబులను మానిని భర్తృశిరంబునందిడన్
రంజిలెఁ దెల్పుచాయ నవిరాగము గల్గిచ-చోటు వాయువే
శంజనదే, విపాండిమ కళన్ ధరియింపఁగ నెట్టివానికిన్. 141

క. ఈవిధమున వేడుకచే
నావధువును వరుఁడుఁ జెలగి యన్యోన్యనిరీ
క్షావహదవి సంభ్రమ రస
భావమున న్మౌక్తికములఁ బ్రాలాడుతటిన్. 142

క. వినుతాచారక్రమమున
మునివరుఁడు ప్రధానహోమముఖశుభహోమా
ర్చనల హుతాశనుఁ దనుపన్
బనుపంగ వధూవరు లిద్దభాసితలీలన్. 143

క. పావకునకు నభిముఖులై
శ్రీవెలయఁగఁ దనరి రపుడు శిఖియును దద్భూ
షావళి కాంతి తిరస్కృతుఁ
డై వడి ధూమచ్ఛలమున శ్యామికఁ జెందెన్. 144

క. వెలుఁగొందె జాతవేదుఁడు
లలనాలాజాహుతియు లలితస్వాహా
కలితపరిగ్రహా లీలో
జ్జ్వలతర శృంగారవేషధారుఁడో నాఁగన్. 145

గీ. శుభతరాచార కలకలసొంపుమీఱు
దంపతులుసేయు నుపచారధర్మములకు
సావిరదన శబ్దపటిమ కీలానుకంప
లీలనెంతయు శ్లాఘించెఁ గీలియపుడు. 146

చ. గురుతముఁడైన గర్గముని కూరిమి మీఱ మహర్షులన్ దదీ
య రమణులన్బురాతన మహాసతులన్ దెలుపంగ వారికా
దరమున వేఱువేఱ నవదంపతులై తగు రుక్మికన్యకా
సరసిజనేత్రసూను లతిసంభ్రమ మొప్పఁగ మ్రొక్క నయ్యెడన్.

చ. పతినెడఁబాయ కెప్పుడు నపారముదంబునఁ బొల్చునాయరుం
ధతిఁ గనుఁగొమ్మకొమ్మ ! తగఁదాదృశభవ్యసువాసినీత్వసం
గతి లభియించు నీకనుచుఁ గంజదళేక్షణ లెచ్చరింప నా
సతిఁగని బాలకేలుగవ సమ్మతి గూర్చె లలాటపట్టికన్. 149

క. సాక్షా దాశీర్వాదవ
చోక్షరముల రాఘులనఁగ సర్వాము లగునా
ర్ద్రాక్షతములు గైకొనె న
బ్జాక్షసుతుం డువిదతోడ హర్షము మీఱన్. 148

సీ. ఆరతులిచ్చు పుణ్యాంగనా జనముల
మంగళ గీతికా మహిమములును
గురుతపోధన మహీసుర సంఘములొనర్చు
శోభితాశీర్వాదవైభవములు
సమధికప్రౌఢి మాశ్రయవందిజనమాగ
ధాయతస్తోత్ర వాచార భటులఁ
దతమహాతూర్యమర్ద్దళకాహళాది మం
గళవాద్యఘంఘనమ్ములును గలసి

గీ. చెలఁగఁ గళ్యాణ లక్ష్మి నుత్కళికఁ జెంది
రుక్మవతి యాటఁ బ్రద్యుమ్నురూఢిగనుట
సిరులు మీఱంగ భాగ్యైక గరిమఁ బ్రోత్త
చెలువ మలరారె నాదంపతులకు నపుడు. 150

ఉ. వియ్యము లిద్దఱుంగదిసి వేడుక నాత్మపురోహితేంద్రుల
న్నెయ్యము మీఱ దగ్గఱి వినిర్మలరత్నవిభూషణోజ్జ్వలా
క్షయ్యసువర్ణచేలములఁ గట్నములఁ జదివించి రొప్పఁగా
నయ్యిరువంక చుట్టముల కప్డు ముదారత మీఱుచుండఁగన్.

గీ. వారు వీరికొసంగు వసుసంపదలుమోసి
వీరు వారి కిడిన విపులరత్న
రాశిఁ దాల్చి యపుడు రాణించె వసుమతి
యనఁగ రత్నగర్భయనఁగ ధరణి. 152

ఉ. నిర్మల హేమరౌప్యమణి నిర్మితపాత్రపటీసహస్రముల్
భర్మనిబద్ధపేటికల భంగురతుంగమతంగజాశ్వముల్
కూర్మి ఘటింప నెచ్చెలులకోటక కెక్కువలై తలిర్పఁగా
నర్మిలిఁగూతు కిచ్చె నరణంబులు రుక్మినృపాలుఁ డత్తఱిన్.

క. నిరవధి ఘనబాడబచయ
పరితోషకరంబులై యభంగత నపు డ
య్యిరువురి భాండాగారము
లరుదుగ రత్నాకరంబు లనఁ జెలువొందెన్. 154

గీ. అతిరసాపూప పాయసాద్యఖిలరుచిర
వస్తుసంపద నిరుదెగ వారు నప్పు
డాప్తబాంధవవర్గ పర్యాప్తిఁబెండ్లి
బంతి విందు భుజించి రభ్యంతరమున. 155

వ. ఇవ్విధంబున నవ్విదర్భధరాపరమేశ్వరుం డఖిల జగజ్జేగీయ
మానవైభవాభిరామంబుగఁ గల్యాణమహోత్సవంబుసలిపి
ద్వారకాపురంబుననున్న యాదవజనులను మణిమయభూష
ణకాంచనాంబరవిశేషంబులం బరితోషంబునొందించి యదు
వృష్ణి భోజాంధక కురుముఖ్య నృపాలవర్గంబుల యథా

ష్ఠాంబుగ సత్కరించి, వసుదేవ బలరామ కృష్ణ సాత్యకి ప్రముఖులగు కూరిమిచుట్టంబుల బహూకరించి, యల్లునకుం గూతునకుం గజతురగ చామర చ్ఛత్రాది మహార్హవస్తువు లరణంబులొసంగి, సంతోషతరంగితాంతరంగుండై నిజపరివారసహితుండగుచుఁ గుండినపురంబునకుంజనియెనంత. 156

క. ఇభరాజగమన లందఱు
శుభలగ్నంబరసి యపుడు సుదతీమణికి
న్విభుతోనైక్య మొనర్పఁగ
నభిమత శృంగారలీల లలరించు తఱిన్. 157

చ. తనపతియైనరాజునకుఁ దద్దయు నీశఁడు మేనయల్లుఁ డిం
పొనరనవోఢఁగూడ సుముహూర్తము వేగమె తారసిల్లఁ జే
తునను మనంబుచేఁబలె వధూమణి డెందమునందు నానడా
సినగతిడాస రాత్రి సరసీరుహబాణుఁడు సంతసింపఁగన్. 158

వ. అవ్వేళం బ్రద్యుమ్నుండును నవవధూపభోగఫలప్రదాత్రులగు విద్యుద్గాత్రులని మంత్రణంబున నేకాంతమణి భవంతికాంతరంబున నితాంతకాంత చంద్రకాంతశిలాకలాప పరికీలితంబును, నమందోద్దీప్యమానారవిందమణిప్రదీప ధామాభిరామంబును, చిత్రకారచాతురీపరికల్పితసితవ్యజన పీటికాప్రదానముఖ వివిధోపచారకృత్పరిచారికా జనసమాజ భ్రమకరవిభ్రమయంత్రపాంచాలికా సమంచితంబును, గామకేళీకళోపన్యాసముఖరకీరశారికా విరాజితంబును, ఘన

సార నాభిసార గంధసార ముఖసురభి ద్రవ్యసంభారగుంఫిత
శాతకుంభమయపాత్రికా విచిత్రంబును, బ్రతిబింబాపాదన
సమస్తవస్తుద్విగుణీభావ ప్రతిపాదనైకసమర్థమహాము
కురపాళికానిశాంతప్రాంతంబును, నింద్రనీలమణిజాలక వల
యితకుడ్యభాగసుందరంబగు భోగమందిరంబుఁ బ్రవేశించి,
హితకుసుమకల్పంబగు హంసతూలికాతల్పంబున నధివసించి,
యంచయానల శృంగారోపచారంబు లవధరించుచు విలా
సైక నివాసంబై యున్న సమయంబున. 159

గీ. సొగసులన్నియు నొకచోట సూటిఁగూర్చి
నలువ నిర్మించెనాఁ దోఁచు కలికినెలమిఁ
ద్రిభువనంబుల మోహమొందించు విభుని
పడకయింటికిఁ దోడ్తేరఁబని వహించి. 160

క. నెమ్మొగములఁ జిఱునగవులు
గ్రమ్మఁగ నమ్మగువఁ గదిసి ప్రౌఢవయస్య
ల్కొమ్మ పతితోడ మాకిటఁ
దమ్ములముల నిడుదుగాని తగరావమ్మా. 161

క. అనిపలికి నెపంబునఁ గే
ల్కొని విభు పడకింటి కడకుఁ గొంచక తోడ్తే
ర నపుడు జవ్వని మనమున
ఘనలజ్జాభరపయోధి గడలుకొనంగన్. 162

గీ. కరము విడిపించుకొనుచు నక్కంజముఖులఁ
బెనఁగి రాకున్నఁ జెలులార ప్రియుని పైనొ
లేక మనమీఁదనో కోప లీలఁ జూపెఁ
దడవుసేసితి మనుచు నీతలిరుఁ బోఁడి. 163

ఉ. కాక మఱేమి సిగ్గొయది కాంతునిపజ్జకుఁ జేరుదాఁక నే
చేకొని సిగ్గు గిగ్గు విడఁజేసి మనోభవుఁ డివ్వేలందికిన్
దీకొని యంత్రతంత్రములఁ దీటక దీర్చియొసంగుఁగాదె బి
బ్బోకవతీమతల్లులకు బుద్ధులు దిద్దిగఁ జాలు ప్రోఢిమల్.

క. అలనాఁడు నృపులఁ దెగడుచు
వెలఁది స్వయంవరమునందు విభువలచిన యా
వల పే మూల నిమిడ్చెను
నిలువెల్లను సిగ్గు చూపెనే నేఁడిచటన్. 165

వ. అని పలుకు తమ చెలిపలుకులకు నగు కినుకఁ జూపుచు మొగము మాఱువెట్టుచుఁ గనుమూయుచు భయ లజ్జావ్యాకులితాంతరంగయై యున్న యక్కన్నియం దమమతంబున లాలించుచున్ గాంతునివలన మేలెంచుచుఁ దగవున దూలించుచు బుద్ధిమాటలం దేలించుచు దిటముగీలించుచు నల్లనల్లన మహాప్రయత్నంబున మనోహరు కేళికాగారంబునకుం దోడ్తెచ్చిన. 166

క. భయ లజ్జ లప్పుడిడియె స
మయమని వలపడఁచి మగువ మదిఁజూరఁగొనన్

రయమున నావలపును ద
త్ప్రియుని మనంబునను చేరి పెల్లువహించెన్. 167

క. నడుము గడగడ వడంకఁగ
దడదడ లాడుచును గుండె తల్లడమందన్
దడబడు నడ నప్పడతి ప
గడపుం గంబంబు మాటుఁగై కొను నంతన్. 168

చ. మదనునితోడ నిట్లనియె మానిని యొక్కతె దేవ! నీవెఱుం
గుదువుగదా సుమాస్త్రములకోమలభావము వానివంటి దీ
సుదతి మిళిందవృత్తిఁదగఁ జూపుదుగాని రసోపభోగసం
పద నుపమర్దలీల నలమన్ దమిచెయ్వులఁ జెందఁబోకుమీ.

వ. అని యిట్లు ఛాయాకలితంబులైన ప్రౌఢోక్తుల విన్నవింప
దరహసితసుందరవదనారవిందుఁడై ప్రద్యుమ్నుండు కర్పూర
పీటికాప్రదానంబుల సత్కరించినఁ దదభిమతం బెఱింగి
యక్కురంగలోచన కనుంగవ కెఱుంగరాకుండఁ గురంగటి
మెఱుంగు బంగరు కీలుబొమ్మల సంగతి నున్నట్ల యుండి
సఖీజనంబులందఱుం గ్రమంబునఁ గేలికామందిరంబు వెలు
వడి చనినయంత. 170

గీ. బాలభవదీయ గాత్రసంపర్కసౌఖ్య
లీల విద్రుమస్తంభంబు పాలుసేయ
నేల? తడవులనుండి యాశించియున్న
మద్భుజాస్తంభముల కిడి మనుపరాదె? 171

వ. అని చమత్కరింప నచ్చోటుఁగదలి యకు గవ్వలనిసు నయ్యొ
డం గేలొడిసి పట్టుచో స్వేద నిష్యంద సాహాయ్యంబున
విడిపించికొనం జాఱినపయ్యెద చెఱంగువట్టి సెజ్జకురాఁదిగిచి
నిజాంకగతం జేయుచు. 172

క. నవమతిచేయుచు నాయెడ
నవమతిసేయంగ నీకు నర్హమె నీయం
దవసించె నామనమ్మెఱుఁ
గవ నీవకలంకచంద్ర కమనీయముఖీ ! 173

క. అని చాటువచన రచనల
ననునయ మలరించి మోహ మగ్గలిక గొనన్
వనజాక్షుని తనయుఁడు జ
వ్వని మదిఁ గరఁగించి నాన వదలించు మదిన్. 174

గీ. పయ్యెదకులోన నున్నవి బన్నసరులు
బయల నునిచిన సొబగొందు భామయనుచు
నట్లుసేయంగఁ బయ్యెద నపసరించి
కుచములందున్న సిగ్గెల్లఁ గొల్లఁగొనియె. 175

క. వలి గుబ్బచనులఁ గరముల
నలమఁగ మెయిఁదీఁగ కంప మంద నదరి పొ
క్కిలి విరిని పీడురజమున
దొలగెన్ దనయంత నీవి తోయజముఖికిన్. 176

చ. వరుఁడది సందుసేసి కరవారిజమున్ జఘనస్థలంబుపైఁ
బఱపఁగ నెమ్మొయిన్ గగురుపాటును జెమ్మట లుప్పతిల్లఁగా
హరిణవిలోచనామణి భయత్రపలన్ బెనగొన్న నెమ్మదిన్
బరువడిఁ గేలఁ దత్కరముఁబట్టు నెడందమిగొన్న చెయ్వులన్.

గీ. వలపెనయు పల్కువలనైచి వారిజాక్షి
తనయుఁ డత్తఱి సిగ్గను వనములోనఁ
బొదలుసతి డెందమను చిల్కఁబూని రతిర
సాలఫలమాధురి యొకింత చవులు గొలిపె. 178

సీ. సరసాన సాజ్ఞ మాధురిఁ గ్రోలుచోఁ దన
గొనబైన సారంగ గుణతదెల్పి
రమణీయ కుచభూధరము లాక్రమించుచోఁ
దన ఘనత్వంబు సత్వంబొసర్చి
లలిత లావణ్యౌఘ వళివీచికలఁ దేలు
చోఁ దన మీనాంకశోభఁజూపి
లీల జఘనచక్రమేలుచోఁ దన సుమ
నో ధర్మశాలిత బోధపఱిచి

గీ. వలచి వలపించు చెయ్వులవలను మీఱి
యపుడభినవోపభోగలీలానురక్తి
మెలఁగెనన మోహనాంగి యహా మెలఁత తోడ
వలపు తేఁడైన రుక్మిణీవరసుతుండు. 179

క. ముదితా సమాగమసమ
భ్యుదితకళారసకలన మపుడు నెమ్మదికిన్
మదన బ్రహ్మానంద
ప్రదమై వేడుకలునించెఁ బ్రద్యుమ్నునకున్. 180

గీ. ఎలమి నీరీతి నాజగదేకమోహ
నకరసౌందర్యనిధియైన నాథుతోడఁ
గాంతతరమైన భావశాంత్యంతసురత
వినుత సుఖపారవశ్యంబు ననుభవించి. 181

శా. విరిశయ్యం డిగి లోల నీలకబరీవేల్లత్ప్రసూనాళియై
కరపాళిన్ జఘనప్రదేశకలిత క్షౌమాంబరంబాని బిం
బరుచిన్బొల్పినమోవి కెంజిగురుపైఁ బల్లొత్తు లింపొందఁగన్
దరళాక్షీమణి సాళువాకురిచి వెన్కన్జేరె లజ్జాగతిన్. 182

గీ. బాలకెమ్మోవి యమృతంబుఁ గ్రోలి చొక్కు
చున్న నాచొక్కులోన నింపొలయ నెనయు
నిమర సుఖియించుచున్న యమ్మదనుమేలు
కనఁగ జేయంగ వందిమాగధచయంబు. 183

పుష్పమాలికాబంధము.

చ. జయ ప్రియగేయపుష్పశరశర్వశమాపహ బాహమోహకా
జయజయ జేయ చక్రజలజప్రజయిష్ణు పదాపరోపమా
జయభయదాయతాసి సరసప్రసరోక్తిక శ్రీకళాకరా
జయనయభాయనాయ సమసత్వసశంబర సారవారణా. 184

రథపదబంధము.

క. గోదీపద్ధామాధ్య మ
హోదయ వదహీన రాక్షసౌఘవినాశా
శ్రీదయ మానాత్ఘాత
త్రాదృక్సౌందర్యశాలి ధన్యజయుతమా. 185

క. అని నుతియింప నిదురమే
ల్కని దినముఖయోగ్యకృత్య కలనందగి య
వ్వనరుహ నయనతనయుఁ డిం
పొనరె ఘనైశ్వర్యముల మహోన్నతుఁడగుచున్. 186

గీ. రుక్మి నృపకన్యతో నిట్లు రూఢిమెఱసి
యతుల సరసోపభోగసంగతులఁ దనరు
చుండెఁ బ్రద్యుమ్నుఁడని మునీంద్రుండు వేడు
కలర నరనాథమౌళికిఁ దెలిపెననుచు. 187

క. సూతుం డీ శుభచరిత
స్ఫీతామృతరసము చెవులఁ జిలికింపఁగ ని
ర్ధూతాఘముగుచు మౌని
వ్రాతము సంతోషకలన రంజిల్లుటయున్. 188

క. శ్రీమెఱయు నిఖిలవిబుధ
గ్రామాభీష్టధనదాన రాజితమైయు
ద్దామశుచి వర్ణకీర్తిన్
మామకకృతి కల్పవల్లి మహిమదనర్చున్. 189

రథపదబంధము.

శా. రమ్యశ్రీపరపోత్కరాకలితధారంధర్యలీలాచ్యుతా
పమ్యాగోపసమగ్రమాలలిత రూపాకృత్యసాదృశ్యధీ
నమ్యాపావన నామసమ్మిళిత పుణ్యాతిగ్మశాంతస్థతా
తామ్యద్వైరగభూషతుష్టనర శ్రీతౌల్యత్యుధీమానితా. 190

ముక్తపదగ్రస్తము.

క. స్మయనాంచిత శుభనయనా
నయనాయక సరసవిబుధ నవలసదయనా
దయనాంత కళాధ్యయనా
ధ్యయనాంతః కరణసేవితాహిపశయనా. 191

క. బలవదెకిలియుఙ్ఖానో
జ్వాలసైనిక నాథరూపు శాహప్రముఖా
ఖిలవబ్జిర యశోహిమ
జలజేశితతేజదాన సౌరమహీజా. 192

మాలిని.

సదయశుభకటాక్షా సాధులోకైకరక్షా
విదళితరిపుజాలా విశ్వవిఖ్యాతలీలా
మదనలలితరూపా మాన్యవిద్యాకలాపా
సదమలగుణచర్యా సర్వసామ్రాజ్యధుర్యా. 193

గద్య.

ఇది శ్రీ లకవరసుమనోగిరిధామ రామచంద్రచరణార
విందమరందాస్వాదన సమాసాదిత నిరవద్య
సాహితీరసవిభావిత కవితాతిరేక రేకపల్లి
సూర్యనారాయణ తనూభవ సకలవిద్వ
త్కవిజనానుగ్రహ సనాథ సోమ
నాథ ప్రణీతంబయిన రుక్మవతీ
పరిణయాభిధాన మహా
ప్రబంధంబునందు
సర్వంబును
పంచమాశ్వాసము.

ఆంధ్రవిజ్ఞాన సమితి,

విజయనగరము.

అధ్యక్షులు, కోశాధిపతులు:

రావుసాహెబు వేపకొమ్మ గురువేంకట సుబ్బయ్యపంతులుగారు,

బి. ఇ. సి. ఇ. యం. ఐ. ఇ.,

చీఫ్ ఇంజనీయరు, శ్రీ విజయనగరం ఎస్టేటు.

ఉపాధ్యక్షులు:

అడిదము రామారావు పంతులుగారు,

రిటైర్డు సీనియరు తెలుగు పండిట్, శ్రీ మహారాజావారి కాలేజి.

కార్యదర్శి:

గంటి-సూర్యనారాయణశాస్త్రి,

కృత్యసమాలోచనసమితి:

మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ

తాతా సుబ్బారాయశాస్త్రిగారు,

శ్రీమాన్ పరవస్తు రామానుజస్వామిగారు, యం. ఏ.

ప్రిన్సిపాల్, శ్రీ మహారాజావారి సంస్కృతకళాశాల.

శ్రీమాన్ టి. నరసింహాచార్యులుగారు, ఎం. ఏ. యల్. టి.,

లెక్చరర్ భాషాశాఖ, శ్రీ మహారాజావారి కాలేజి.

డాక్టరు, బుర్రా శేషగిరిరావు పంతులుగారు,

యం. ఏ., పిహెచ్. డి.,

ఆకుండి వేంకట శాస్త్రిగారు,

పండితులు, శ్రీ మహారాజావారి సంస్కృత కళాశాల,

ఆంధ్ర యూనివర్సిటి సెనెటు, ఎకడమిక్కౌన్సిలు, బోర్డాఫ్ స్టడీసు సభ్యులు.

సమితియుద్దేశములు.

ఆంధ్రవాఙ్మయ ప్రపంచమున నింతవర కెన్నియో యుద్గ్రంథములు వెలువడియున్నవి, వెలువడుచున్నవి. అవి యన్నియు ఆంధ్రవిజ్ఞానాభివృద్ధికి సహకారములగుచున్నను, ఆంధ్రవిజ్ఞానస్రవంతిని ఆంధ్రావనిలో సర్వతోముఖముగ ప్రవహింపజేయదలంచి, మే మీ "ఆంధ్రవిజ్ఞానసమితి" ని నెలకొల్పినారము.

ఇందు ప్రాచీనాధునిక సారస్వత, చారిత్రిక, నైతికాది సంబంధ బంధురములగు హృద్యపద్యగద్య గ్రంథములు, సంవత్సరమునకు నాలుగింటికి తక్కువగాకుండగ బ్రచురించ నిశ్చయించితిమి.

శాస్త్ర సంబంధములగు ప్రాచీనగ్రంథములను, రసభరితములగు ప్రాచీన ప్రబంధరాజములను, అధునాతన కవిపుంగవులు, విద్వాంసులు, కళాభిజ్ఞులునగువారిచే రచియింపబడిన ప్రకృతోపయోగములైన గ్రంథరాజములను మాసమితికి పంపిన, వాటిని సవిమర్శముగ పరిశీలించి, ముద్రణార్హములగునేని వాటిని ముద్రించుటకు ప్రయత్నించెదము. ఇంతియెగాక, ముద్రితగ్రంథములవలన లభించినలాభములో కొంతపాలు తద్గ్రంథాధికారికి కోరినచో లభించగలదు.

సమితి యాదాయమంతయు, గ్రంథప్రచురణకు, గ్రంథకర్తలకు, ప్రాచీన గ్రంథసంపాదనకు వినియోగింపబడగలదు, గాన ఆంధ్ర భాషాభిమానులు, ఆంధ్ర భాషోద్ధారకులు, ఆంధ్ర విజ్ఞాన సంవర్ధకులగు ఆంధ్రమహాశయులు మాయీ సమితిలో పోషకులుగను, చందాదారులుగను, జేరి, మాయుద్యమమునకు చేయూతి నొసంగి, మాతోడ్పడి భాషాభివృద్ధిని చేయుదురుగాకయని యాశించుచున్నారము.

నిబంధనలు.

పోషకులు:— సంవత్సరమునకు 10- రూపాయిలు తక్కువ గాకుండగ నిచ్చువారు యీసమితికి పోషకులుగ పరిగణింపబడుదురు. సమితినుండి వెలువడిన గ్రంథములన్నియు వినామూల్యముగ పొందగలరు.

చందాదారులు:—సంవత్సరమునకు 4- రూపాయిలు ముందుగా నిచ్చువారు చందాదారులుగ నుండగలరు. సమితివారే తపాలాఖర్చులను భరించి గ్రంథముల నందింపజేయుదురు.

చందా నిచ్చువారు తప్పక రశీదును పొందవలెను. చందాసొమ్ము అధ్యక్షునిపేరిట పంపవలెను.

చందాదారులుగా జేరని యితరులకు తపాలాఖర్చులు గాక గ్రంథమొక రూపాయికి లభించగలదు.

ఆంధ్రవిజ్ఞానసమితి ప్రథమ గ్రంథరాజము.

రాధామాధవసంవాదము

వెలిదిండ్ల వేంకటపతి మహాకవి ప్రణీతము. శృంగార రసభరితము.

(1700 సంవత్సరపు కృతి)

విక్రమ సంవత్సరారంభమున వెలువడినది.

ఇందు, రాధాకృష్ణుల శృంగారలీలలు, రాధామాధవుల ప్రథమసురాగము, రాధావిరహము, శుకసందేశము, రాధామాధవుల సంవాదము, సవతుల సంభాషణములు, నెరజాణతనపు నేర్పుతో నిర్వహింపబడినవి. ఈకవిరసవాంచలమున నాంధ్రవాణి యత్యుల్లాసముతో నృత్యమాడినది. పరిమళముగల పలుకు గుత్తులను పద్యరూపమున విరజిమ్మినది. కవిరాధోక్తులను జెప్పునపుడు ఆడుదిగా మారినాడు. ముద్దుపళని రాధికాస్వాంతమున కీకృతి మేలుబంతి. మృదుమధురపదవిలసితము. బాలబాలికలకుకూడ అందుబాటగు సులభశైలిని గలిగియున్నది. చక్కని అచ్చు, చిక్కని కాగితము.

ఆంధ్రవిజ్ఞాన సమితి - ద్వితీయ గ్రంథరాజము.

విస్మృతకళింగాంధ్రకవులు

ప్రథమ భాగము.

(మద్రాసు టెక్స్టుబుక్కుకమిటీవారి యనుమోదమును బడసినది.)

కృతికర్త : అడిదము రామారావు పంతులుగారు.

ఆంధ్రసారస్వతాభ్యుదయ కారకులగు మహాకవుల జీవితచారిత్రాదికములను కీ. శే. కం. వీరేశలింగం, గు. శ్రీరామమూర్తి పంతులువారలు తమకు లభ్యమైనంతవరకు స్వీకరించి, ముద్రించిరి. వారలకు లభ్యముకానట్టి 15 కవిపుంగవుల జీవితవృత్తాంతములను, వారల గ్రంథములను సంపాదించి, సవిమర్శముగ వారివారి చరిత్రములను వ్రాసి యీసమితి ద్వితీయగ్రంథముగ ప్రచురించియున్నారము. ఈ గ్రంథము గద్యపద్యాత్మకమై సకల జనానందకరమై వెలయుచున్నది.

ఆంధ్రవిజ్ఞానసమితి తృతీయ గ్రంథరాజము.

వాల్మీకిచరిత్రము

(మద్రాసు టెక్స్టుబుక్కుకమిటీవారి యామోదమును బడసినది.)

తంజావూరి రఘునాథభూపాల ప్రణీతము.

ఇందు, మహాఋషులతపఃప్రభావములు, నారదసమాగమము, వివిధక్షేత్రమహిమాభివర్ణనము, వాల్మీకివృత్తాంతము, ఆదికవిపుంగవుని దైవమహిమాత్మక జ్ఞానసమాలోచనము, రంభోర్వశుల గర్వభంగము, బోయలచర్యలు, మున్నగు విషయములు స్వభావోక్తిగ వర్ణింపబడినవి. రఘునాథభూపాలుని కవిత్వము చమత్కారపదభూయిష్ఠమై, పండితపామర కర్ణరసాయనమై మృదుమధురశైలితోనొప్పి, యౌచిత్యపోషకమై యెంతయోమనోహరముగ నున్నది.

క. చెవులకుఁజవులై చల్లఁగ గవులకుఁ దవులై సమస్తకావ్యకళాబం
ధువులై రససింధువులై యవురా యని కవితలవని నలరఁగవలదా !

ఆంధ్రవిజ్ఞానసమితి, నాల్గవగ్రంథము.

ధర్మజ్ఞచరిత్ర

(మద్రాసు టెక్స్టుబుక్కుకమిటీవారి యామోదమును బడసినది.)

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, తాతా సుబ్బారాయ శాస్త్రులుగారి యుపోద్ఘాత యుక్తము.

కం. గురువేంకటసుబ్బయ, తన
తరుణీమణి, ఆదిలక్ష్మి తన కూఁతముగా
విరచించె నీప్రబంధము
గురువిది కబ్బములుగూర్చు గురువుల కెల్లన్.

అని తిరుపతి వేంకటేశ్వరకవులలో నొకరును, శతావధానులును, కళాప్రపూర్ణులును అగు శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులుగారు నూతప్రాయముగ వచించిన యీప్రబంధమునందు, కైలాసగిరి శిఖరమున నుమామహేశ్వరులు కొలువు దీరియుండ, శ్రీ మహావిష్ణువు, శివభక్తుఁడగు ధర్మజ్ఞుని యుదంతమును పార్వతికి చెప్పుట, గార్హస్థ్యముననుండి ముక్తిని బొందవచ్చుననియును పంచాక్షరీమహామంత్ర ప్రభావము, ప్రాణాయామక్రమము, యోగపద్ధతి, శివస్తుతి మున్నగునవి భక్తిరసముట్టిపడునట్లు వివరింపబడినవనియు, శ్రీ మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ తాతా సుబ్బారాయశాస్త్రులుగారు, కవిసార్వభౌమ, మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, కావ్యస్మృతితీర్థ, కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారు, పండిత వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసియుండిరి.

ఇది మూడు గుచ్ఛములు గలిగి మూలతత్త్వమును బోధించెడి భక్తిరస భరితగ్రంథరాజము. గద్యపద్యాత్మకము.

వెల ౧—౦—౦

ఆంధ్రవిజ్ఞానసమితి, పంచమగ్రంథరాజము.

రుక్మవతీపరిణయము.

రేకపల్లి సోమప్పకవి ప్రణీతము (1720 సం.)

శ్రీ అడిదము సూరకవి కడుగడుగునను కవిత్వమున కలుసుకొనిన కవిపుంగవుడీ రేకపల్లి సోమప్పకవియే.

తాటియాకుల గుడిసెల అటకలపై స్థిరనివాసముచేసుకొని, యెలుకలకు, చెదపురుగులకు తన శరీరమును పంచి యిచ్చుచుండిన తాళపత్ర ప్రతులలో నుంచి యీ గ్రంథమును సంపాదించి ముద్రించినారము. ఇంతదనుక నీగ్రంథము ముద్రణభాగ్యమును పొందియుండలేదు. ఇదియే ప్రథమముద్రణము. ఈతని కవిత్వమును గూర్చి యొక కవి యీవిధముగ చెప్పెను.

కం. అప్పా! రేకపలీ సో
   మప్పా! విబుధాళిపాళి సుమృతపులప్పా
   ఒప్పులు నీకవితలు వె
   న్నప్పాలకు సాటివచ్చునా! భళిరుచులన్.

వెల ౧—౦—౦

అధ్యక్షులు,

ఆంధ్ర విజ్ఞానసమితి, విజయనగరము.

కాకినాడ ముద్రాక్షరశాల, కాకినాడ.